
వేదాంగాలు

సూత్ర+తాత్పర్య

యాజ్ఞవల్క్య శిక్ష


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ లో eBOOK(PDF) అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(www.google.co.in), మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంధాలయం ఉండాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) **- సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)**

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)


http://ebooks.tirumala.org



అతి విశిష్టం ఈ దానం!

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

వైదిక వాఙ్మయము

శుక్లయజుర్వేద కాణ్వ శాఖీయ

"యాజ్ఞవల్క్య శిక్ష"

("సుగుణ" నామకాంధ్ర వివరణతో)

వివరణ కర్త :

శాస్త్రచూడామణి, వేదాచార్య

డాక్టర్ వేదుల సుబ్రహ్మణ్యము;

ఆంధ్ర విశ్వవిద్యాలయ సంస్కృత శాఖా విశ్రాంతాధిపతులు.

విశాఖపట్టణము, 2003

Yagnavalkya Siksha
యాజ్ఞవల్క్య శిక్ష

ప్రథమ ముద్రణ : 1000 ప్రతులు
వెల : 30/- రు.

ప్రాప్తి స్థానము :
ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యము, ఎం.ఎ, పి.హెచ్‌డి.
30-13-14, మాధవరోడ్డు
డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530 020
ఫోన్ : (0891) 2746499

Printed by :
VISAKHA OFFSET PRINTERS
48-8-11, Opp. Rehman's House
Dwarakanagar, VISAKHAPATNAM - 16
Ph : 2536323, 3102700

ఈ గ్రంథము శ్రీమత్తిరుమల తిరుపతి దేవస్థానమువారు "ధార్మిక గ్రంథ ప్రచురణ సహాయనిధి" నుండి అందించిన ఆర్థిక సహాయముతో ముద్రించబడినది

ఆత్మ నివేదనము

శిక్షా చేయం సదా ఖ్యాతా - యాజ్ఞవల్క్యేతి పణ్డితైః ।
వివృణోతి హి ఛాత్రాణాం - సంహితోచ్చారణే విధిమ్ ॥

చికీర్షాస్తి చ మే తస్యా - ఆంధ్రవ్యాఖ్యా వివేచనే ।
నిర్విఘ్నం కురు మే దేవ - గౌరీపుత్ర నమోస్తుతే ॥

వర్షతు యాజ్ఞవల్క్యో మహ్యా మాశిషస్తస్య
అస్యా ఆంధ్రవివరణావసరే చ సదా
భవతు శారదాఽపి ప్రసన్నా మయి తథా
యథాచేయం కృతిర్జీయాదాచంద్రతారకమ్ ॥ (శక్వరీ)

"సుగుణ" నామకాంధ్రవివృత్యా శిక్షేయం
స్పష్టీక్రియతే సుబ్రహ్మణ్యేన ధీమతా ।
వేదులోపనామకేన సుశిక్షితేన
పితృసేవారతేన సంశోధితాత్మనా ॥ (అతిజగతీ)

ఆంధ్ర విశ్వవిద్యాలయే 'సంస్కృత' విభాగే
తదధ్యక్షాచార్య పదవీభ్యాం విశ్రాన్తస్సన్ ।
రాష్ట్రీయ, సంస్కృత ప్రతిష్ఠానేన సత్కృతః
బిరుదేన "శాస్త్ర చూడామణి" రిత్యనేన ॥ (శక్వరీ)

ఇత్థం సంభావితస్య చ మే పితరౌ
కామేశ్వరీ కామేశ్వరౌ చిరజీవినౌ ।
సోమిదేవీ సూర్యనారాయణౌ చ తౌ
శ్వశురౌ జాయా చ మే లలితాంబికా ॥ (జగతీ)

సన్త్యావయోర్మాధవ కామేశ్వర సూర్యనారాయణాశ్చేతి
కుమారాస్త్రయస్తథైవ నాగపద్మినీ కామేశ్వరీతి చ ।
కల్యాణీ మీనాక్షీ త్రిపురాంబా పౌష్యశ్రీతి పుత్రికా స్తాప్షట్
సర్వే సుఖినః విద్యాఢ్యా స్సంపన్నాః ధార్మికాః కుటుంబినశ్చ॥
(అతిధృతి)

ఏవం స్థితే చ మయి, హే ప్రభో భగవన్।

తుష్టోస్మి ఐహికైస్సుఖైః - కిన్ను మే పారలౌకికైః।
జన్మరాహిత్యమేకైకం - యాచే త్వామహమీశ్వర ॥

అపిచ

సర్వేజనా స్సుఖినస్సన్తు - సన్తు సర్వే నిరామయాః ।
సర్వే భద్రాణి పశ్యన్తు - మాకశ్చిద్దుఃఖమాప్నుయాత్ ॥
"ఇతి శమితి శమ్" ॥
(ఛందస్సు వైదికము)

అంకితం

నే చేసిన ఈచిరు వైదిక పొత్తమును
జన్మ మృత్యురహితుడగు పరమాత్మకు ।
పునర్జన్మ నే నొందకుండునట్లు చేయగ
నంకితమిచ్చుచుంటిని మాన్యులు మెచ్చగన్ ॥

ఇట్లు
గ్రంథకర్త వే॥ సు॥

విషయసూచిక

★★★

ఉత్తరార్ధము (ద్వితీయభాగము) - వర్ణప్రకరణము **శ్లోకం**

★★★

ప్రశస్తి

అద్యతనోపలభ్యమగు ప్రపంచ వాఙ్మయమున వేదములే అత్యన్త ప్రాచీనములైన పరిపూర్ణ విజ్ఞాన భాండాగారములు. అట్టి వీని పరిపూర్ణావగాహనకు వైదిక షడంగముల జ్ఞానము అత్యన్తావశ్యకము.

ఆ వేదాంగములు - శిక్ష - వ్యాకరణము, - ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము మరియు కల్పము అని షడ్విధములు. వీని యందును శిక్షాశాస్త్రజ్ఞానమే సర్వశాస్త్రావగాహనకు మూలము. ఇట్టి శిక్షాగ్రంథములు ప్రతి వేదశాఖకును అనేకములు కలవు.

వర్తమాన 'యాజ్ఞవల్క్యశిక్ష' శుక్లయజుర్వేద కాణ్వశాఖకు చెందినది. గ్రంథకర్త యాజ్ఞవల్క్యమహర్షి. కాలము పుస్తకరూపమున సుమారు రెండువేల సంవత్సరములు.

ఈ గ్రంథము పూర్వార్ధము, ఉత్తరార్ధమని రెండు భాగములు. అందు పూర్వార్ధమందు 92 శ్లోకములను, ఉత్తరార్ధమున 129 శ్లోకములును గలవు.

గ్రంథస్త విషయము స్వరవర్ణోచ్చారణ విధి. ఇంకను తత్సంబంధీయములగు అనేక విషయములు.

ఇది శుక్లయజుర్వేద శిక్షాగ్రంథము లన్నిటిలోను పరిపూర్ణము, పరినిష్ఠితమైనట్టి ఉత్కృష్ఠ గ్రంథమని ఖ్యాతి గాంచినది. ఇట్టి మహత్తర శాస్త్ర గ్రంథమునకు తెనుగున ఇంతవరకు వ్యాఖ్యావివరణములు లేకుండుట మిక్కిలి శోచనీయము.

ఆ లోపమును "సుగుణ" నామకాంధ్ర వివరణతో కూడిన ఈ గ్రంథము తీర్చగలదనెడి ఆశాభావముతో, దీనిని వేదప్రియులు, వేద పండితులు నగు మీముందుంచు చున్నాను.

విద్వజ్జన విధేయుడు
వేదుల సుబ్రహ్మణ్యము

ఓమ్

కృతజ్ఞతలు

నా బుద్ధిలో ఈ యాజ్ఞవల్క్యశిక్షా గ్రంథమునకు తెనుగున వివరణ వ్రాయవలెనను భావనను కల్గించి, అట్టి శక్తిని, స్థిరతను కల్పించి, అట్లాతని ఆదేశానుసారము వ్రాసిన ఈ గ్రంథమును ప్రజల కందించు కోర్కెతో ముద్రణకు వలయు ఆర్థిక సహాయమును కూడ అందించినట్టి, కలియుగ ప్రత్యక్షదైవమై ఏడుకొండలపై కొలువుదీరియున్న ఆ వేంకటరమణునికి నా తొలిప్రణామములు. ఆ శ్రీవారికి త్రికరణశుద్ధిగ "త్వదీయం వస్తు తుభ్యమేవ సమర్ప్యతే" అను అంకిత భావముతో నా కృతజ్ఞతలను తెలుపుకొనుచున్నాను.

ఆ పరమేశుని ఆదేశానుసారము, నా గ్రంథముద్రణకు సంతోషముగ ధనమును విడుదలచేసిన శ్రీమత్తిరుమల తిరుపతి దేవస్థాన పాలక వర్గమునకు కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములు.

ఈ గ్రంథముద్రణ కాలమందు, ముద్రణయందలి తప్పొప్పులను సరిచూసిన శిష్యుడు చి॥ ఉపద్రష్ట సర్వమంగళ శాస్త్రికి మా ఆశీస్సులు.

ఈ గ్రంథ ముద్రణలో, చివరిసారిగ ముద్రణలోపములను సవరించి, తగు సూచనలందించినట్టియు, మాకు సోదరసమానులు మాపై అపార ప్రేమాభిమానములు గల్గిన పండితశ్రేష్ఠులు శ్రీమాన్ కందాడై అప్పన కృష్ణమాచార్యులు (విశ్రాంత సంస్కృతాచార్యులు, ఆంధ్ర విశ్వవిద్యాలయము) వారికి మనఃపూర్వక నమస్సుమాంజలులను కృతజ్ఞతలను తెల్పుచున్నాను.

ఈ గ్రంథమును ముద్రించిన **'విశాఖ ఆఫ్‌సెట్'** అధినేతలు ప్రధానముగ అభినందనీయులు. ఎన్ని పర్యాయములు తప్పులను సవరించిన ప్రూఫులను కావలెనన్న, అన్ని పర్యాయములు ఇచ్చుచు, ఎట్టి విసుగు చిరాకులు ప్రదర్శించక మాతో సహకరించిన అధిపతుల, కార్యకర్తల, సౌజన్యమునకు ఆశీఃపూర్వక కృతజ్ఞతలు.

ఇట్లు
బుధజన విధేయుడు
వేదుల సుబ్రహ్మణ్యము

10-10-2003
విశాఖపట్నం

శిక్షా శాస్త్రపరిచయము

హరిఃఓమ్

ఆ సర్వవ్యాపి, సర్వాత్మకుడునగు ఆ పరమేశ్వరుడు సుమారు 196 కోట్ల సంవత్సరములకు పూర్వమే ఈ సమస్త చరాచర - దృశ్యాదృశ్య - వేద్యావేద్యమగు సమస్తసృష్టిని గావించి, దాని స్వరూప, స్వభావ, విశిష్ట పరిణామాదులనన్నింటిని, అతి సూక్ష్మరూపములోనికి మార్చి, వానిని స్వరవర్ణోచ్చారణములనెడు రెండు తాళముచెవులను గల్గిన వేదములనెడి మంజూష (పెట్టె) యందుంచి, మానవాళికి మహర్షుల ద్వారా అందించెను.

మనకు కావలసిన సమస్త భౌతిక, దైవిక, అధ్యాత్మికములగు విజ్ఞానమును మనము వేదములనుండి గ్రహించవచ్చును.

నేడు కంప్యూటర్‌లోని కాంపాక్టుడిస్కు (సిడి)లో అనేకానేక విషయాలను దాచుకొని, మనకెపుడేది కావలసిన, అపుడు దానిని గ్రహించుచున్నట్లు, వేదములందు సమస్త విజ్ఞానము బీజరూపమున నిక్షిప్తమైయున్నది. సిడిలలో దాచిన విషయములను నేటి సమాజములో ప్రతి ఒక్కరు తెలుసుకొనలేరు. కాని ఆ విద్యను నేర్చినవారు, ఆయా సాధనములను కల్గియుండినవారు మాత్రమే, ఆ సి.డి.లలోని విషయములను గ్రహించి, ఇతరులకు అందించుచున్నారు. అట్లే ఈ వేద విషయమున కూడా. కాగా ఈ మంజూషను తెరచుటకు ఉదాత్తాదిస్వరోచ్చారణ విజ్ఞానము, అకారాది వర్ణోచ్చారణ నిపుణత అవసరమగును.

"శిక్ష అనగ బోధించుట అని అర్థము. శిక్షయతి బోధయతి ఇతి శిక్షా. ఇది రూఢపదము. అనగ 'వేదమందలి స్వరవర్ణోచ్చారణను బోధించునది" అను అర్థమున రూఢమైన పదమిది. కాగ వేదమంజూషను తెరచుటకవసరమగు స్వరోచ్చారణము. వర్ణోచ్చారణములకు సంబంధించిన సమస్త విజ్ఞానము బోధించు శాస్త్రమే ఈ శిక్షాశాస్త్రము. ఈ శిక్షాశాస్త్రమున నిష్ణాతులగు వ్యక్తులు మాత్రమే వేద విద్యాభ్యాసమునకు ప్రాథమిక అర్హతను కలిగియుందురు. ఇట్టి అర్హతను కలిగిన వ్యక్తి, వేదమంజూషయందలి జ్ఞానరత్నములను గ్రహించి, సర్వమానవాళియొక్క సర్వతోముఖాభివృద్ధికి వినియోగించుటకు ఇంకను ఐదు శాస్త్రములను స్వాధీనపరచుకొనవలెను. కనుకనే ఈ ఆరింటిని వేదాంగములనిరి. అవియే శిక్ష -

వ్యాకరణము, నిరుక్తము - ఛందస్సు - జ్యోతిషము, కల్పము - అనునవి. వీటి యన్నింటియందు, సర్వశాస్త్రములకు మూలము శిక్షా శాస్త్రమే. కనుకనే షడంగములలో ఇది ప్రథమముగ చెప్పబడినది. అంతటి మహాత్త్వ పూర్ణమగు ఈ శిక్షాశాస్త్రోద్భవవికాసముల గురించి మరికొంచెము వివరముగా తెలుసుకొందుము.

ఆది కాలములో (సృష్ట్యాదియందు) సర్వజనులు మహర్షిసములు. వారు వారి యోగశక్తితో వేదమంత్రములను ప్రత్యక్షముగ దర్శించి, వారి వారి కార్యములను నిర్వర్తించుకొనుచుండిరి. ఇట్లు కొన్నివేల లక్షలసంవత్సరములు గడిచినవి. ఈ మహాకాల ప్రవాహములో మానవులు దుర్బలులై వారి దర్శనశక్తిని కోల్పోవసాగిరి. దానిని గమనించిన శక్తివంతులగు మహర్షులు ఈ దుర్బలుల కొరకు మంత్రములను ఉపదేశము చేయుచుండిరి. అట్లు ఒక్కమారు శ్రవణము (వినగనె) చేయగనె వారు ఆ మంత్రములను గ్రహించగల్గిరి. ఇట్లు మరికొంతకాలము గడువగ మానవమేధ మరింతదుర్బలమై ఒక్కసారి వినిన మంత్రములను స్థిరముగ జ్ఞాపకముంచుకొన లేరైరి. వారు మంత్రములను రెండు, మూడుసార్లు విని, కంఠస్థము చేసికొని జ్ఞాపకముంచుకొనుచుండిరి. ఇట్లు జ్ఞాపక ముంచుకొనుటలో, అప్పుడప్పుడు కొన్ని కొన్ని స్థలములందు మరుపునొందు చుండిరి. అట్లు మర్చిపోయిన వానిని వారి వారి స్వబుద్ధికుశలతతో ఊహించి పూరించుట జరుగుచున్నది. అట్లే ఉచ్చారణయందును దోషములు వచ్చుచుండెను. వీనినన్నిటిని గమనించిన మహర్షులు, ఇట్టి లోటుపాట్లను సరిదిద్దుటకు, ఒకటి, రెండు సంవత్సరముల కొకమారు ప్రత్యేక సభలను, పరిషత్తులను ఏర్పరిచి, అచట వేదవిద్యార్థుల, ఉపదేశకులందలి దోషములను చర్చించి పరిహరించుచుండిరి.

ఇట్లు కొంత కాలము గడిచినది. మానవ మేధ ఇంకను క్షీణించి బలహీనమయ్యెను. దానిని గమనించిన మహర్షులు కేవలం ఉపదేశములు, సభా, పరిషత్తులను నిర్వహించుట వలన ఫలితము స్వల్పమని భావించిరి. అట్టి కాలమున మహర్షులు వేదరక్షణార్థము, గ్రంథరచన చేయసాగిరి[1]. ఫలితముగ నిర్దుష్టమగు వర్ణోచ్చారణను బోధించుటకు శిక్షాశాస్త్రమును, పదవ్యుత్పత్తిని తెలుపు

---

1. యాస్కనిరుక్తము - సాక్షాత్కృత ధర్మాణ ఋషయో బభూవుః
తేఽవరేభ్యోఽ సాక్షాత్కృత ధర్మభ్య ఉపదేశేన మన్త్రాన్ సంప్రాదుః। ఉపదేశాయ గ్లాయన్తోఽవరే బిల్మగ్రహణాయేమం గ్రన్థం సమామ్నాసిషుః వేదంచ వేదాంగాని చ॥ (నిరుక్త 1-2-20)

వ్యాకరణశాస్త్రమును, అర్థజ్ఞానముకొరకు నిరుక్తశాస్త్రమును, మంత్రముల కూర్పును బోధించు ఛందస్సును, మానవుల వివిధ కోరికలను సిద్ధింపచేయుటకు ఎట్లు వేదములను వినియోగించు కొనవలెనో తెల్పు కల్పశాస్త్రమును, నానావిధములగు వైదిక కర్మలను నిర్వహించుటకు యోగ్యమగు కాలమును తెలుపునట్టి జ్యోతిష్యమును గ్రంథీకరించిరి. ఈవిధముగ వైదిక షడంగముల రచనము జరిగెను.

ఈ షడంగముల కుపాంగములుగ మీమాంసా, వైశేషిక, న్యాయ, యోగ, సాంఖ్య, వేదాన్తములను షడ్దర్శనములను రచించిరి.

ఇంతటితో తృప్తినొందని మహర్షులు వేదము యొక్క మూలస్వరూపమును రక్షించుటకు, వేదమునకు 'పదపాఠ క్రమపాఠములనెడి రెండు ప్రకృతి పాఠములను, జట, మాల, శిఖ, రేఖ, ధ్వజ, దండ, రథ, ఘన అనెడి మరి ఎనిమిది పాఠములను ఏర్పర్చిరి. ఈ ఎనిమిదింటిని వికృతి పాఠములందురు.

వేదమును పురుషాకృతిగ భావించినచో, వైదిక షడంగములు ఈ క్రింది విధముగ వేదపురుషుని దేహావయవములగుచున్నవి.

> "ఛందఃపాదౌ తు వేదస్య హస్తౌ కల్పోఽథ పఠ్యతే ।
> జ్యోతిషామయనం చక్షుః నిరుక్తం శ్రోత్రముచ్యతే ॥
> శిక్షా ఘ్రాణం తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతం ।
> తస్మాత్సాంగ మధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే ॥

(ఛందస్సు పాదము, కల్పము హస్తములు, జ్యోతిషము కన్నులు, నిరుక్తము చెవులు, శిక్ష ముక్కు, వ్యాకరణము ముఖము).

ఇవిగాక ఇంకను ప్రాతిశాఖ్యాది గ్రంథములనేకములు గలవు. వీనినన్నింటిని అధ్యయనము చేసి, స్వాధీనపరచుకొనిన వ్యక్తి మాత్రమే వేదపండితుడగును. అతను ప్రయోగించిన మంత్రముల వలనను మాత్రమే అభీష్టఫలితము చేకూరును. ఐతే వీనికన్నిటికిని మూలము నిర్దుష్టమగు, స్వచ్ఛమగు ఉచ్చారణము. అందుకు కావలసిన పరిజ్ఞానమునందించు శాస్త్రమే శిక్షాశాస్త్రము.

శిక్షాశాస్త్ర స్థూలరూపమును ఋక్ప్రాతిశాఖ్యలోని 13, 14, 15 పటలములనుండి గ్రహింపదగును.

శిక్షాశాస్త్రజ్ఞానావశ్యకత :

ఉచ్చారణము స్వచ్ఛముగను, నిర్దుష్టముగను లేనిచో పదముల అర్థములే మారిపోవు అవకాశము కలదు. ఉదాహరణకు : స్వజనము - శ్వజనము,

కరము - ఖరము, మాషము - మాసము మొదలగునవి.

ఇట్లే స్వరము మారినను వేదపదముల అర్థము మారిపోవును. ఉదాహరణకు : 'జ్యేష్ఠ' అను పదమును సర్వానుదాత్తముగ (జ్యేష్ఠ) పలికినచో పూర్వజుడు, పెద్దవాడు అని అర్థము. అదే పదమును అన్త్యోదాత్తముగ (జ్యేష్ఠ) పలికినచో 'శ్రేష్ఠమైన' అని అర్థము. కావున వైదిక మంత్రైనను, లౌకికమంత్రైనను ప్రతివ్యక్తియు స్వచ్ఛమగు ఉచ్చారణను కలిగియుండవలెను. వేదమంత్రముల విషయములో ఈ స్పష్టత స్వచ్ఛత మరింత నిశ్చితముగ తప్పనిసరిగా నుండవలెను. అట్లుకానిచో ప్రయోగించబడిన మంత్రము నందలి అర్థము మారిపోవును. కనుక ఆ మంత్ర ప్రయోగము వలన (కోరుకొనిన) ఆశించిన ఫలము రాదు. అంతేకాక దోషభూయిష్ఠమగు మంత్రమును ప్రయోగించిన వ్యక్తికి, లేదా ఆ మంత్ర ఫలమునాశించిన యజమానికి హాని కలుగును. ఈవిషయమునే వ్యాకరణ మహాభాష్యములో పతంజలి మహర్షి

'మంత్రో హీనః స్వరతో వర్ణతోవా మిథ్యాప్రయుక్తో న తమర్థమాహ ।
స వాగ్వజ్రోయజమానం హినస్తి యథేన్ద్రశత్రు స్స్వరతోపరాధాత్" అని చెప్పెను.

అట్లే స్వచ్ఛము నిర్దుష్టమగు స్వరవర్ణోచ్చారణ చేయువ్యక్తిచే ప్రయోగించబడు మంత్రము ఈ ప్సితార్థసిద్ధిని కలిగించును. ఈ సందర్భములో మహాభాష్యకారలు

"ఏకశ్శబ్దః సమ్యక్‌జ్ఞాతః సుష్ఠు ప్రయుక్తః స్వర్గే లోకే కామధుక్ భవతి" - అని చెప్పిరి.

మరియు వేదమంత్ర ప్రయోగముచే పూర్తి ఫలమును పొందవలెననిన ఆ మంత్రమును ప్రయోగించు వ్యక్తి (ఋత్విజుడు) దోషరహితమగు ఉచ్చారణను కలిగి, మంత్రార్థము, అధిదేవత, ఛందస్సు ఋషి ఇత్యాదులనన్నిటిని తెలిసియుండవలెను. ఎట్టి వ్యక్తి ప్రయోగించిన మంత్రము పూర్తి ఫలమునిచ్చునో, వైదిక వృత్తియందుండు వ్యక్తికి ఎట్టి సామర్థ్యముండవలెనో ఈ క్రింది శ్లోకములో చెప్పిరి.

1. స్వరో వర్ణోఽ క్షరం మాత్రా దైవం యోగార్షమేవచ ।
మంత్రం జిజ్ఞాసమానేన వేదితవ్యం పదే పదే ॥

వేదాధ్యయనము చేయు వ్యక్తి - వేదమంత్రప్రయోక్త మంత్రములోని స్వరములు, వర్ణములు, అక్షరము, మాత్ర, అధిదేవత, ఛందస్సు, ఋషి వీనిని గురించిన జ్ఞానమును కల్గియుండవలెను.

2. గురుత్వం లఘుతా సామ్యం హ్రస్వదీర్ఘప్లుతాని చ ।
లోపాగమవికారాశ్చ ప్రకృతిర్విక్రమః క్రమః ॥

3. స్వరితోదాత్త నీచత్వం శ్వాసో నాదస్తథోభయమ్।
ఏతత్సర్వం తు విజ్ఞేయం ఛన్దో భాషామధీయతా ॥

వర్ణములందలి గురుత్వము, లఘుత్వము, సామ్యము, హ్రస్వత, దీర్ఘత, ప్లుతత, వీనిని తెలిసియుండవలెను. అట్లే పదమందలి లోపము, ఆగమము, వికారము, ప్రకృతి భావము, పదక్రమ పాఠాదుల జ్ఞానమును కూడ కలిగి యుండవలెను.

వేదమునభ్యసించిన వ్యక్తి స్వరిత, ఉదాత్త, అనుదాత్తాది స్వరజ్ఞానమును, శ్వాస, నాదాది ప్రయత్నజ్ఞానమును వర్ణముల స్థాన కరణాది నర్వజ్ఞానమును కల్గియుండవలెను.

అట్లే గృహ్యకర్మయందుగాని, శ్రౌతకర్మయందుగాని ఆచార్య పదవిని (స్థానము) పొందగోరు వ్యక్తి ఎట్టివాడై యుండవలెనో ఈ క్రింది శ్లోకములో వివరించిరి.

4. పదక్రమ విభాగజ్ఞో వర్ణక్రమ విచక్షణః ।
స్వరమాత్రా విశేషజ్ఞో గచ్ఛేదాచార్య సంపదమ్ ॥

ఈ పై చెప్పిన వర్ణ సంబంధమగు జ్ఞానమంతయు శిక్షాప్రాతిశాఖ్యలందు వివరింపబడినది.

శిక్షాశాస్త్రవిషయము :

శిక్షాశాస్త్రము స్వరవర్ణోచ్చారణ బోధక శాస్త్రము అని తెలిసికొంటిమి కదా. ఐతే మన ముఖగోళమునుండి అక్షరరూపములో బయటకు వచ్చుచున్న ఈ శబ్దము ఎట్లు ఉత్పన్నమగుచున్నదో ఈ శాస్త్రము తెలుపును. ఈ శబ్దము వైదిక లౌకిక సంస్కృతములో ఎన్ని అక్షరములుగ మార్చబడుచున్నదో (వర్ణసంఖ్య) వివరించబడును. ఈసంఖ్య పాణినీయ శిక్షానుసారము 63 లేక 64 అని చెప్పబడినది. మణ్డూకీ శిక్షానుసారము వర్ణసంఖ్య 67.

పారిశిక్షయందు ఈ వర్ణసంఖ్య 54 అని చెప్పబడినది. వీరు లౌకిక భాషయందు యమవర్ణములను గ్రహించలేదు. ఈవిధముగ శిక్షా గ్రంథములు, వారి వారి శాఖయందు ఎన్ని వర్ణములున్నవో నిశ్చయముగ చెప్పును.

ఆ తర్వాత, ఆచార్యులచే ఈ వర్ణోత్పత్తి విధానము వివరింపబడినది. ముఖగోళమును చేరిన స్థూలధ్వని వివిధవర్ణములుగా ఎట్టి మార్పుచెందుచున్నదో చెప్పబడినది.

ఈ వర్ణరాశిలోని ఏయే వర్ణములు ముఖగోళములోని ఏ ఏ ప్రదేశములనుండి ఉత్పన్నమగుచున్నవో తెల్పుచు ఆ ధ్వని ఆయా స్థానములందు పడుటకు ఎట్టి ప్రయత్నము చేయబడుచున్నదో వివరించబడినది. ఆ ప్రయత్నములోని బాహ్యాభ్యంతర భేదములను ఆచార్యులు విశదపరచిరి.

ఇట్టి ప్రయత్నములను చేయుటలో వాగింద్రియములోని ఏ భాగములు సాధకములుగ (కరణములుగ) పనిచేయుచున్నవో బోధించిరి.

ఈ విధముగ వర్ణోచ్చారణలోని స్థాన కరణ ప్రయత్నవివేచనము జరిగిన పిదప, ఈ వర్ణములను స్వరములు (అచ్చులు), వ్యంజనములు (హల్లులు) అని ప్రధానంగా విభజించి, మరల వానిలోని అవాన్తర విభాగములను పేర్కొనిరి.

ఈ ప్రధాన వర్ణములేగాక అయోగవాహలు, మొదలగు ఇతర వర్ణముల స్వరూపముగూడ చర్చించబడును. ఈవిధముగ జిహ్వామూలీయము (≍ క) ఉపధ్మానీయము (≍ప) విసర్గ, యమ, అనుస్వారము, రంగవర్ణము మొదలగువాని స్వరూపము శిక్షాగ్రంథములలో చర్చించబడినది.

ఈవిధమగు వర్ణచర్చ తర్వాత, ఉదాత్తాదిస్వరవిషయము వివరింపబడును. ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము ఇవి ప్రధాన స్వరములు. వీనినుంచియే సామ వేదమందలి సప్తస్వరములు, ఉద్భవించినవని చెప్పుచు, వాని ఉచ్చారణ చెప్పబడెను.

అట్లే స్వరితము యొక్క అష్టవిధ భేదములను వివరించెదరు. మరియు కంపము, ఏకశ్రుతి మొదలగువానిగురించి బోధింతురు. ఈ సందర్భములోనే 'సంధి' కార్యము గూర్చిన చర్చగూడా యుండును.

మరియు స్వర, వర్ణోచ్చారణలోని గుణదోషములను కూడా శాస్త్రకర్తలు చెప్పుదురు. అట్లే విద్యార్థి గురువునకెదురుగ ఎట్లు కూర్చుని విద్యను గ్రహించవలెను,

ఎట్టి ఆహారమును భుజించవలెను ఈ మొదలగు విషయములన్నియు వివరింపబడును.

ఇవిగాక అనేకములగు ఇతర విషయములు కూడ ఆయా గ్రంథకర్తల అభిమతమును బట్టి శిక్షాగ్రంథములందు వివరించబడును.

శిక్షాగ్రంథములు :

వేదములు ఋక్, యజుస్, సామ, అథర్వణములని నాలుగుకదా. అందు ఋగ్వేదము 21 శాఖలుగా వర్ధిల్లినది. యజుర్వేదము 101 శాఖలు. సామవేదము 1000 శాఖలు. అథర్వణవేదము 9 శాఖలు. మొత్తము 21+101+9+1000 = 1131 శాఖలుగ వర్ధిల్లినవి. ప్రతి వేదశాఖకు తనదగు శిక్షాగ్రంథముండెడిదట. కాని కాలాంతరములో అనేకానేకములగు వైదిక శాఖలు నశించినవి. అట్లే ఈ శిక్షా గ్రంథములును. కాగా నేటికి ముద్రితములైన శిక్షాగ్రంథములు సుమారుగా 85 (ఎనుబది ఐదు) కలవు. వీనిలో ముఖ్యమగు కొన్ని శిక్షా గ్రంథములను చెప్పుచున్నాము.

1. ఋగ్వేదము - స్వరవ్యఞ్జన శిక్షా, సమాన శిక్షా

2. శుక్లయజుర్వేదీయములు - యాజ్ఞవల్క్యశిక్ష, వాసిష్ఠీశిక్ష, పారాశరీ, గౌతమీ, మాణ్డవీ శిక్షలు

3. కృష్ణయజుర్వేదీయములు - చారాయణీయ శిక్ష, వ్యాస, వాల్మీకి, హారీత, శంభు, పాణిని, బోధాయన, అరణ్య శిక్షలు

4. సామవేదీయములు - నారదశిక్ష, లోమా(శి)క్షి, గౌతమీ శిక్షలు

5. అథర్వవేదీయములు - మణ్డూకి శిక్ష

ఇది శిక్షాశాస్త్రమునకు సంబంధించిన సంక్షిప్త విషయ వివరణము. ఇట్టి ప్రాథమిక అవగాహనతో, ఇకనిపుడు 'యాజ్ఞవల్క్య' శిక్షను సంపూర్ణముగ తెలుసుకొందము. ఇంకను వివరముగ ఈ శాస్త్ర విషయమును మాచే వ్రాయబడిన "శిక్షా ప్రాతిశాఖ్య సాహిత్య" మను గ్రంథమునుండి గ్రహించగలరు.

- శుభమ్ -

యాజ్ఞవల్క్య శిక్ష

పూర్వార్థము "సుగుణ" నామకాంధ్ర వివరణ

ఓం **అథాఽతస్త్రైస్వర్యలక్షణం వ్యాఖ్యాస్యామః॥**

"**అథ**" శబ్దమును మంగళార్థముగ గ్రన్థాదియందు స్మరించుట ప్రాచీన సంప్రదాయము. ఇది నూతన గ్రంథారంభమును కూడ సూచించును. ఈ విషయమునె "మంగలాఽనన్తరాఽఽ రంభ ప్రశ్న కార్త్స్నేషు అథో అథః" అని అమరకోశము తెలియజెప్పుచున్నది. మరియు"అథ" శబ్దము అధికార వాచి కూడ. వ్యాకరణ మహా భాష్యమందు "అథేత్యయం శబ్దోఽధికారార్థః ప్రయుజ్యతే" అని స్పష్టముగా చెప్పిరి. కాగ ఇచట 'అథ'శబ్దము మంగళ వాచి, అధికారవాచి, ఆరంభ సూచి కూడయగును.

అతః అందువలన అని అర్థము. వేదము స్వర ప్రధానము. సర్వసృష్టికీ మూలము వేదము.దానిని "త్రయీ" అని కూడ అందురు. వేదము కేవల ఋక్కులతోను, కేవల యజుస్సులతోను, ఈ ఉభయముతోను కూడి నాలుగు భాగములుగా వెలసినది. అవియె ఋగ్యజుస్సామాథర్వణములని పిలువబడుచున్నవి. ఐనను వేదమంత్రములు ఋక్కులు (శ్లోకములు), యజస్సు (వచనము), సామ (గానము) పద్ధతులలో ఉపదేశింపబడును. కనుక వేదమును "త్రయీ" అని అందురు.

మరియు వేదమునకు స్వరము ప్రాణము. అట్టి స్వరము ప్రధానముగా ఉదాత్తానుదాత్త స్వరితములని మూడుగ ఉన్నది. మూడు స్వరములతో కూడి యున్నందువలన కూడ వేదమును 'త్రయీ' అని అనుచున్నారు.

త్రైస్వర్యలక్షణం :

త్రయాణాం స్వరాణాం సమాహారః తస్యభావః త్రైస్వర్యమ్॥

మూడు స్వరముల సముదాయము. ఇచ్చట "స్వర" శబ్దముచే ఉదాత్తాది స్వరములు, వాని ప్రభేదములగు షడ్జాదులు, మరియు సంహిత-క్రమ-పద పాఠముల ఉచ్చారణము (ధ్వని, స్వరము) కూడ గ్రహించబడును. కాగ, ఇప్పుడా స్వరములు, వాని యొక్క దేవత, జాతి, గోత్రాదికములు, వర్ణస్థాన, కరణ, ప్రయత్నాదులు - మొదలగువాని లక్షణములను యాజ్ఞవల్క్యమహర్షి వివరించుచున్నారు. ఇది గ్రన్థరచన యొక్క లక్ష్యము.

1. **ఉదాత్తశ్చానుదాత్తశ్చ స్వరితశ్చ స్వరాస్త్రయః**
లక్షణం వర్ణయిష్యామి దైవతం స్థానమేవ చ॥

సుగుణ వివరణ : ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము అని వేదమునందలి స్వరములు మూడు. ఇపుడు వాని లక్షణము, దైవతము, స్థానమును చెప్పుచున్నారు. మరియు ఈ స్వరమును వ్యక్తము చేయు విధానము అనగా హస్తచాలనము, అంగుళి ప్రదర్శనము మొదలగు అనేక విషయములు చెప్పబడును. ఈ విషయము "చ" అను దానిచే తెలియుచున్నది.

అవతారిక : ఇప్పుడు స్వరముల వర్ణములు (రంగులు) చెప్పబడును. అట్లే వాని అధిదేవతలు, జాతి, ఋషి గోత్రాదులు చెప్పబడును.

2. **శుక్లముచ్చం విజానీయాన్నీచం లోహితమేవ చ।**
శ్యామం తు స్వరితం విద్యాదగ్ని ముచ్చస్య దైవతమ్॥

3. **నీచం సోమం విజానీయాత్ స్వరితే సవితా భవేత్।**
ఉదాత్తం బ్రాహ్మణం విద్యాన్నీచం క్షత్రియమేవ చ॥

4. **వైశ్యంతు స్వరితం విద్యాత్ భారద్వాజముదాత్తకమ్।**
నీచం గౌతమమిత్యాహు ర్గార్గ్యం చ స్వరితం విదుః॥

సుగుణ : ఉదాత్తము (ఉచ్చం) తెల్లగనుండును. అనుదాత్తం (నీచం)ఎర్రగ నుండును. స్వరితము (శ్యామం) నల్లగ నుండును.

స్వరముల యొక్క అధిదేవతలు :

ఉదాత్తమున కధి దేవత అగ్ని. అనుదాత్తమునకు అధిదేవత చంద్రుడు. స్వరితమునకు సవిత (సూర్యుడు) అధిదేవత.

స్వరముల జాతులు :

ఉదాత్తము బ్రాహ్మణజాతికి చెందినది. అనుదాత్తము క్షత్రియ జాతికి చెందినది. స్వరితము వైశ్యజాతికి చెందినది.

స్వరముల గోత్రములు :

ఉదాత్తము భారద్వాజ గోత్రమునకు చెందినది. అట్లే అనుదాత్తము గౌతమగోత్రమునకు, స్వరితము గార్గ్య గోత్రమునకు చెందును.

అవతారిక :

ఇప్పుడు స్వరముల ఛందస్సులను చెప్పుచున్నారు.

5. **"విద్యాదుదాత్తే గాయత్రం నీచే త్రైష్టుభమేవ చ।**
జాగతం స్వరితం విద్యాదేవమేవ నియోగతః ॥

సుగుణ : ఉదాత్త స్వరమునకు గాయత్రి, అనుదాత్తమునకు త్రిష్టుప్, స్వరితమునకు జగతీ ఛందస్సులుగ తెలియవలెను.

అవతారిక : ఈ విధముగా వైదిక స్వరములకు దైవత, గోత్రాదికములను వివరించి, ఇకనిపుడు "గాంధర్వము"న (సంగీత శాస్త్రమున) చెప్పిన షడ్జాది సప్తస్వరములను వివరించు చున్నారు.

6. **గాంధర్వవేదే యే ప్రోక్తాః సప్త షడ్జాదయః స్వరాః ।**
త ఏవ వేదే విజ్ఞేయాస్త్రయ ఉచ్చాదయః స్వరాః ॥

సుగుణ : గాంధర్వవేదమున (సామవేదమందు) షడ్జ, ఋషభ, గాన్ధార, మధ్యమ, పంచమ, ధైవత, నిషాదములని ఏడు (సప్త) స్వరములు చెప్పబడినవి. ఆ ఏడును వైదిక స్వరములగు ఉదాత్తానుదాత్త స్వరితములయొక్క ప్రభేదములె గాని, తద్భిన్నములు కావు. అది ఎట్లనిన

7. **ఉచ్చౌ నిషాద గాన్ధారౌ నీచా వృషభ ధైవతౌ ।**
శేషాస్తు స్వరితా జ్ఞేయాః షడ్జ మధ్యమ పఞ్చమాః ॥

సుగుణ : నిషాద గాన్ధారస్వరములు ఉదాత్త స్వరము యొక్క అవాంతర భేదములు. అట్లే ఋషభ, ధైవతములు అనుదాత్తమునకు చెందినవి. మిగిలినవి అనగా షడ్జ, మధ్యమ, పంచమ స్వరములు స్వరితము యొక్క అవాంతర భేదములుగా తెలియవలెను.

అవతారిక : ఈ షడ్జాది స్వరములను గానము చేయునపుడు, వినబడు ధ్వని ఏ విధముగా నుండునో చెప్పుచున్నారు.

8. షడ్జో వేదే శిఖణ్డ్యాస్య ఋషభ స్స్యాదజాముఖే ।
గావో రంభన్తి గాంధారం క్రౌఞ్చాశ్చైవ తు మధ్యమమ్ ॥

9. కోకిలః పఞ్చమం బ్రూతే నిషాదం తు వదేద్గజః ।
అశ్వశ్చ ధైవతో జ్ఞేయః స్వరాస్సప్తేతి గీయతే ॥

సుగుణ : షడ్జ స్వర ధ్వనులు నెమలి క్రేంకారములను (అరుపులను) పోలియుండును. ఋషభ స్వర ధ్వనులు మేకముఖధ్వనులను పోలియుండును. గాన్ధారము ఆవు చేయు అంభారావమును పోలియుండును. మధ్యమస్వరము 'పాలపిట్ట' అరపువలె నుండును. పఞ్చమ స్వరధ్వనులు కోకిల గానము వలె మధురముగ నుండును. నిషాద స్వరములు ఏనుగు ఘీంకారమువలె నుండును. ధైవతము గుఱ్ఱపు సకిలింపును పోలియుండును అని స్వరవేత్తలు చెప్పుచున్నారు.

అవతారిక : ఇకనిపుడు కాలవిభజన, గణన విధానములు గూర్చి చెప్పుచున్నారు.

10. నిమేషో[1] మాత్రాకాల స్స్యాద్ విద్యుత్కాలస్తథాపరే ।
అక్షరాత్తుల్యయోగాచ్చ మతిః స్సాత్సోమ శర్మణః ॥

సుగుణ : మాత్రాకాలము అనగా కనురెప్పపాటు కాలము. కాని కొందరు, ఆకాశమున మెరుపు తళుక్కున మెరిసిన పాటికాలము మాత్రాకాలమనుచున్నారు.

సోమశర్మయను కాలజ్ఞుడు, ఒకే అక్షరమును రెండుమార్లు పలుకునపుడు, వారి నడుమనుండు వ్యవధానము మాత్రాకాలమని చెప్పెను. కాదేని, ఒక హల్లును అదే హల్లుతో కలిపి పలుకుటకు పట్టుకాలము (అనగా క్క్, త్త్, చ్చ్, ఈ విధముగా పలుకుటకు) మాత్రాకాలము అని చెప్పెను.

11. సూర్యరశ్మిప్రతీకాశాత్ కణికా యత్ర దృశ్యతే ।
అణుత్వస్య తు సా మాత్రా మాత్రా చ చతురాణవా ॥

సుగుణ : సూర్యరశ్మిలో ఎన్నో ధూళికణాలు ఎగురుతూ, కంపిస్తూ కనిపించును. అట్టివానిలో ఒక అణువు ఒకసారి కంపించుటకు (స్పందించుటకు) ఎంతకాలము పట్టునో, దానిని అణుమాత్రాకాలము అని అందురు. అట్టి నాలుగు అణుమాత్రాకాలములను కలిపిన ఒక మాత్రాకాలమగును. (అణువు - నాల్గవ వంతు).

12. మానసం చాణవం విద్యాత్ కంఠే విద్యాద్ద్విరాణవమ్ ।
త్రిరాణవం తు జిహ్వాగ్రే నిస్సృతం మాత్రికం విదుః ॥

సుగుణ : ఏదేని అక్షరమును అ, క, య మొదలగువానిని పలుకునపుడు, అది మనస్సునందు అణుమాత్రాకాలమున ఉచ్చరించబడును. అది కంఠమును చేరునప్పటికి, దాని ఉచ్చారణ కాలము ద్విరాణవము (రెండు అణుమాత్రాకాలములు) అగును. కంఠము నుండి ఆ అక్షరము జిహ్వాగ్రమును చేరునప్పటికి దాని ఉచ్చారణ కాలము త్రిరాణవమగును. ఆ అక్షరము ముఖగోళమునుండి బయటపడునప్పుడు దాని ఉచ్చారణ కాలము చతురాణవము లేదా ఒక మాత్రాకాలము అగును. (అణవము : ఒక అణువు ఒకసారి స్పందించుటకు పట్టుకాలము, నాల్గు అణుకాలములు ఒక మాత్రాకాలము.

13. అవగ్రహే తు కాలః స్యాదర్ధ మాత్రాత్మకో హి సః ।
పదయోరన్తరే కాల ఏకమాత్రా విధీయతే ॥

సుగుణ : అవగ్రహ యనగ సమాసపదమును విభజించి చూపుట. అట్లు సమాస పదమును విభజించి పలుకునపుడు (సహస్ర-శీర్షా, ద్యుమత్-తమమ్, తిష్ఠత్-భ్యః) ఆ రెండు పదముల మధ్య ఉచ్చారణ వ్యవధానము అర్ధమాత్రాకాలము ఉండవలెను. అట్లే పదమును, పదమును విభజించి (ఇషే। త్వా। ఊర్జే। త్వా।) పలుకునపుడు, ఆ రెండింటి మధ్య ఉచ్చారణ వ్యవధానము ఒక మాత్రాకాలముండవలెను.

14. ఋచోర్ధే తు ద్విమాత్రస్స్యాత్ త్రిమాత్ర స్స్యాదృగన్తకే ।
రిక్తం తు పాణిముత్క్షిప్య ద్వే మాత్రే ధారయేద్బుధః ॥

సుగుణ : మంత్ర పఠనము చేయునపుడు, అర్ధ ఋక్కు సమాప్తము కాగానే రెండు మాత్రాకాలముల వ్యవధానమునిచ్చి రెండవ భాగమును ప్రారంభించవలెను. అట్లే ఒక ఋక్కు పూర్తికాగ, రెండవ ఋక్కును ప్రారంభించుటకు మూడు మాత్రాకాలముల వ్యవధానము ఉండవలెను.

---

1. అక్షోర్నిమేష మాత్రే యో వర్ణః సముదీర్యతే ।
స ఏకమాత్రో ద్విస్తావాన్ దీర్ఘః................ ॥ (మాణ్డూకీశిక్ష - 136)

హస్త ప్రదర్శనము చేయునపుడు, మంత్రము (ఋక్కు) పూర్తి అయినదని తెలుపుటకు కుడిచేతిని, ఎట్టి స్వర సూచనలు చేయకుండా, నిశ్చలముగా పైకి ఎత్తి, రెండు మాత్రా కాలముల వరకు ఉంచి, తర్వాత క్రిందకు దించవలెను. (వేదాధ్యయనము చేయునపుడు ఉదాత్తాదిస్వరములను చేతి కదలికలతోను, లేదా కుడిచేతివ్రేళ్ళ కదలికలతో ప్రదర్శింతురు. అట్లు చేయుచు, మంత్రము సమాప్తమైనదని సూచించుటకు, ఎట్టి స్వరసూచనలు లేనట్టి కుడిచేతిని పైకి ఎత్తి, అట్లు రెండు మాత్రాకాలము ఉంచి, ఆ చేతిని క్రిందకు దించవలెను. దీనినే శూన్యహస్త ప్రదర్శనమందురు.)

అవతారిక : ఇట్టి శూన్యహస్త ప్రదర్శనమును ఎపుడెపుడు చేయవలెనో చెప్పుచున్నారు.

15. వివృత్తౌ చావసానే చ ఋచోఽర్ధేచ తథా పరే ।
పదే చ పద సంస్థానే శూన్య హస్తం విధీయతే ॥

సుగుణ : వివృత్తిని సూచించుటకు, మంత్ర (ఋక్) సమాప్తిని, అర్ధమంత్ర సమాప్తిని సూచించుటకు, పదపాఠమునందు పాద సమాప్తియందును కూడ శూన్యహస్తప్రదర్శన చేయవలెను.

(వివృత్తియనగా సంధి నిషేధము. సంధి కార్యము జరుగుటకవకాశమున్నను, కొన్ని స్థలములందు సంధి కార్యము నిషేధింపబడుచున్నది. అట్టి స్థలములందు శూన్యహస్త ప్రదర్శన చేయవలెను. ఉదా : ధ్రువాః అస్మిన్ - ఇచట విసర్గ లోపించగ, ధ్రువా అస్మిన్ అని యున్నది. కాని ఇచట అచ్సంధికార్యము (సవర్ణదీర్ఘము) నిషిద్ధము. ఇట్టి స్థలములందు శూన్యహస్తమును ప్రదర్శించవలెనని భావము)

అవతారిక : వర్ణోచ్చారణ కాలములను వివరించుచున్నారు.

16. ఏకమాత్రో భవేద్ధ్రస్వో ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే ।
త్రిమాత్రస్తు ప్లుతో జ్ఞేయో వ్యఞ్జనం చార్ధమాత్రికమ్ ॥

సుగుణ : ఏకమాత్రా కాలమందు పలుకబడు అక్షరమును "హ్రస్వ"మందురు. అట్లే రెండు మాత్రా కాలములందు పలుకబడు అక్షరమును 'దీర్ఘ'మందురు. మరియు మూడు మాత్రాకాలములందు పలుకబడెడి అక్షరమును 'ప్లుత'మందురు.

ఉదాహరణ : అ, ఇ, ఉ, ఋ, ౡ - ఇవి హ్రస్వములు. వీనిలో ఒక్కొక్క దానిని పలుకుటకు ఒక మాత్రా కాలము పట్టును.

ఆ, ఈ, ఊ, ౠ, ౡ - ఏ, ఐ, ఓ, ఔ - ఇవి దీర్ఘములు. వీనిలో ఒక్కొక్కదానిని పలుకుటకు పట్టుకాలము రెండు మాత్రలు. ఆ^3, ఈ^3, ఊ^3, ౠ^3, ౡ^3, ఏ^3, ఐ^3, ఓ^3, ఔ^3 ఇవి ప్లుతములు. అనగా వీనిని పలుకుటకు పట్టుకాలము మూడు మాత్రలు.

17. ప్రణవం తు ప్లుతం కుర్యాద్ వ్యాహృతీర్మాత్రికాః స్మృతాః ।
చాషస్తు వదతే మాత్రాం ద్విమాత్రాం వాయసోఽబ్రవీత్ ॥

సుగుణ : ప్రణవమును - అనగా ఓంకారమును ప్లుతముగ (త్రిమాత్రాకాలికముగ) పలుకవలెను. మరియు భూః, భువః, స్వః (సువః) (వీనిని వ్యాహృతులందురు) అను వీనిని మాత్రం మాత్రాకాలికముగనె పలుకవలెను.

కాగ ప్రణవము ప్లుతము. వ్యాహృతులు మాత్రాకాలికములు.

ఇకనిపుడు హ్రస్వదీర్ఘ ప్లుతములను, మనకు అనుభవములో నున్న పక్షుల అరుపులతో పోల్చి చెప్పుచున్నాను.

పాలపిట్ట (చాషము) అరుపు ఏకమాత్రాకాలికము.

కాకి అరపు ద్విమాత్రాకాలికము.

18. శిఖీ వదతి త్రిమాత్రం మాత్రాణామితి సంస్థితిః ।
ఏతత్సర్వం సమాఖ్యాతం యాజ్ఞవల్క్యేన ధీమతా ॥

19. వర్ణో జాతిశ్చ మాత్రా చ గోత్రం ఛన్దశ్చ దైవతమ్ ॥

సుగుణ : నెమలి అరుపునకు పట్టుకాలము త్రిమాత్రికము. ఇది మాత్రా కాలములను గుర్తించు విధానము. సంగ్రహముగా, చాషకూజనము లఘువు (ఒక మాత్ర), కాకి అరపు గురువు దీర్ఘము (రెండు మాత్రలు), నెమలి అరపు ప్లుతము (మూడు మాత్రల కాలము). ఈ విధముగా జ్ఞాననిధియగు యాజ్ఞవల్క్యమహర్షిచే స్వరముల యొక్క వర్ణములు, వాని జాతి, గోత్రము, చందస్సు, దైవతము, మాత్రా కాలవివరములు చెప్పబడినవి.

అవతారిక : ఇంతవరకు స్వర, కాల విషయములు చెప్పబడినవి. ఇకనిపుడు వేద విద్యార్థి గురువు నుండి విద్యనెట్లు గ్రహించవలెనో వివరించుచున్నారు.

హస్తౌ సుసంయుతౌ ధార్యౌ జానునోరుపరి స్థితౌ ॥

20. గురోరనుమతిం కుర్యాత్ పఠన్ నాన్యమతిర్భవేత్ ।
ఊరుభాగే తృతీయే తు కూర్పరం న్యస్య దక్షిణమ్ ॥

సుగుణ : విద్యార్థి గురువునకెదురుగ, వారి అనుమతితో, మఠము వేసికొని, వినయ సూచకముగ కొద్దిగ ముందునకు వంగి కూర్చుండవలెను.

కుడి తొడ మీద, ముందువైపున (తొడపై మూడవ భాగమున) చిన్న గావంచాను (నేప్కిన్) మడతలు వేసి ఉంచుకొని, కూర్చుండవలెను. గురువుగారు చెప్పుదానిని గ్రహించుటకు సిద్ధముగ, ఇతరములగు ఆలోచనలు లేకుండ, ఏకాగ్ర మనస్సుతో నుండవలెను.

21. సుప్రసన్నమనా భూత్వా కించిన్నమ్రస్త్వధోముఖః ।
నివేశ్య దృష్టిం హస్తాగ్రే శాస్త్రార్థ మను చిన్తయేత్ ॥

సుగుణ : ప్రసన్నమగు మనస్సుతో, దృష్టిని హస్తాగ్రమందు నిలిపి, గురువు బోధించు శాస్త్రార్థమును గ్రహించి, దానిని చింతన చేయవలెను.

(వేదమంత్రములను పఠించునపుడు స్వరమును చేతికదలికలతోగాని, వ్రేళ్ళ ప్రదర్శనము ద్వారా తెలియజేయుదురు. కనుక దృష్టిని హస్తాగ్రమున నిలిపి ఉంచవలెను).

22. ప్రణవం ప్రాక్ ప్రయుఞ్జీత వ్యాహృతీస్తదనన్తరమ్ ।
సావిత్రీం చానుపూర్వ్యేణ తతో వేదాన్ సమారభేత్ ॥

సుగుణ : వేదాధ్యయనమును ప్రారంభించుటకు ముందుగ, ఓంకారమును, భూః, భువః, స్వః అను వ్యాహృతులను, సావిత్రీమంత్రమును (గాయత్రీ మంత్రము) పఠించవలెను. తదనంతరము వేద పఠనమును ప్రారంభించవలెను.

23. కూర్మోఽఙ్గాన్యుపసంహృత్య చేష్టాం దృష్టిం దృఢం మనః ।
స్వస్థః ప్రశాంతో నిర్భీతో వర్ణానుచ్చారయేద్బుధః ॥

సుగుణ : తాబేలువలె తన సర్వావయవములను, బాహ్య వస్తువులనుండి ఉపసంహరించుకొని, దృఢమనస్కుడై, దృష్టిని గురువుగారిపై నిలిపి, ప్రశాంత మనస్కుడగుచు, స్వస్థుడగుచు, నిర్భయముగ వర్ణోచ్చారణము (మంత్రపఠనము) చేయవలెను.

24. నాఽభ్యాహన్యాన్న నిర్హ న్యాన్నగాయేన్నైవ కమ్పయేత్ ।
యథాదావుచ్చరే ద్వర్ణాం స్తథైవైనాన్ సమాపయేత్ ॥

సుగుణ : వేద మంత్రపఠనము చేయునపుడు, అక్షరములను నొక్కి (ఒత్తి) పలుకరాదు. అట్లని వానిని మధ్యమధ్యలో తేల్చి పలుకరాదు. పఠించునపుడు అక్షరములను వణికించుచు పలుకరాదు. ప్రారంభమందు వర్ణోచ్చారణ మెట్లుండెనో, అదే స్థాయిలో చివరివరకు పఠించవలెను.

25. సముచ్చారయేద్వర్ణాన్ను హస్తేన చ ముఖేన చ ।
స్వరశ్చైవతు హస్తశ్చ ద్వావేతౌ యుగపత్ స్థితౌ ॥

సుగుణ : వేదమంత్రములను పఠించునపుడు కుడిచేతితో స్వర ప్రదర్శనము చేయవలెను. స్వరపఠనము, ఆ స్వరమును సూచించు చేతి కదలికలు ఏకకాలమున జరుగవలెను. (పలికెడి స్వరము ఉదాత్తమగుచో, చేతి కదలిక - హస్త/అంగుళి చాలనము కూడ ఉదాత్తమునె సూచించవలెను. అంతేకాని భిన్న స్వరమును సూచించరాదు.)

అవతారిక : ఇంతవరకు వేద విద్యార్థి ఎట్లు విద్యనభ్యసించవలెనో చెప్పబడినది. ఇకనిపుడు వేదాధ్యయనమునకు ఎట్టివారు అర్హులు, ఎట్టివారు అనర్హులను విషయము చెప్పబడుచున్నది.

26. హస్తభ్రష్టః స్వరభ్రష్టో న వేదఫలమశ్నుతే ।
న కరాలో న లంబోష్ఠో నాఽ వ్యక్తో నాఽ ననాసికః ॥

27. గద్గదో బద్ధజిహ్వశ్చ న వర్ణాన్వక్తు మర్హ తి

సుగుణ : చేతులు లేనివాడు (స్వర ప్రదర్శన చేయసామర్థ్యము లేనివాడు), స్వరములను చక్కగ పలుకలేనివాడు వేదాధ్యయన ఫలమును పొందజాలడు.

భయము కలిగించెడు పలువరుసకలవాడు వ్రేలాడు (దీర్ఘములగు) పెదిమలు

కలవాడు, గొంతుక విప్పి చక్కగా పలుకలేనివాడు, ముక్కుతో పలుకువాడు, గద్గద స్వరముతో పలుకువాడు, నాలుకను చక్కగా కదల్చలేనివాడు (ముద్ద ముద్దగా మాట్లాడువాడు) వీరు వేద వర్ణోచ్చారణకు (అనగా వేదాధ్యయనమునకు) అనర్హులు.

అవతారిక : ఇకనిపుడు వేదాధ్యయనమునకు ఎట్టివారు అర్హులో చెప్పుచున్నారు.

ప్రకృతిర్యస్య కల్యాణీ దన్తౌష్ఠౌ యస్య శోభనౌ ॥ 27

28. ప్రగల్భశ్చ వినీతశ్చ స వర్ణాన్వక్తు మర్హతి।

సుగుణ : స్వరూపముచే ఆకర్షణీయముగను, చక్కని పలువరస కల్గియుండి (అనగా విరిగిపోనట్టియు, దూరదూరముగ లేకుండ, ఊడిపోని, వికృతము కాని పలువరసను కల్గినట్టి), కుదురుగ నుండు పెదవులు గల్గి దృఢముగ పలుకగలిగి, వినీతుడగు బాలుడు (వ్యక్తి) మాత్రమే వేదమంత్రములను చక్కగ పలుకుటకు అర్హుడు. వేదాభ్యాసమునకు, యోగ్యుడగును అని భావము.

అవతారిక : వేదపఠనమందు రాగల దోషములను చెప్పుచున్నారు.

శంకితం భీతముద్ఘృష్టమవ్యక్త మనునాసికమ్ ॥ 28

29. కాకస్వరం మూర్ధ్నిగతం తథా స్థాన వివర్జితమ్ ॥
విస్వరం విసరం చైవ విశ్లిష్టం విషమాహతమ్ ॥

30. వ్యాకులం తాలహీనం చ పాఠదోషాశ్చతుర్దశ ।

సుగుణ : 1. సందేహాస్పదమగు వర్ణోచ్చారణ - అనగ పలికిన అక్షరము "వ" యగునా లేక "బ" యగునా, అట్లే "స" యగునా లేక "శ" యగునా ఈ మొదలగు సందేహము వినువారికి కలుగు విధముగ వర్ణమును పలుకుట, 2. భయపడుచు పలుకుట - అనగా తనకు స్పష్టముగ రాని పదమును ఏదో బోధపడకుండ పలుకుట, 3. నోటియందు గుర గుర ధ్వని కలిగియుండుట, 4. అస్పష్టముగ పలుకుట, 5. ముక్కుతో పలుకుట, 6. కఠోరముగ పలుకుట, 7. ప్రతి అక్షరమును పట్టి పట్టి (నొక్కి నొక్కి) పలుకుట, 8. అక్షరోచ్చారణ స్థానమును మార్చి పలుకుట 9. దుష్ట స్వరమును పలుకుట 10. మధురముగ పలుకలేకపోవుట, 11. పదమునకు పదమునకు మధ్య అధిక వ్యవధానమిచ్చుట 12. అక్షరములను విపరీతముగా పలుకుట, 13. వ్యాకులతతో పదములను పలుకుట 14. కంగారుతో హీనస్వరముతో పలుకుట - అను ఈ పదునాలుగును పాఠకదోషములందురు. ఇట్టి దోషములు కల వ్యక్తులు వేద విద్య నభ్యసించుటకు అనర్హులు.

సంహితాసారబహులః పదసంజ్ఞా సమాకులః ॥ 30

31. క్రమసన్ధి సమాకీర్ణో దుస్తరో మన్త్రసాగరః ।

సుగుణ : ఋగ్, యజుస్సామాథర్వవేదములు ఒక మహాసాగరము. ఇది బహు పదములతో, అనేక సంజ్ఞలతోను, పదక్రమాది, నానావిధ పాఠములతో కూడుకొనియున్నది. అట్టి ఈ మంత్ర సాగరమును దాటుట (సాధించుట) మిక్కిలి కష్టమైనది.

ఋక్సంహితాం త్రిరభ్యస్య యజుషాం వా సమాహితః ॥ 31

32. సామ్నాం వా సరహస్యాం వా సర్వపాపైః ప్రముచ్యతే ॥

సుగుణ : ఋగాది చతుర్వేదములలో ఏ ఒక్కదానినైనను రహస్యార్థజ్ఞాన పూర్వకముగ ముమ్మారు అభ్యసించిన వ్యక్తి నిశ్చయముగ సర్వ పాపముల నుండి విముక్తుడగును.

ఇచట "త్రిరభ్యస్య" అనుటచే "కేవలం మంత్ర పాఠమునే ముమ్మారు" అని కాదు. సంహితా, పద, క్రమపాఠములను మూడింటిని సంధివిచ్ఛేదన, సుస్వర జ్ఞానములతో ప్రతిదినము ఒక్కమారు చదివినను సర్వపాప విముక్తుడగునని తెలియవలెను.

సంహితా నయతే సూర్యం పదం చ శశినః పదమ్ ॥ 32

33. క్రమశ్చనయతే సూక్ష్మం యత్తత్పదమనామయమ్ ॥

సుగుణ : అర్థజ్ఞానపూర్వకముగ, సుస్వరముతో సంహితాపాఠమును ప్రతిదినము పఠించు వ్యక్తి సూర్యలోకమును చేరును. అట్లే పదపాఠమతనిని చంద్రలోకమును చేర్చును. క్రమపాఠమును గానము చేయు వ్యక్తి సర్వోత్కృష్టము, పునరావృత్తిరహితమునగు (అనామయమ్) బ్రహ్మపదమును పొందును.

నాలుగు వేదములలో ఏ ఒక్కదానినైనను, ప్రతి దినము అర్థజ్ఞానపూర్వకముగ స్వర దోషరహితముగ మంత్ర పద క్రమ పాఠపూర్వకముగ పారాయణ చేయు వ్యక్తి జన్మరాహిత్యము నొందునని భావము.

అవతారిక : పై భావములనే భంగ్యన్తరములో చెప్పుచున్నారు.

కాలిన్దీ సంహితా జ్ఞేయా పదముక్తా సరస్వతీ ॥ 33

34. క్రమేణావర్తితా గంగా శంభోర్వాణీ తు నాన్యథా ।
యథా మహాహ్రదం ప్రాప్య క్షిప్తో లోష్టో వినశ్యతి ॥

35. ఏవం దుశ్చరితం సర్వం వేదే త్రివృతి మజ్జతి ॥

సుగుణ : సంహితా పాఠము యమునా నది వంటిది. అనగా సంహితా పాఠము సామాన్యఫలమును మాత్రమే ఇచ్చును. పదపాఠము సరస్వతీ నది వంటిది. అనగ పదపాఠము వలన సంహితలో అన్తర్వాహినిగనున్న పదపదార్థ, సంధి, సమాస, స్వర విశేషాది విశిష్ట జ్ఞానము కలుగును.

క్రమపాఠము సాక్షాత్తు శంభుని శిరస్సునుండి వచ్చిన గంగానది వంటిది. ఇది స్నాన, పాన, ధ్యానాదులకన్నిటికి సర్వోత్కృష్టమైనది. అదే విధముగ, క్రమపాఠ పఠనము వలన, సంహితా, పదపాఠములు రెండింటిని పఠించుట వలన కలిగెడి ఫలమును పొందుదురు. మరియు విశిష్ట విజ్ఞానమును పొంది సంహితా పదపాఠములను రెండింటిని ఆవృత్తి చేసిన ఫలమును కూడ పొందుదురు.

ఇంకొక్క విశేషము : ఒక మట్టి బెడ్డను సాగరములో పడవేసినచో, అది క్రమక్రమముగా కరిగి, తన అస్థిత్వమును కోల్పోయి ఆ సాగరములో కలిసిపోవును. అట్లే ప్రతిదినము క్రమపాఠపారాయణము చేసినచో వేదము త్రిరావృతమై, ఆ వ్యక్తి సమస్త సుకృత దుష్కృత కర్మఫలములనుండి విడిపోయి, తన ఉనికిని (వ్యక్తిత్వమును/జీవాత్మస్థితిని) కోల్పోయి, ఆ పరబ్రహ్మమందు లీనమగును.

అవతారిక : వేదవిద్యార్థి దృఢమగు వాగిన్ద్రియమును కలిగియుండుటకనువగు దంతధావన విధిని చెప్పుచున్నారు.

ఆమ్ర పలాశ బిల్వానా మపామార్గ శిరీషయోః ॥ 35

36. వాగ్యతః ప్రాతరుత్థాయ భక్షయేద్దన్త ధావనమ్ ।
ఖదిరశ్చ కదమ్బశ్చ కరవీర కరఞ్జకౌ ॥

37. సర్వే కణ్టకినః పుణ్యాః క్షీరిణశ్చ యశస్వినః ।
తేనాఽ స్యకరణే సౌక్ష్మ్యం మాధుర్యం చైవ జాయతే ॥

సుగుణ : ఆమ్రః మామిడి, పలాశ - మోదుగ, బిల్వ - మారేడు, అపామార్గ - ఉత్తరేణి, శిరీష - దిరిసెన, ఖదిర - చంద్ర, కదంబ - కడప (కడిమి చెట్టు), కరవీర - గన్నేరు, కరంజకి - కానుగ (గానుగ) చెట్లు.

ఈ చెట్లు పుణ్యప్రదములు. వీనిలో కొన్ని పాలుగార్చునవి. కొన్ని ముళ్ళుగలవి. ఇవన్నియు ప్రఖ్యాతములైనవి. అట్టి ఈ చెట్ల చిగురుటాకులను భక్షించుచు, వీని పుల్లలతో ప్రాతఃకాలముననే, క్రమము తప్పకుండ ప్రతిదినము దంతధావనము చేయు వ్యక్తి యొక్క పళ్ళు, ఇగుళ్ళు, దంతములు గట్టిపడి దృఢముగ నుండును. వాని వాగింద్రియము తీక్ష్ణము, నిశితము, మధురముగనుండి, ఉచ్చారణము ఆహ్లాదకరముగ నుండును.

అనగ ముఖ గోళమందలి వర్ణస్థాన, కరణ, ప్రయత్నములన్నియు స్థిరములై దృఢముగ నుండును. కరణేంద్రియములు వర్ణోత్పత్తి స్థానమును సూటిగను, సూక్ష్మముగను నిశ్చయముగను స్పృశించును. దానివలన, పూర్వము చెప్పిన పదునాలుగు విధములగు ఉచ్చారణ దోషముల కవకాశము ఉండదు. వర్ణోచ్చారణము నిర్దుష్టముగ, సందేహరహితముగ, శ్రావ్యమై యుండును.

38. త్రిఫలాం లవణాక్తాం వై భక్షయేచ్ఛిష్యక స్సదా ।
క్షీణమేధాజనన్యేషా స్వరవర్ణకరీ తథా ॥

సుగుణ : కరక, తాడి, ఉసిరికలు - ఈ త్రిఫలములతో చేసిన చూర్ణము (పొడి) త్రిఫల చూర్ణమనబడును. ఈ చూర్ణమును వేదపఠనము చేయువ్యక్తి సదా సేవించవలెను. ఈ చూర్ణము బలహీనమగు మేధస్సును బలపరచును. (క్షణమేధాజననీ). స్వరవర్ణోచ్చారణము నిర్దుష్టముగ నుండునట్లు చేయును. కనుక వేద విద్యార్థి త్రిఫల చూర్ణమును ప్రతిదినము సేవించవలెను.

(ఈ చూర్ణమును దినమునకు ఐదు మారులు కొద్దికొద్దిగ అనగ మూడు చిటికెల పరిమాణంలో సేవించినచో, దంతశుద్ధి, ముఖశుద్ధి కలిగి, నోటి దుర్వాసన, నోరు జిగురుగ అంటుకొనుట మొదలగు దోషములు వారింపబడును.)

అవతారిక : హస్తహీనునకు వేదాధ్యయన ఫలము లేదని వివరించుచున్నారు.

39. హస్తహీనం తు యోఽధీతే మన్త్రం వేదవిదో విదుః ।
న సాధయేత్ యాజుషాణి భుక్తమవ్యఞ్జనం యథా ॥

సుగుణ : హస్త హీనుడగు వ్యక్తి - (అనగ ఉదాత్తాది స్వరములను హస్తచాలనము ద్వారా ప్రదర్శించుటకు అసమర్థుడు) యజ్ఞయాగాదులందు వినియోగించు యజుర్వేదాది మంత్రములు నిష్ఫలములు అగును. భోజనమున నంజుడు లేని కేవలాన్నము రసహీనమైనట్లు, ఆ మంత్ర పఠనము వ్యర్థమగుచు, ఆశించిన ఫలము నీయజాలదు.

ఈ విషయమును అనుభవజ్ఞులగు వేదపండితులందరు నెరుగుదురు.

40. ఋచోయజూగ్ంషి సామాని హస్తహీనాని యః పఠేత్ ।
అనృచో బ్రాహ్మణస్తావత్ యావత్ స్వారం న విన్దతి ॥

సుగుణ : ఋగ్యజుస్సామాది మంత్రములను, హస్తహీనములుగ (అనగ హస్తచాలనము ద్వారా స్వరప్రదర్శన చేయకుండా) ఎవడు పఠించునో, అతడు అనృచః లౌకిక బ్రాహ్మణుడెయగును కాని, వేదపండితుడు కాడు. అతను ఎంతకాలము స్వరప్రదర్శన చేయజాలడో, అంతకాలము అతను వేద పండితుడని అనిపించుకొనడు (పిలువబడడు).

41. హస్తహీనం తు యోఽధీతే స్వర వర్ణ వివర్జితమ్ ।
ఋగ్యజు స్సామభిర్దగ్ధో వియోని మధిగచ్ఛతి ॥

సుగుణ : వేదమంత్రములపైనుండు స్వరములను స్పష్టముగ నిర్దిష్టముగ చేతితో ప్రదర్శించలేని వేదపాఠకుడు, ఋగాది చతుర్వేదములను నాశనము చేసినవాడగును. అందుకు పాపఫలితము ననుభవించుచు, రాబోవు కాలములో నీచ జన్మలను పొందును.

42. జ్ఞాతవ్యశ్చ తథైవార్థో వేదానాం కర్మసిద్ధయే।
పఠన్ మాత్రాఽప పాఠాత్తు పంకే గౌరివ సీదతి ॥

43. ఆగమం కురు యత్నేన కారణం హి తదాత్మకమ్ ॥

సుగుణ : వైదిక కర్మల నాచరించి, తత్ఫలము నొందవలెనన్న వేదమంత్రములను పఠించు వ్యక్తికి (పురోహితుడు లేదా ఋత్విజునకు) తాను పఠించు వేదమన్త్రార్థము తెలిసియుండవలెను. అర్థజ్ఞానపూర్వక మంత్ర ప్రయోగము వలననె ఫలము సిద్ధించును. మంత్రార్థజ్ఞానము లేని వ్యక్తి మంత్ర ప్రయోగము చేసినచో, ఊబిలో పడిన ఆవు క్రమముగ మునిగి నశించునట్లు ఆ పఠనము వలన యజమాని లేదా ఆ

వేదపాఠకుడు క్రమముగా పాపపంకిలమున మునిగిపోవును.

కనుక ఎంతటి కష్టమునైనను సహించి, వేదమంత్రములను అర్థపూర్వకముగను, స్వర ప్రదర్శన సహితముగ అభ్యసించవలెను. అట్టి వ్యక్తి చేయు మంత్ర ప్రయోగము ఫలదాయకము. కనుక ప్రజలు అట్టి వేద పండితునే ఆదరించి గౌరవించుదురు. అనేక విధముల సత్కరింతురు. ఈ విధముగ అర్థజ్ఞాని, స్వరజ్ఞానియగు వేదాధ్యాయికి ఇహపర సౌఖ్యములు రెండును లభించును.

ఆస్యేన చ శయం కుర్యాత్ పఠన్ నాఽన్యమతిర్భవేత్ ॥ 43

44. న చాస్యముష్టిబంధీ స్యాన్న చాత్యుత్తమమాచరేత్ ॥

సుగుణ : నోటితో చేయు స్వరోచ్చారణకు తగినట్లు హస్తచాలనమును కూడ చేయవలెను. అధ్యయనము చేయునపుడు ఇతరములైన ఆలోచనలు లేకుండ ఏకాగ్ర మనస్సుతో నుండవలెను. అట్లే చేతిపిడికిలిని బిగించి ఉంచరాదు. అట్లని వ్రేళ్ళను పరస్పరము అతిదూరముగ ఉంచరాదు.

కాగ వేదమంత్ర పఠనము చేయు వ్యక్తి ఆ సమయమున ఏకాగ్ర దృష్టితో స్వరానుగుణమగు హస్తచాలనము చేయవలెనని భావము.

అవతారిక : ఇప్పుడు హస్తప్రదర్శనమందలి దోషములను వివరించుచున్నారు.

చులుర్నౌకా స్ఫుటో దణ్డీ స్వస్తికో ముష్టికాకృతిః ॥ 44

45. ఏతే వై హస్తదోషాస్స్యుః పరశుశ్చైవ సప్తమః ।

సుగుణ : ఇంతవరకు, వేదాధ్యయనము చేయునపుడు విద్యార్థి ఎట్లు హస్త ప్రదర్శనము ద్వార స్వర ప్రదర్శనము చేయవలెనో సూచించబడినది. ఇప్పుడు హస్త చాలనమునకు పూర్వమందు హస్తమును అంగుళులను ఎట్లు ఉంచరాదో చెప్పుచున్నారు. ఈ హస్తస్థితి దోషములు ఏడువిధములు.

1. అరచేతిని డొప్పగ (దొన్నె లాగున) ఉంచుట

2. పడవ ఆకారములో నుంచుట, 3. వ్రేళ్ళను అతి దూరముగ చాపి ఉంచుట,

4. పిడికిలి బిగించియుంచుట, 5. చేతిని పరశువు (గొడ్డలి) ఆకారములోనుంచుట,

6. దండాకారములో నుంచుట, లేక 7. స్వస్తికాకారములో నుంచుట

ఈ ఏడును హస్త దోషములుగ చెప్పబడినవి.

మరియు స్వరప్రదర్శన కొరకు, హస్తమును లేదా చేతిప్రేళ్ళను ఇష్టము వచ్చినట్లు విశృంఖలముగ త్రిప్పరాదు.

అవతారిక : వేదాధ్యయనమున పాటించవలసిన మరికొన్ని నియమములను, వాని ఫలితములను చెప్పుచున్నారు.

స్వరవర్ణాన్ ప్రయుంజానో హస్తేనాధీతమాచరన్ ॥ 45

46. ఋగ్యజుస్సామభిః పూతో బ్రహ్మలోకమవాప్నుయాత్ ॥

సుగుణ : ఉదాత్తాది స్వరములను ముఖముతో పలుకుచు వానిని దోషరహితముగ హస్తచాలనము ద్వారా ప్రదర్శించు వేదాధ్యాయి, ఋగ్యజుస్సామ వేదమన్త్ర పఠనము ద్వారా బ్రహ్మలోకమును పొందును.

న కుర్వీత పదం దీర్ఘం న చాత్యన్త విలమ్బితమ్ ॥ 46

47. పదస్య గ్రహమోక్షౌ చ యథా శీఘ్రగతిర్హ యః ।

సుగుణ : మంత్రమును పఠించునపుడు పదములను సాగదీయరాదు. అట్లని పదమునకు, పదమునకు మధ్య ఎక్కువ కాలము (వ్యవధానము) నీయరాదు.

మంత్రములోని పదములను గ్రహించి, విడుచునపుడు, అవి గుఱ్ఱపు నడకవలె ఒకే స్థాయిలో లయబద్ధముగానుండవలెను.

యథావాణీ తథా పాణీ రిక్తం తు పరివర్జయేత్ 47

48. యత్ర యత్ర స్థితా వాణీ పాణిస్తత్రైవ తిష్ఠతి ।

సుగుణ : ఉదాత్తాది స్వరములు ఎట్లువినిపించునో, వానికనుగుణముగ హస్తచాలనము కన్పించవలెను. చేయి ఎన్నడు కదలిక లేకుండ (ఖాళీగ-రిక్తముగ) ఉండరాదు.

మంత్ర పదములలోని ఉదాత్తాది స్వరములు ఎచ్చటెచ్చట ప్రవర్తించునో చేయికూడ అచటనే కదలాడుచుండవలెను.

యథా ధనుష్యాఽఽ వితతే శరే క్షిప్తే పునర్గుణః ॥ 48

49. స్వస్థానం ప్రతిపద్యతే తద్వ ద్ధస్తగత స్స్వరః ।

సుగుణ : ధనస్సు నుంచి బాణమును వదలిన పిదప, ఆ అల్లెత్రాడు వెనుకకు (యథాస్థానమునకు) వచ్చునట్లు, హస్తము కూడ (చేతివ్రేళ్ళు ఐనను) ఆయాస్వరమును సూచించి మరల యథాస్థానమునకు రావలెను.

అవతారిక : దృతాదివృత్తులనెపుడు ప్రదర్శించవలెనో చెప్పుచు, వాని అధిదేవతలను కూడ వివరించుచున్నారు.

అభ్యాసార్థే ద్రుతాం వృత్తిం ప్రయోగార్థేతు మధ్యమాం ॥ 49

50. శిష్యాణాముపదేశార్థే కుర్యాద్వృత్తిం విలమ్బితామ్ ॥

సుగుణ : ఋగాది మంత్రములను కంఠస్థము చేయుటకు ధృతవృత్తిని అవలంబించవలెను. అట్లే యాగాదులలో మంత్రములను మధ్యమవృత్తి నవలంబించి ప్రయోగించవలెను. కాని మంత్రములను శిష్యులకుపదేశము చేయునపుడు మాత్రము విలంబిత వృత్తిని పాటించవలెను.

ఐన్ద్రీతు మధ్యమావృత్తిః ప్రాజాపత్యా విలంబితా ॥ 50

51. అగ్నిమారుతయోర్వృత్తిః సర్వశాస్త్రేషు నిన్దితా

సుగుణ : "మధ్యమావృత్తికి ఇంద్రుడు అధిదేవత. అనగ ఇంద్రుడు త్రిలోకాధిపతి. అతను సర్వలోకులను తన సౌమ్య స్వభావముతో తనవైపు ఆకర్షించుకొని, వారిని తన అధీనములో నుంచుకొనుచున్నాడు. అట్లే ఈ మధ్యమా వృత్తిలో చదువబడు మంత్రములు వినుటకు మృదుమధురముగ, కర్ణపేయములై సర్వజనులను ఆకర్షించి తమ వశమందుంచుకొనును.

"విలంబిత" వృత్తికి ప్రజాపతి అధిపతి. ప్రజాపతి ప్రజాభివృద్ధిని గావించుచున్నట్లే ఆచార్యుడు శిష్యులకు ఈ వృత్తిలో మంత్రోపదేశము చేసినచో, వారును గురువు పట్ల ఆకర్షితులగుదురు. ఆ విధముగ ఆచార్యుడు శిష్యసంతతిని వృద్ధిచేసుకొనును.

ఇక 'ద్రుత' వృత్తి. దీనికి అగ్ని, మరుత్తులు అధిదేవులు. అగ్నిమారుతములు ఏకమై ప్రచండముగా విజృంభించినచో జనులు దానిని సహించజాలరు. అదేవిదముగ ద్రుతవృత్తిలో మంత్రపఠనముచేసినచో, ఆ చెప్పెడి మంత్రములేమిటో వినువారికి సరిగా బోధపడవు. మరియు అనేక ఉచ్చారణ దోషములను కలిగియుండి, శ్రోతలు భయముతో ఆ స్థలమును వదిలి వెళ్ళిపోవుదురు.

కనుక నిత్యవ్యవహారములోను, మన్త్రోపదేశములలోను ఈ ద్రుతవృత్తిని అనుసరించరాదని సర్వశాస్త్రములు చెప్పుచున్నవి.

అవతారిక : వేదపఠనము చేయునపుడు, ఉదాత్తాది స్వరములను హస్తచాలనము, అంగుళిస్పర్శనాదుల ద్వారా ఎట్లు ప్రదర్శించవలెనో చెప్పుచున్నారు.

ఉత్తానం సోన్నతం కించిత్ సువ్యక్తాంగులి రంజితమ్ ॥ 51

52. స్వరవిచ్ఛ కరం కుర్యాత్ ప్రాదేశోద్దేశగామినమ్ ॥

సుగుణ : స్వరశాస్త్రవేత్త, స్వరప్రదర్శన చేయుటకు కుడిచేతిని కొద్దిగ ఎత్తిచూపుచు, అరచేతిని ఎడమ నుంచి కొద్దిగ కుడిప్రక్కకు వాలుగ నుండునట్లు చేతివ్రేళ్ళు స్పష్టముగా కన్పించునట్లు ప్రదర్శించవలెను. (ప్రాదేశ-ఉద్దేశగామినమ్, ప్రాదేశము -ఇది సాంకేతిక పదము. వివరముల తర్వాత శ్లోకములో చెప్పబడినవి. 'ఉద్దేశగామి' - "చెప్పదలచిన స్వరమును ప్రదర్శించగల" అని భావము)

అంగుష్ఠస్యోత్తరం పర్వ తర్జన్యుపరి యద్భవేత్ ॥ 52

53. ప్రాదేశస్య తు సోద్దేశస్తన్మాత్రం చాలయేత్కరమ్ ।

సుగుణ : కుడి అరచేతి నాలుగువ్రేళ్ళను దగ్గరగా ఉంచి, బొటనవ్రేలును, వీనికి దూరముగ ఉండునట్లు చాచి ఉంచవలెను. అపుడు బొటనవ్రేలు పైభాగము (అగ్రభాగము) నుండి, చూపుడువ్రేలు పైఅంచువరకు గల మధ్య దూరమును "ప్రాదేశము" (ప్రాదేశమాత్రం) అని అందురు. ఈ దూరము సుమారు ఆరు అంగుళములుండును. హస్తచాలనము ఈ మాత్రపు ప్రదేశమున మాత్రమే జరుపవలెను.

మనుష్యతీర్థోచ్ఛ్రం కృత్వా పితృతీర్థోదకం వ్రజేత్ ॥ 53

54. నామితం కరపృష్ఠం తు సువ్యక్తాంగులి మోక్షణమ్ ॥

సుగుణ : వేదాధ్యాయి గురువుకెదురుగ కూర్చొనియున్నపుడు, కుడి అరచేతిని ఎడమవైపు నుంచి కుడివైపునకు క్రొద్దిగా వాల్చి వ్రేళ్ళు అన్నియు స్పష్టముగా కనిపించునట్లు, ఎత్తి చూపుచు ప్రదర్శించవలెను. ఆ 'వాలు' ఎంతయనిన 'మనుష్య తీర్థము[1]' వద్ద నీరు పోయగ అది మెల్లగ 'పితృతీర్థము[2]' వైపు జారునట్లుండవలెను.

చేతి వ్రేళ్ళను చాచి స్వర ప్రదర్శనము చేయునపుడు, అరచేతిని క్రిందకు త్రిప్పి (బోర్లించి) ఆ వ్రేళ్ళను చాచి చూపవలెను.

---

1. కుడి చిటికెన వ్రేలునకు కొంచెము దిగువగనున్న భాగము మనుష్యతీర్థము.
2. కుడి చూపుడువ్రేలునకు కొద్దిగ దిగువనుండు భాగము పితృతీర్థము.

అవతారిక : స్వర ప్రదర్శనము అనేక విధములుగ చేయబడుచున్నది. ఇపుడు వానిని వివరించు చున్నారు.

స్వరితే త్ర్యంగుళం విద్యాన్నిపాతే తు షడంగుళమ్ ॥ 54

55. ఉత్థానే తు నవాంగుల్యమేతత్ స్వారస్య లక్షణమ్ ॥

సుగుణ : కుడి అరచేతిని ముక్కు క్రింది అంచునుండి మూడంగుళములు క్రిందకు దింపుటచే స్వరితము సూచించబడును. అట్లే నాసిక దిగువ నుండి అరచేతిని ఆరు అంగుళములు క్రిందకు దింపుట ద్వారా అనుదాత్తము సూచించబడును. అట్లే అనుదాత్త స్థానము నుండి తొమ్మిది అంగుళములు అరచేతిని పైకి తీసుకొని వెళ్లుట ద్వారా ఉదాత్తము సూచితమగును. అనగ నాసాగ్రభాగము నుండి చేతిని మూడు అంగుళములు ఊర్ధ్వముగ ఉంచుట వలన ఉదాత్తము చెప్పబడును.

ఉదాత్తం తు భ్రువః ప్రాన్తే ప్రచయం నాసికాగ్రతః ॥ 55

56. హృత్ప్రదేశేఽనుదాత్తం తు తిర్యగ్ జాత్యాదిరీరితః ।

సుగుణ : స్వరప్రదర్శనమందు ఇంకొక పద్ధతి చెప్పబడుచున్నది. బోర్లించిన కుడి అరచేతితో కుడి కనుబొమను (భ్రూ ప్రాంతము) లేదా భృకుటిని స్పృశించుటచే ఉదాత్తము, హృదయప్రదేశమును స్పృశించుటచే అనుదాత్తము సూచించబడును. అరచేతి తిర్యక్‌చాలనము ద్వారా జాత్యాది భిన్నస్వరితములు చెప్పబడును.

షడంగులం తు జాత్యస్య హస్తస్యానుపథస్య చ ॥ 56

57. తచ్చతుర్భాగమాత్రం తు హస్తం తేనైవ వర్తయేత్ ।

సుగుణ : ఇప్పుడు జాత్యాది చతుర్విధ స్వరితములను ప్రదర్శించుటలో మరియొక విధానమును చెప్పుచున్నారు.

"జాత్యస్య" అనుపదముచే జాత్య, అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్టములనెడి నాలుగువిధములైన స్వరితములు గ్రహింపబడును.

'అనుపథ[1]' శబ్దముచే నాభిస్థానము నుండి హృదయస్థానమువరకుగల ఆరు అంగుళముల ప్రదేశము చెప్పబడుచున్నది. కాగ, ఇప్పుడు

జాత్యాది స్వరితములను ప్రదర్శించునపుడు కుడి అరచేతిని క్రమముగ మూలస్థానము (నాభిస్థానము) నుండి మీదకు (హృదయ స్థానము వరకు) తీసుకొని వెళ్ళవలెను. మూలస్థానము నుండి హృదయస్థానము వరకు ఆరు అంగుళముల వ్యవధానము ఉన్నది. దీనిని నాలుగు భాగములు చేసి క్రమముగ జాత్య, అభినిహిత, క్షైప్ర ప్రశ్లిష్ట (స్వరిత) స్వరములను (మూల స్థానమునుండి (1 1/2) సార్ధైకాంగుళి దూరములో) ప్రదర్శించవలెను.

అవతారిక : ఇపుడు ఉదాత్తాది స్వరములను "భ్రూస్పర్శ" (కనుబొమలను తాకుట) ద్వారా ప్రదర్శించుటను చెప్పుచున్నారు.

ఉదాత్తాదనుదాత్తే తు వామాయా భ్రువ ఆరభేత్ ॥ 57

58. ఉదాత్త స్వరితోదాత్తాః క్రమాద్ దక్షిణతో న్యసేత్

సుగుణ : మంత్రపాఠమున ఉదాత్తము తర్వాత అనుదాత్తమున్నచో, ఆ ఉదాత్తమును వామభ్రూస్థానమును (ఎడమ కనుబొమను) స్పృశించుట ద్వార ప్రదర్శించవలెను మరియు అనుదాత్తమును కుడికంటి పైభాగమును స్పృశించుట ద్వారా చూపవలెను.

కాని ఉదాత్తము తర్వాత స్వరితము తర్వాత మరల ఉదాత్తమున్నచో, అపుడు ఉదాత్తమును దక్షిణ భ్రూస్పర్శతో చూపవలెను.

స జాతో - ఇది ఉదాత్తానుదాత్తములకుదాహరణ.

ఇషే త్వోర్జే- ఇది ఉదాత్త (షే) స్వరితోదాత్తములకు (త్వోర్జే) ఉదాహరణము.

ఉచ్చాదుచ్చతరం నాస్తి నీచాన్నీచతరం తథా ॥ 58

59. అక్షరాత్తుల్యయోగాచ్చ నీచే నీచగతాని చ ॥

సుగుణ : ఉదాత్తము కంటే వేరుగ ఉదాత్తతరమను స్వరము లేదు. అట్లే అనుదాత్తముకన్న అనుదాత్తతరమనెడి వేరొక స్వరము లేదు.

మరియు వరుసగ ఎక్కువ అనుదాత్తములున్నచో, మొదటి అనుదాత్తము తర్వాత నున్న అనుదాత్తములను ప్రచయము లేక ఏకశ్రుతియని అందురు. వానియన్నిటి

యందు అనుదాత్తమే వినిపించునుకద. వానిని హస్తముతో ప్రదర్శించవలెనన్న, మొదటి అనుదాత్తమును చూపుటకు హస్తమునెచట ఎట్లుంచితిమో, ఆ హస్తము నచటనె అట్లే నిలిపి ఉంచవలెను.

ఉదాహరణ : సు షా ర థి ర శ్వా[1]

స్వరితాదనుదాత్తా యే ప్రచయాంస్తాన్ ప్రచక్షతే ॥ 59

60. ఏకస్వరానపి చ తానాహుస్తత్త్వార్థ చిన్తకాః ।
ప్రచయో యత్ర దృశ్యేత తత్ర హన్యాత్ స్వరం బుధః ॥

సుగుణ : స్వరితముకంటే పరమందు అనేక అనుదాత్తములున్నచో, వానిని ప్రచయములందురు.

తత్త్వార్థ చింతకులగు పండితులు వానిని ఏక శ్రుతి లేక ఏకస్వరములందురు.

ఈ అనుదాత్తములలో చివరి దానితర్వాత ఉదాత్తముగాని స్వరితముగాని యున్నచో దానిని (ఆ చివరి అనుదాత్తమును) అనుదాత్త చిహ్నముతో చూపుదురు. తత్పూర్వమందుండు అనుదాత్తములకెట్టి చిహ్నములు ఉండవు.

ఈ ప్రచయమును ప్రదర్శించుటకు, స్వరప్రదర్శన నిష్ణాతులు చేతిని త్వరితముగా క్రిందకు దించుదురు.

61. స్వరితః కేవలో యత్ర మృదుం తత్ర నిపాతయేత్ ।

సుగుణ : కేవల స్వరితము మాత్రమెయున్నచో అనగ ప్రక్కన ప్రచయము లేనపుడు) ఆ స్వరితమును ప్రదర్శించుటకు, చేతిని మృదువుగా క్రిందకు దింపుచు, ఆ అక్షరమును కూడ మృదువుగ పలుకవలెను.

అవతారిక : ఇకనిపుడు మన్త్రమందలి చివరి అక్షరమును తెలియజేయు విధానమును వివరించుచున్నారు.

---

1. **అనుపథ** : అనుపథ శబ్దమునకు 'తాబేటి చిప్ప' ఆకారములో 'బోర్లించిన అరచేయి' (మంద భాగము) అని అర్థమును కొందరు చెప్పిరి. దానిని క్రమముగా ముడుచుట ద్వారా జాత్యాది చతుర్విధస్వరితములు సూచించబడునని వారు వివరించిరి. (నిర్మలా హిందీ వ్యాఖ్యా)

ముష్ట్యాకృతిర్మకారే స్యాన్నకారే తు నఖగ్రహః ॥

62. కకారాన్తే టకారాన్తే, జణే తర్జనికాం నయేత్ ।
పంచాంగుల్యం పకారేచ తకారే కుణ్డలాకృతిః ॥

సుగుణ : వేదమంత్రమందలి చివరి అక్షరము మకారమగుచో, ఆ అక్షరమును పలుకునపుడు కుడి అరచేతిని పిడికిలిగా మూసి ఉంచవలెను. ఉదాహరణకు "గణానాం త్వా.............................. గర్భధమ్" (శు.య. 23-19). ఇచ ధమ్‌లోని మకారము మన్త్రమందలి చివరి అక్షరము. కనుక దీనిని పలుకునపుడు పిడికిలి బిగించి చూపవలెను.

మన్త్రాన్త వర్ణము నకారమగుచో, దానిని ప్రదర్శించుటకు, కుడిబొటనవ్రేలితో కుడిచూపుడువేలు అగ్రభాగమును నొక్కి చూపవలెను. ఉదాహరణ :

సహస్రో[1]........................రశ్మీన్ ॥ (శు.య 34-49). ఇచట మంత్రము యొక్క చివరి అక్షరము 'న' కారము.

మన్త్రాన్త వర్ణము కకారము, టకారము, జకారము, ణకారములలో ఏదేని ఒకటియైనచో, దానిని చూపుటకు కుడిచూపుడు వ్రేలును క్రిందకి వంచి చూపవలెను.

ఉదాహరణలు : అధ్య[1]వో..............భిషక్ (శు.య. 16-5)

సంస్రవ................వాట్ (శు.య 2-18)

దధ్యఙ్ (శు.య. 11-30. పదపాఠము)

వృషణ్ (శు.య. 23-33 పదపాఠము)

మన్త్రాన్త వర్ణము పకారమగుచో ఐదువ్రేళ్ళను క్రిందికి వంచి చూపవలెను.

గాయత్రీ త్రిష్టుప్ (శు.య. 23-33)

ఇచట పకారము అంతిమవర్ణము.

మన్త్రాన్తవర్ణము తకారమగుచో కుడిచేతివ్రేళ్ళను కుండలినీ ఆకారములో చూపవలెను.

ఉదా: సహ.. సహస్రపాత్ (శు.య. 31-1)

63. ఊర్ధ్వక్షేపాచ్చ యోష్మా స్యాదధఃక్షేపాచ్చ యా భవేత్ ।
ఏకైకాముత్సృజే ద్ధీరః స్వరితే తూభయం క్షిపేత్ ॥

సుగుణ : ఉదాత్తముకంటె ఊష్మ (విసర్గ)యున్నచో, అట్టి ఉదాత్తమును, కుడిచేతి వ్రేళ్ళను ముడిచి, చూపుడువ్రేలును మాత్రము చాచి ఉంచుట ద్వారా ప్రదర్శించవలెను.

ఉదాహరణ : ....భూమి మథో పురః (శు.య. 31-5).

ఇచట రేఫపైనున్న అకారము ఉదాత్తము. దీనికంటె పరమందు విసర్గయున్నది. కనుక ఇట్టి ఉదాత్తమును పైన చెప్పిన విధముగ ప్రదర్శించవలెను.

అట్లే అనుదాత్తము కంటే విసర్గ యున్నచో, ఆ అనుదాత్తమును, కుడిచేతి వ్రేళ్ళను ముడిచి, కేవలము చిటికెన వ్రేలును మాత్రము చాచియుంచి ప్రదర్శించవలెను. ఉదా : త్రిపా దూర్ధ్వ ఉదైత్ పురషః

ఇచట షకారముపైనున్న అకారమనుదాత్తము, పరమందువిసర్గ కలదు. కనుక ఈ అనుదాత్తమును పైన చెప్పినట్లు చూపవలెను. ప్రచయము కంటె విసర్గమున్నచో ఆ ప్రచయమును కూడ ఇట్లే చూపవలెను.

ఇక స్వరితము కంటె విసర్గయున్నచో, ఆ స్వరితమును కుడిచేతివ్రేళ్ళలో చూపుడు వేలును, చిటికెన వ్రేలును చాపియుంచి (మిగిలిన మూడింటిని ముడిచియుంచి) ప్రదర్శించవలెను. ఉదా: సమిధః[1] (శు.య.31-15). ఇచట ధకారముపైనున్న అకారము స్వరితము. పరమందు విసర్గకలదు. కనుక ఈ స్వరితమును పైన చెప్పినట్లు ప్రదర్శించవలెను.

64. అంగుష్ఠాకుంచనం లఘావనుస్వారే త్వపా ఋ రసమ్।
దీర్ఘే రంగే చ తర్జన్యాః ప్రసారః పరికీర్తితః ॥

సుగుణ : దీర్ఘస్వరముపై నుండు అనుస్వారమును లఘు అనుస్వారమందురు. దీనినిలేఖనములో "ఁ" ఈ గుర్తుతో చూపెదరు.

ఉదాహరణ : అపాఁరసమ్॥

హ్రస్వస్వరముపై నుండు అనుస్వారమును 'దీర్ఘ' అనుస్వారమందురు. దీనిని

లేఖనములో ꣳ అను గుర్తుతో చూపెదరు. ఉదా : గణపతి ꣳహవామహే.

అర్ధానుస్వారం (రంగ)నుకూడా ꣳఅను గుర్తుతో చూపెదరు. 'లోకా ꣳకల్పయత్'.

ఇక అనుస్వారములను హస్తముతో చూపునపుడు లఘు అనుస్వారమును బొటనవ్రేలు చూపుడు వ్రేళ్ళను కలిపి ఉంగరం (0) ఆకారంలో ప్రదర్శింతురు.

దీర్ఘ అనుస్వారమును, అర్ధానుస్వారమును చూపుటకు చూపుడు వ్రేలును (తర్జని) తిన్నగ చాచి, మిగిలిన నాలుగు వ్రేళ్ళను ముడిచి ఉంచవలెను.

<u>**అవతారిక**</u> : ఉదాత్తాది స్వర ప్రదర్శనలో ఇంకొక విధానము.

65. తర్జన్యంగుష్ఠయోః స్వర్శ ఉదాత్తం ప్రతిపద్యతే ।
నీచే తు మధ్యమాం కుర్యాచ్ఛేషం నీచతరం క్రమాత్ ॥

<u>**సుగుణ**</u> : ఉదాత్తమును సూచించుటకు బొటనవ్రేలుతో తర్జనీ (చూపుడు వ్రేలు) మూలమును స్పృశించవలెను.

అనుదాత్తమును సూచించుటకు బొటనవ్రేలుతో మధ్యవేలును స్పృశించవలెను.

ఇచట "క్రమాత్" అని చెప్పుటచే, జాత్యాదిచతుర్విధ స్వరములను చిటికెన వ్రేలు పై భాగమునుండి దిగువ వరకు గల పర్వములను క్రమముగ స్పృశించుచు ప్రదర్శించవలెనని భావము.

<u>**అవతారిక**</u> : ఇపుడు కొన్ని విశేష స్వరితములను ప్రదర్శించు విధానమును చెప్పుచున్నారు. (1) విసర్గతోకూడిన స్వరితము.

66. స్వరితం యద్భవేత్ కించిత్ సవకారోష్మకం తతః ।
హ్రస్వం వా యది వా దీర్ఘం నిక్షేప ఉభయోరపిః ॥

<u>**సుగుణ**</u> : విసర్గతో కూడిన వకారము దీర్ఘస్వరితమైనను, హ్రస్వస్వరితమైనను, కనిష్ఠిక తర్జనులను చాచి, (మిగిలిన మూడువ్రేళ్ళను ముడిచి) ప్రదర్శించవలెను.

ఉదాహరణ : "దేవో వ॑ః సవితా" (శు. య. 1-1). ఇచట "వః" అనునది విసర్గతో కూడిన హ్రస్వ స్వరితము. మరియు

అ<u>తి</u> విశ్వా॑ః <u>పరావతః</u> (శు.య.12-84) ఇచట "శ్వాః॑" యందలి వకారము దీర్ఘము. విసర్గతో కూడియున్నది. ఇది దీర్ఘస్వరితమగు, విసర్గతో కూడిన వకారమునకు ఉదాహరణము.

(దీర్ఘాక్షరముపైనున్న స్వరితము దీర్ఘ స్వరితము. హ్రస్వాక్షరముపై నున్న స్వరితము హ్రస్వస్వరితము)

2. ఇపుడు పరమందు అనుదాత్తమును కలిగియున్న, విసర్గసహిత స్వరితమును చూపు విధానమును చెప్పుచున్నారు.

67. స్వరితే యత్ర విక్షిప్తే సంయోగే వాపి దృశ్యతే।
ద్విమాత్రికే క్షిపేదేకాం మాత్రికేతూభయం క్షిపేత్॥

సుగుణ : విసర్గతో కూడిన దీర్ఘ స్వరితముకంటే పరమందు శుద్ధాక్షరము,లేక సంయుక్తాక్షరమైనను, అనుదాత్తముగ ఉన్నచో, పూర్వమందున్న స్వరితమును, కుడిచేతి చిటికెన వ్రేలును మాత్రము చాచి (మిగిలిన నాలుగు వ్రేళ్ళను ముడిచి) చూపవలెను.
ఉదా : వసో॑ః పవిత్రమసి (శు.య. 1-2)

ఇచట సోఃపైనున్న స్వరితము విసర్గతో కూడియున్న దీర్ఘస్వరితము. దీని తర్వాత "ప" అనుదాత్తమున్నది. కనుక ఈ స్వరితమును చిటికెన వ్రేలును చాచి (మిగిలిన వానిని ముడిచి) చూపవలెను.

3. విసర్గతో కూడిన హ్రస్వ స్వరితముకంటే పరమందు అనుదాత్తమున్నచో, అట్టి స్వరితమును, కనిష్టిక తర్జనీ వ్రేళ్ళు రెండింటిని మాత్రమే చాచి చూపవలెను.

ఉదాహరణ : తన్మే మన॑ః శివసంకల్ప............. (శు. య. 34-1)

ఇచట "న" పైనున్న స్వరితము విసర్గతో కూడిన హ్రస్వము. దీనికంటే పరమందు శి అను దాత్తమున్నది.

కనుక ఇట్టి హ్రస్వస్వరితమును చిటికెన వ్రేలు చూపుడు వ్రేలు రెండింటిని చాచి చూపుచు ప్రదర్శించవలెను.

అవతారిక : వకారముతో కూడిన జాత్యస్వరితమును ప్రదర్శించువిధానమును చెప్పుచున్నారు.

68. జాత్యే చ స్వరితే చైవ వకారో యత్ర దృశ్యతే ।
కర్తవ్యస్తూభయోః క్షేపో వాయవ్యా ఇతి దర్శనమ్ ॥

సుగుణ : ఏకవపదమందు అనుదాత్తమును పూర్వమందు కలిగి, యకారముతో

కాని, వకారముతో కాని కూడియున్న స్వరితమును జాత్య స్వరితమందురు. కాగ, వకారముతో నున్న జాత్య స్వరితమును ప్రదర్శించుటకు కనిష్ఠిక, తర్జనీలను రెండింటిని చాచి, (మిగిలిన మూడు వ్రేళ్ళను ముడిచి) చూపవలెను.

ఉదా: వాయవ్యా[1] (శు.య.24-19) ఇచట "వ్యా"అనుదాత్తమును (య) పూర్వమందు కలిగిన, స్వరిత వర్ణము.

గమనిక : అనుదాత్తమును పూర్వమందు కలిగిన జాత్యస్వరిత వర్ణము (అక్షరము) వకారముతో లేనిచో, ఈ సూత్రము వర్తించదు. ఉదాహరణకు సదస్యైః[1] ఇచట "స్యైః" స్వరితాక్షరము. కాని ఇందులో వకారము లేదు. కనుక ఇచట ఈ సూత్రము వర్తించదు.

69. శృంగవద్బాల వత్సస్య కుమారీ కుచ యుగ్మవత్ ।
ఉభక్షేపః స్వరో యత్ర సవిసర్గ ఉదాహృతః ॥

సుగుణ : విసర్గతో కూడిన స్వరితమునుకూడ తర్జనీ కనిష్ఠికలను రెండింటిని చాచి, (మిగిలిన మూడు వ్రేళ్ళను ముడిచి) చూపుచు ప్రదర్శించవలెను.

ఉదాహరణ : సమిధ[1]ః (శు. య. 31-14) ఇచట 'ధః' అను అక్షరము విసర్గతో కూడిన స్వరితమును కలిగియున్నది.

(ఆరెండు వ్రేళ్ళు చూచుటకు ఆవు పెయ్యకు వస్తున్న కొమ్ముల వలె చిన్నవిగ, సూదిగ యుండును. అట్లే కుమారీస్తనయుగ్మం వలెనుండును. ఈ ఉపమ అహ్లాదము కల్గించుటకు చెప్పినదే కాని, సూత్రార్థముతో సంబంధము లేదు)

70. విసర్గాన్తః స్వరో హ్రస్వః స్వరితో యత్ర దృశ్యతే ।
దీర్ఘస్తు సవకారశ్చ తత్రోభక్షేప ఉచ్యతే ॥

సుగుణ : విసర్గాన్తమగు హ్రస్వస్వరితమును, అట్లే విసర్గాంతమగుచు వకారముతో కూడిన దీర్ఘ స్వరితమును కూడ పైవిధముగనె చూపవలెను. అనగ కనిష్ఠికా తర్జనీలను బయటకు చాచి (మిగిలిన మూడువ్రేళ్ళను ముడిచి) చూపుచు ప్రదర్శించవలెను.

అవతారిక : ఇకనిపుడు ఉదాత్తాదిస్వరములతో కూడి యుండు విసర్గల గురించి చెప్పుచున్నారు.

71. త్రివిధా తు భవేదూష్మా ప్రచితా బలకా తరా ।
స్వరితే ప్రచితాం విద్యాన్నిపాతే బలకాం విదుః ॥

72. ఉత్థానే తు తథా తారా మేతాభి స్త్రిభిరూష్మభిః ।
మాత్రామాదౌ విదిత్వా తు తతః క్షేపం ప్రయోజయేత్ ॥

సుగుణ : స్వరము ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము అని మూడు విధములు కద. అటులనె స్వరము కంటె పరమగు ఊష్మ (విసర్గకు) కూడ మూడు పేర్లతో పిలవబడుచున్నది.

స్వరితము కంటె పరమమందున్న ఊష్మను "ప్రచిత" అనియు అనుదాత్తము కంటే పరమందున్న ఊష్మను"బలకా" అనియు, ఉదాత్తము కంటే పరమందున్న విసర్గను "తరా" అనియు అందురు. కనుక హస్తచాలనము లేక అంగుళీ ప్రదర్శన ద్వారా ఈ స్వర ప్రదర్శనము చేయునపుడు, ఆయా దీర్ఘత్వ, హ్రస్వత్వములను గుర్తించి, తదనుగుణముగ అంగుళి ప్రదర్శన చేయవలెను. హస్తచాలనము చేయవలెను. ("తారా" అని పాఠాన్తరము)

73. అక్షరం భజతే కాచిత్ కాచిత్ ద్విత్వే ప్రతిష్ఠితా
సమానజాతితా కాచిత్ కాచి దూష్మప్రదాయినీ

సుగుణ : ఈ ఊష్మ (విసర్గ) మంత్రములలో కొన్నిచోట్ల అ) మరియొక అక్షరముగ మారును ఆ) మరికొన్నిచోట్ల ద్విరూపమత్వమును (జిహ్వామూలీయము, లేక ఉపధ్మానీయము) ఇ) సమానజాతీయతను పొందును ఈ) కొన్నిచోట్ల ఊష్మగనే మిగిలియుండును.

అ) ఊష్మ మరియొక అక్షరముగ మారుటకుదాహరణలు : 1) కుక్కుటః అసికుక్కుటోసి (అష్టాధ్యాయి 6-1-113). 2) దేవః వః - దేవో వః (అష్టాధ్యాయి 6-1-114) (ః - ఓ) 3) ప్రజాపతిః ఛందః - ప్రజాపతిశ్ఛన్దః (అ. 8.4.40) (ః - శ) 4) అగ్నేః త్వా - అగ్నేష్ట్వా (అ. 8-3-103) (ః-ష) 5. అగ్నేఃతనూరసి - అగ్నేస్తనూరసి (అ.8-3-34) (ః-స) 6. ప్రాతః అగ్నిః - ప్రాతరగ్నిః (అ 8-3-15) (ః-ర)

ఆ) ద్విరూపత్వము : రామఃకరోతి - రామ≍కరోతి ।

ఇన్ద్రఃపశ్యతి - ఇన్ద్ర≍పశ్యతి

ఇచట విసర్గ జిహ్వామూలీయ, ఉపధ్మానీయములుగ మారినది.

ధ్రువాః అస్మిన్ - ధ్రువా అస్మిన్.

ఇచట విసర్గ లోపించి వివృత్తి నొందెను.

ఇ. <u>సమాన జాతీయత్వము :</u>

రామః - ఇచట విసర్గ అకారాన్తముగ పలుకబడెను.

హరిః - ఇచట విసర్గ ఇకారాన్తముగ పలుకబడెను.

విష్ణుః - ఇచట విసర్గ ఉకారాన్తముగ పలుకబడెను.

పైన వివరించినట్లు, విసర్గ ఉచ్చారణలో పూర్వస్వర భావమును - సమాన జాతీయతను - పొందెను.

ఈ) ఇతర స్థలములలో విసర్గ విసర్గగనె యుండును.

<u>అవతారిక :</u> ఊష్మ (విసర్గ) స్వరూపమును వివరించుచున్నారు.

సాధారణముగ విసర్గ (ః) అనగానే 'హ' కారము వలె పలుకుట అని అనుకుంటారు. కాని నిజమునకట్లు కాదు. ఇది "హ, హ్" లకు మధ్యస్థాయిలో స్వల్ప శబ్దముతో వినవచ్చెడి వాయుధ్వని విశేషము. 'హ' అని పలుకునపుడు వచ్చు ధ్వని విసర్గోచ్చారణలో రారాదు. అట్లని ధ్వనిలేదని కాదు. ఈ విషయములనే ఇపుడు వివరించుచున్నారు.

74. యథా బాలస్య సర్పస్య నిఃశ్వాసో లఘుచేతసః ।
ఏవమూష్మా ప్రయోక్తవ్యా హకార పరివర్జితా ॥

<u>సుగుణ</u> : బాలసర్పము (పాము పిల్ల) బుసకొట్టగా అల్పధ్వనితో వచ్చు నిశ్వాసమువలె ఊష్మ (విసర్గ) వర్ణమును పలుకవలెను. అంతియెకాని హకారమును పలికినట్లు ధ్వనితో ఉచ్చరించరాదు.

75. వివృత్తి ప్రత్యయామూష్మాం ప్రవదన్తి మనీషిణః ।
తామేవ ప్రతిషేధన్తి ఆ ఈ ఊ ఏ నిదర్శనమ్ ॥

<u>సుగుణ</u> : బాలసర్పనిశ్వాసమువలె వినిపించదగు విసర్గకు లోపవిధిని శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు.

పదాన్త విసర్గకంటె పరమందు ఆ, ఈ, ఊ, ఏ అనెడి (దీర్ఘాక్షరములు) అక్షరములలో ఏదియున్నను, ఆ విసర్గ (ఊష్మ) లోపించును. (వివృత్తి నొందును.) అనగ అట్లు విసర్గలోపించగ, అచటనున్న పూర్వోత్తర వర్ణముల (అచ్చుల) మధ్యసంధికార్యము జరుగదు. అచట సంధినిషేధము (వర్ణముల మధ్య సంధి జరుగుటకవకాశమున్నను, సంధిజరుగకుండుటనె వివృత్తియందురు).

ఉదాహరణలు : యః ఆత్మదా - య ఆత్మదా

యః ఈశే - య ఈశే

కయాత్వన్నః ఊత్యా - కయాత్వన్న ఊత్యా

పురుషఃఏవేద - పురుష ఏవేద మొదలైనవి

అవతారిక : ఇకనిపుడు స్వరిత భేదములను వివరించుచున్నారు.

స్వరితము ఏర్పడిన సందర్భమును బట్టి ఆ స్వరితమునకు ఒక్కొక్క ప్రత్యేకమగు పేరు పెట్టిరి. ఈ విధముగ స్వరితము "ఎనిమిది" (అష్ట) విధములు. వానిని వివరించుచున్నారు.

76. అష్టౌ స్వరాన్ప్రవక్ష్యామి తేషామేవ తు లక్షణమ్ ।
జాత్యోఽభినిహితః క్షైప్రః ప్రశ్లిష్టశ్చ తథాఽపరః ॥

77. తైరో వ్యంజన సంజ్ఞశ్చ తథా తైరోవిరామకః ।
పదవృత్తో భవేత్ తద్వత్ తాథాభావ్య ఇతి స్వరాః ॥

సుగుణ : స్వరితము (స్వరము) ఎనిమిది విధములు. అవి 1) జాత్యము 2) అభినిహితము 3) క్షైప్రము 4) ప్రశ్లిష్టము 5) తైరోవ్యంజనము 6) తైరో విరామము 7) పాదవృత్తము 8) తాథాభావ్యము

ఇకనిపుడు వీని లక్షణములను చెప్పుచున్నారు.

78. ఏకపదే నీచపూర్వః సయవో జాత్య ఇష్యతే ।
అపూర్వోఽపి పరస్తద్వత్ ధా న్యం సుప్వాఁ స్వ'రిత్యపి ॥

సుగుణ : జాత్యస్వరితము : ఏకపదమందు (సమాన పదమందు) అనుదాత్తమును పూర్వమందు కలిగి, వకారముతోకాని యకారముతో గాని కూడియున్న స్వరితమును

'జాత్య' స్వరితమందురు. పూర్వమందు ఎట్టి స్వరము లేకున్నను పాదాదియందలి స్వరితము 'జాత్య' స్వరితమనియె తెలియవలెను.

ఉదాహరణ : ధా న్యం సుప్వాw ఇచట వకారముతో కూడిన "ప్వా" పైయున్న స్వరితము జాత్యస్వరితము. అట్లే "స్వః" అనునది పూర్వమందు ఎట్టి స్వరములేని స్వరితము. కనుక ఇదియును జాత్యస్వరితమనబడును.

కొన్ని శాఖలలో లేఖనమున జాత్యస్వరితమును గుర్తించుటకు మీదన నిలువుగీత (1) పెట్టకుండ, ఆ వర్ణము క్రిందభాగమున "W", "L", గుర్తులతో చూపుదురు. యకారముతో కూడిన జాత్యమునకు వారు "L" గుర్తును, వకారముతో కూడిన జాత్యమునకు "W" గుర్తునుంచెదరు. ఇవిలేనిచోట అనగ యకార, వకారములతో కూడియుండని జాత్యమును నిలువుగీతతోనే చూపెదరు. కొన్ని శాఖలవారు ఏ స్వరితమునైనను నిలువుగీత (1)తోనే చూపెదరు.

79. ఏ ఓ - అభ్యాముదాత్తాభ్యామకారో నిహితశ్చ యః ।
స చ యత్ర ప్రలుప్యేత తం చాభినిహితం విదుః ॥

సుగుణ : 2. **అభినిహితము.** ఇది రెండు పదముల కలయికలో (అనగ సంధికార్యములో) ఏర్పడును.

పూర్వపదాన్తమందు ఉదాత్తమగు ఏకారముగాని, ఓకారముగాని ఉండి, ఉత్తరపదాదియందు అనుదాత్తమగు "హ్రస్వ" అకారమున్నచో, అపుడా ఏ కార/ఓ కారములతో అకారమునకు పూర్వరూపసంధి ఏర్పడగా ఉదాత్తానుదాత్తముల స్థానమున స్వరితమేర్పడును. అట్టి స్వరితమును "అభినిహిత" స్వరితమందురు.

ఉదాహరణలు :

తే అప్సరసాం' - తే$_L$ ఽప్సరసాం (శు.య. 24-37)

వేదో అసి - వేదో$_L$ ఽసి (శు.య. 2-21)

అభినిహిత స్వరితమును, "L" గుర్తుతో చూపుదురు.

80. ఇ ఉ వర్ణౌ యదోదాత్తావాపద్యేతే యవౌ క్వచిత్ ।
అనుదాత్తే పరే నిత్యం విద్యాత్ క్షైప్రస్య లక్షణమ్ ॥

సుగుణ : 3. క్షైప్రస్వరితము

పూర్వపదాన్తమందు ఉదాత్తమగు ఇకారముగాని, ఉకారముగాని యుండి, ఉత్తరపదాది యందున్న అనుదాత్తమగు, అకారము (హ్రస్వము / దీర్ఘము)తో సంధి జరుగగ (అనగ యణాదేశ సంధికాగ), వచ్చెడి యకార/వకారముపై ఉదాత్తానుదాత్తముల స్థానమున స్వరితము వచ్చును. అట్టి స్వరితమును క్షైప్రస్వరితమందురు.

ఉదాహరణలు : త్రి + అమ్బకమ్ - త్ర్యమ్బకమ్ ॥ (శు.య. 3-60)

ద్రు + అన్నః - ద్ర్వన్నః (శు.య. 11-70)

ఇచట ఉదాత్తానుదాత్తములు కలసి స్వరితముగ మారెను.

81. ఇకారో యత్ర దృశ్యేత ఇకారేణైవ సంయుతః ।
ఉదాత్తశ్చానుదాత్తేన ప్రశ్లిష్టో భవతి స్వరః ॥

సుగుణ : 4. ప్రశ్లిష్ట స్వరితము

ఉదాత్త - అనుదాత్త ఇకారములకు సవర్ణదీర్ఘ సంధి ఫలితముగ ఏర్పడు స్వరితమును ప్రశ్లిష్టస్వరితమందురు.

ఉదాహరణలు :

అభి ఇన్ధతామ్ - అభీన్ధతామ్ ॥

ఇచట భీ పైనున్న స్వరితమును ప్రశ్లిష్టమందురు.

82. ఉదాత్తపూర్వః స్వరితో వఞ్జనేన యుతో యది ।
ఏష సర్వో బహుస్వారః తైరో వ్యంజన ఉచ్యతే ॥

సుగుణ : 5. తైరోవ్యంజన స్వరితము

పదపాఠమున స్వరితముగ నుండి, సంహితాపాఠమున అనుదాత్తముగ మారిన స్వరితమును గూర్చి చెప్పుచున్నారు.

ఏక పదమున పూర్వమందు ఉదాత్తమును గలిగియున్న స్వరిత వర్ణము సంహితాపాఠమున పరమందు ఉదాత్తమును కలిగియున్నచో, ఆ స్వరితము సంహితాపాఠమున అనుదాత్తముగ మారును. అట్లు అనుదాత్తముగ మారిన

స్వరితమును తైరోవ్యంజన స్వరితమందురు.

ఇడే । రన్తే । హవ్యే' - - (పదపాఠం) (శు.య. 8-43)

సంహితలో "డే" అనుదాత్తమగుచున్నది. ఇడే రన్తే....

83. అవగ్రహాత్ పరో యస్తు స్వరితః స్యాదనన్తరః ।
తైరో విరామం తం విద్యాదుదాత్తో యద్యవగ్రహః

సుగుణ : 6. తైరోవిరామ స్వరితము

సమాన పదమును అవగ్రహతో చూపునపుడు పూర్వపదాన్తమున ఉదాత్తము, ఉత్తరపదాదియందు స్వరితమున్నచో అట్టి స్వరితమును తైరో విరామ స్వరితమందురు.

ఉదాహరణ : గోప'తౌ. ఇది సమాసపదము. పదపాఠమున దీనిని అవగ్రహతో చూపగ గో - పతౌ॥ అనియుండును. కాగ ఇచట పూర్వపదము గో ఉదాత్తము. ఉత్తరపదాదియగు "ప" స్వరితము. ఇట్టి స్వరితమును తైరోవిరామ స్వరితమందురు.

84. స్వరేచ స్వరితే చైవ వివృత్తిర్యత్ర దృశ్యతే ।
పాదవృత్తో భవేత్ స్వారః శ్విత్ర ఆదిత్య దర్శనమ్ ॥

సుగుణ : 7. పాదవృత్త స్వరితము.

వివృత్తియందు ద్వితీయపదాదియందు స్వరితమున్నచో, దానిని పాదవృత్త స్వరితమందురు.

(వివృత్తి గురించి 75వ శ్లోకమును చూడుము).

ఉదాహరణ : శ్విత్రః ఆ'దిత్య అని ఉండును. ఇచట వివృత్తి చేయగ శ్విత్ర ఆ'దిత్య, అనియుండును. అపుడు కూడ "ఆ" స్వరితముగనె యున్నది. కనుక "ఆ"పైనున్న స్వరితము పాదవృత్తస్వరిత మనబడును.

85. ఉదాత్తాక్షరయోర్మధ్యే భవేన్నీచస్త్వవగ్రహః ।
తథాభావ్యే భవేత్స్వారః తనూనప్త్రే నిదర్శనమ్ ॥

సుగుణ : 8: త(తా)థాభావ్య స్వరితము

సమానపదమును అవగ్రహతో చూపునపుడు, పూర్వ పదాన్తమున స్వరితముండి, దానికి పూర్వమందును, పరమందును (ద్వితీయపదాదియందు)

ఉదాత్తములున్నచో, ఆస్వరితము సమాసమున అనుదాత్తముగ మారును. ఆవిధముగ అనుదాత్తముగ మారెడి "స్వరితము" తాథాభావ్యస్వరితమనబడును.

ఉదాహరణ : తనూనప్త్రే - ఇది సమాసపదము. దీనిని పదపాఠమున అవగ్రహతో తనూ[1]-నప్త్రే[1] అని చూపుదురు. ఇపుడు 'నూ' స్వరితము "త","న" ఇవి ఉదాత్తములు. ఇది పదపాఠము నుంచి సంహితలోనికి మారునపుడు "నూ" అనుదాత్తముగ మారినది.

కనుక పదపాఠమందు "నూ" పైనున్న స్వరితమును తాథాభావ్య స్వరితమందురు.

అవతారిక : శుక్లయజుర్వేద శాఖలలోనొకటియగు "కాణ్వశాఖ" యందు మాత్రమే స్వరితములు ఎనిమిదియని అంగీకరింతురు. ఈవేదములోని ముఖ్యమగు ఇంకొక శాఖ (మాధ్యందినశాఖ) వారు ఈతాథాభావ్యమును అంగీకరించరు. వారి మతముననుసరించి స్వరితములు ఏడు మాత్రమే యున్నవి. ఇపుడీ విషయమునె చెప్పుచున్నారు.

86. మాధ్యన్దిన విరోధీస్యాత్ తథాభావ్యస్తు యః స్వరః ।
స్వరౌ చైవాత్ర దృశ్యేతే భిన్నోదాత్తానుదాత్తకౌ ॥

సుగుణ : త(తా)థా భావ్యమనెడు ఈ స్వరితము మాధ్యందిన శాఖయందు లేదు. ఆ శాఖీయులు దీనినంగీకరించరు. ఏలననగా, వారి మతమున "తనూ" నప్త్రే అనుపదమున "నూ" అనునది సంహితయందు, పదపాఠమునందును అనుదాత్తమె. "తనూ" అనుచోట ఉదాత్తానుదాత్తములు స్పష్టముగ సహజముగనుండగ, అచటనున్న అనుదాత్తమును పదపాఠములో స్వరితముగ చెప్పుకొని, మరల ఆ స్వరితమును సంహితలో అనుదాత్తముగ మార్చుకొని, ఆస్వరితమునకు ఒక ప్రత్యేకమైన పేరును కల్పించుకొని, దానికి మరల లక్షణము చెప్పుట - ఇవన్నియు వ్యర్థములు - అని మాధ్యందిన శాఖీయులు అభిప్రాయపడిరి. కనుక వీరి మతమున స్వరితములు ఏడు మాత్రమే. ఎనిమిదవదియగు తాథాభావ్యము లేదు.

87. ఉదాత్తాన్నిహితః స్వారః స్వరితాత్ ప్రచయో భవేత్ ।
ఉదాత్తాత్స్వరితాత్ పూర్వో నాన్యమాపద్యతే స్వరమ్ ॥

సుగుణ : ఉదాత్తముకంటె పరమగు అనుదాత్తము స్వరితమగును.

ఉదా : హి। స్మ॥ ఇది సంహితలో హిష్మ॑ అనియగును. (శు.య.2-44).

స్వరితము తర్వాత ఒకటి కన్న ఎక్కువ అనుదాత్తములున్నచో, వానిని 'ప్రచయము'లని అందురు. వీనినె ఉదాత్తమయములు, ఏకశ్రుతి అని కూడా అందురు. కాగ ప్రచయము, ఉదాత్తమయము, ఏకశ్రుతి ఇవన్నియు పర్యాయపదములు.

స్వరితము కంటె పరమందున్న అనేక ప్రచయములలో (అనుదాత్తములు) చివరనున్న దాని తర్వాత ఉదాత్తముగాని, స్వరితముగాని ఉన్నచో, ఆ ప్రచయమును ప్రచయమనరాదు. దానిని అనుదాత్తముగ గుర్తించవలెను. ఉచ్చారణయందు అది అనుదాత్తముగనె పలుకబడును.

ఉదాహరణ : వ్యాజే॑ వాజేవత వాజనో నః ధనేషు (శు.య 9-18). పై మంత్రములో "వాజేవత వాజినోవః" అనునవి అన్నియు అనుదాత్తములే. ఇవన్నియు "జే" స్వరితముకంటే పరమందున్నవి. కనుక ఇవన్నియు ప్రచయములె.

కాని వీనిలో చివరనున్న "వః" మాత్రము ప్రచయము కాదు. దీని తర్వాత ఉదాత్తము "ధ" ఉన్నది. కనుక ఇది అనుదాత్తమెయగును. అందులకె అనుదాత్త చిహ్నముతో చూపబడినది. మిగిలిన ప్రచయములకట్టి గుర్తింపు చిహ్నము ఉండదు.

ఇట్లే ఇంకొక ఉదాహరణ.

రథౌ॑ జాశ్చసేనానీ గ్రామ ణ్యౌ॑ ॥ (శు.య. 15-15)

"థౌ" స్వరితము. దీనికంటె పరమందున్న "జాశ్చసేనానీ గ్రామ' ఇవన్నియు అనుదాత్తములె. కాని చివరనున్న ణ్యౌ స్వరితము. కనుక దానికంటె పూర్వమందున్న "మ" ఒక్కటి మాత్రమే అనుదాత్తము. మిగిలినవన్నియు ప్రచయములె. కనుకనె సంహితా లేఖనములో "రథౌ॑ జాశ్చసేనానీ గ్రామణ్యౌ॑ అని ఉండును.

'మ'ను ఉదాత్తమయ (ప్రచయము) స్వరములతో పలుకరాదు. దానికి అనుదాత్తముగనె స్వరము చెప్పవలెను.

88. పదకాలే యః స్వరితః సంహితాయాం తథైవ చ ।
స్వరితశ్చేద్భవేత్పశ్చాత్ స ఏవ నిహితః స్వరః ॥

సుగుణ : పదపాఠమందు స్వరితముగనున్న అక్షరము సంహితాపాఠమందు కూడ స్వరితముగనె ఉండును. కాని సంహితాపాఠమున ఈ స్వరితము ప్రక్కన మరియొక స్వరితము ఉన్నచో, ఈపూర్వస్వరితము అనుదాత్తముగ మారును. ఇట్టి అనుదాత్తమును నిహితమందురు.

ఉదాహరణ : స్వాహా। స్వర్ణాకః। ఇది పదపాఠము. ఇవుడిది సంహితాపాఠమున స్వాహాస్వర్ణాకః (శు.య. 18-50) అనియగును. ఇచట "హా" పైనున్న అనుదాత్తమును 'నిహిత' మందురు.

89. ఉదాత్తాన్నిహితః స్వార్యః స్వారోదాత్తే న తత్పరౌ ।
స్వరోయశ్చ తథా భూతేర జ్ఞేయః సప్రచయస్సదా ॥

సుగుణ : ఉదాత్తము కంటె పరమందు అనుదాత్తమున్నచో అది స్వరితముగమారిపోవును. ఈ స్వరితముతర్వాత అనుదాత్తములున్నచో అవి ప్రచయములనబడును. వానినన్నిటిని ఉదాత్తమయ స్వరముతో (ఏకశ్రుతి - ఒకే స్వరముతో) పలుకవలెను.

మరియు ఈ స్వరితము తర్వాత ఉదాత్తముగాని వేరొక స్వరితముగాని ఉండరాదు. అట్లు ఉదాత్తముగాని వేరొక స్వరితముగానియున్నచో, ఈ స్వరితము మరల అనుదాత్తముగ మారిపోవును. అట్టి అనుదాత్తమును 'నిహిత' మందురు.

90. ఉచ్చానుదాత్తయోర్యోగే స్వరితః స్వర ఉచ్యతే ।
ఐక్యం తత్ప్రచయః ప్రోక్తః సన్ధిరేష మిథోద్భుతః ॥

సుగుణ : స్వరితమును నిర్వచించుచు, పాణినిచే తన అష్టాధ్యాయిలో 'సమాహారః స్వరితః' (పా 1-2-31) అనియు శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్య (కాత్యాయన ప్రాతిశాఖ్య) యందు ఉభయవాన్ స్వరితః (శు.య.ప్రా 1-110) అనియు నిర్వచింపబడినది.

ఉదాత్తానుదాత్త స్వరముల మేళవింపులో ఒక నూతన విశిష్ట స్వరితమను ధ్వని ఉత్పన్నమగుచున్నది. దానినే "ప్రచయ" స్వరమందురు. నిజమునకీ స్వరము చాల అద్భుతమైనది.

**91. మాత్రికం వా ద్విమాత్రం వా స్వరితం యదిహాక్షరమ్ ।
తస్యాదితోఽ ర్ధమాత్రా వై శేషం చ పరతో భవేత్ ॥**

<u>సుగుణ</u> : ఇపుడు స్వరితమందలి అవయవ విశ్లేషణమును చెప్పుచున్నారు.

హ్రస్వాక్షరముపైనుండు స్వరితమందు (హ్రస్వస్వరితమందు) పూర్వార్ధము (అర్ధమాత్ర) ఉదాత్తము. మిగిలిన సగభాగము అనుదాత్తమగును.

దీర్ఘాక్షరముపైనుండు స్వరితమున (దీర్ఘస్వరితమున) పూర్వార్ధము (ఏకమాత్రాకాలికము) ఉదాత్తమనియు, ఉత్తరార్ధము అనుదాత్తమని కొందరి మతము. కాని యాజ్ఞవల్క్యులవారు మాత్రము దీర్ఘస్వరమందు కూడా పూర్వమందుండు అర్ధమాత్రాకాలికమే ఉదాత్తము. మిగిలిన సార్ధమాత్రికము (1 1/2 మాత్రాకాలము) అనుదాత్తమని చెప్పుచున్నారు. కాగా

దీర్ఘస్వరితమైనను, హ్రస్వస్వరితమైనను మొదటి అర్ధమాత్రికమే ఉదాత్తము. మిగిలినదంతయు అనుదాత్తమే. "**తస్యాదిత ఉదాత్తమర్ధ హ్రస్వమ్**" (పా 1-2-32) అని పాణినీయము.

**92. ఉచ్చస్థానే గతే హస్తే స్వరిత నోపలభ్యతే ।
అధస్తస్తు యదా గచ్ఛేత్స్వరితం న తదా భవేత్ ॥**

<u>సుగుణ</u> : పూర్వశ్లోకమున స్వరిత స్వరూపము గురించి చెప్పిరి. కనుక స్వరితమును హస్తముతో ప్రదర్శించునపుడు, ఉదాత్తభాగమును సూచించుటకు హస్తమును భ్రూప్రాంతమునకు తీసికొనిపోయి, మరల అనుదాత్తభాగమును సూచించుటకు హస్తమును హృదయస్థానమునకు తీసుకొని వచ్చినచో, అది స్వరిత ప్రదర్శనముకానేరదు. స్వరితము ఉదాత్తానుదాత్తములకంటే భిన్నమైనది. విశిష్టధ్వని కలది. కనుక స్వరితస్వరమును ప్రదర్శించుటకు నాసికాగ్రమునె చూపవలెను. ఈ విషయమును ఇదివరలో చెప్పినను, ఇపుడు మందబుద్ధులను, లేదా విపరీత బుద్ధికలవారిని, స్వరిత విషయమున ఈ శ్లోకముతో హెచ్చరించిరి.

అంగిరస బార్హస్పత్య భారద్వాజత్ర్యార్షేయ ప్రవరాన్విత భారద్వాజస గోత్రుడు, తైత్తిరీయ శాఖాధ్యాయి, ఆపస్తంబసూత్రుడు, వేదులోపనా మక కృష్ణావధాని పౌత్రుడు, కామేశ్వరీ కామేశ్వరుల పుత్రుడునగు సుబ్రహ్మణ్యము "యాజ్ఞవల్క్యశిక్ష"కు చేసిన "సుగుణ" నామకాంధ్ర వివరణమున పూర్వార్ధము సమాప్తము.

★★★

యాజ్ఞవల్క్య శిక్ష

ఉత్తరార్థము   వర్ణప్రకరణము

ప్రస్తావన : యాజ్ఞవల్క్యశిక్షయందలి పూర్వార్ధములో వేదమందలి ఉదాత్తాది స్వరములు - వానికి సంబంధించిన దేవతాది వివరములు; స్వర ప్రదర్శన విధానములు మొదలగునవి వివరింపబడెను. ఇపుడీ ఉత్తరార్ధమందు వేదమందలి అక్షర సమామ్నాయము - సంధికార్యములు - విసర్గకు కలుగు ఎనిమిది మార్పులు పదాధికారము - ప్రకీర్ణవిషయములు - అధ్యేతృధర్మములు మొదలగునవి వివరింపబడును. ముందుగ వర్ణమాలను (అక్షర సమామ్నాయము) చెప్పచున్నారు.

అ॥ స్వరాః । స్పర్శాన్తస్థోష్మాణః । కణ్ఠ్యజిహ్వామూలీయ, తాలవ్య, మూర్ధన్య దన్త్యోష్ఠ్య యమానుస్వార విసర్జనీయోప ధ్మానీయ నాసిక్యానునాసిక్యరఙ్గాః ॥

<u>సగుణ వివరణము</u> : వైదికమందలి అక్షరములను వివరించుచున్నారు.

1. స్వరములు - అనగ అచ్చులు. అవి. అ, ఇ, ఉ, ఋ, ఌ ఇవి హ్రస్వములు.

ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ - ఇవి దీర్ఘములు.

ఆ3, ఈ3, ఊ3, ౠ3, ౡ3, ఏ3, ఐ3, ఓ3, ఔ3 ఇవి ప్లుతములు.

2. స్పర్శములు :   కవర్గ - క ఖ గ ఘ ఙ

చవర్గ - చ ఛ జ ఝ ఞ

టవర్గ - ట ఠ డ ఢ ణ

తవర్గ - త థ ద ధ న

పవర్గ - ప ఫ బ భ మ

ఈ మొత్తం 25 వర్ణములు స్పర్శలు. పంచవర్గలు.

3. అన్తస్థలు : య, వ, ర, ల - ఇవి నాలుగు అక్షరములు.

4. ఊష్మలు : శ, ష, స, హ - ఇవి నాలుగు అక్షరములు.

ఈవిధముగ అక్షర సమ్నాయమును చెప్పి

ఇకనిపుడు వర్ణోత్పత్తి స్థానముల గురించి చెప్పుచున్నారు.

కణ్ఠ్యములు - అకుహ విసర్జనీయానాం కంఠః అని పాణిని. అనగ అకారము, క వర్గ, హకారము, విసర్గ - ఇవి కంఠమును స్థానముగ కల్గినవి.

జిహ్వామూలీయము - అనగ జిహ్వామూలమును స్థానముగ కల్గినది ≍క వర్ణము జిహ్వామూలీయస్య జిహ్వామూలమ్ అని పాణిని.

తాలవ్యములు : ఇచుయశానాం తాలు - అని పాణిని. అనగ ఇకారము, చవర్గ, యకారము, శకారము - ఇవి తాలువును స్థానముగ కలవి.

మూర్ధన్యములు : "ఋటురషాణాం మూర్ధా" అని పాణిని

అనగ ఋకారము, టవర్గ, రేఫ, షకారము,

ఇవి మూర్ధను స్థానముగ కలవి.

దన్త్యములు - "ఌతు లసానాందన్తాః" అని పాణిని. అనగ ఌకారము, తవర్గ, లకారము, సకారము - వీని స్థానము దన్తములు. కనుక వీనిని దన్త్యము లనిరి.

ఓష్ఠ్యములు : "ఉపూపధ్మానీయానామోష్ఠౌ" అని పాణిని. అనగ ఉకారము, పవర్గ, మరియు ఉపధ్మానీయము "≍ప" - ఇవి ఓష్ఠములను స్థానముగా కలవి.

ఇకనిపుడు అక్షరమాలయందు చేరనివి, ఐనను ఉచ్చారణ వ్యవహారములో నున్నట్టి మరికొన్ని అక్షరముల గురించి చెప్పుచున్నారు. అవి యమవర్ణములు - అనుస్వారము (ం). విసర్గ (ః), ఉపద్మానీయము (≍ప ≍ఫ), నాసిక్యములు అనగ నాసిక నుంచి వచ్చుచు, అక్షరములనాశ్రయించి వినిపించెడి విశేష ధ్వని గల అక్షరములు.

అనునాసిక్యము : నాసిక్యమునననుసరించి వచ్చెడి నాసికాధ్వని. ఁ, ꣳ దానికి ఇవి గుర్తులు.

రంగవర్ణము : ముక్కుతో పలుకుబడెడి పదాన్తమందలి నకారమును రంగవర్ణమందురు. దీనిని గుర్తించుటకు ఁఅను గుర్తును ఆ అక్షరముపై చూపుదురు.

అ॥ నామాఖ్యాతోపసర్గ నిపాతాశ్చ । కిం వర్ణదైవత లింగాః ॥

<u>సుగుణ</u> : ఇపుడు భాషలోని పదవిభాగము గురించి చెప్పుచున్నారు. అవి

1. నామవాచకములు అనగ ద్రవ్యవాచకమగు పదములు.

'సత్త్వ ప్రధానం నామ' అని యాస్కనిరుక్తము. రామః వృక్షః మొదలగు ద్రవ్యవాచకములు.

2. ఆఖ్యాతములు : అనగ క్రియావాచకపదములు.

"క్రియావాచకమాఖ్యాతం" అని యాస్కనిరుక్తము.

స్తుతించెను - భజించెను -శయనించెను మొదలగునవి.

3. ఉపసర్గలు : నామాఖ్యాతములకు విశేషార్థమున కూర్చు పదములు. ప్ర, పర, సం, నిస్, నిర్, అధి మొదలగునవి.

4. నిపాతలు : మంత్ర/శ్లోక/పద్యపాదములందలి గణపూర్తికై చేర్చబడు కొన్ని అక్షరములు. తు, చ, ఉ, ఇత్యాదులు. ఈ విధముగ భాషయందలి పదసముదాయమును చెప్పి, ఇప్పుడు మరల వర్ణ సంబంధియగు దేవతా, ఋషిగోత్రాదులను చెప్పుచున్నారు.

ఇ॥ తత్ర స్వరాశ్శుక్లా నానా దైవత్యాః । స్పర్శాః కృష్ణాః ॥
అన్తస్థాః కపిలాః । ఊష్మాణోఽరుణాః । యమాః నీలాః ।
అనుస్వార ః పీతః । విసర్జనీయః శ్వేతః । జిహ్వామూలీయో రక్తః ।
ఉపధ్మానీయః పీతః నాస్క్యో హరితః । అతినీలా అనునాస్యాః । శబలో రఙ్గః

<u>సుగుణ</u> : స్వరములు (అచ్చులు) - తెల్లని రంగుగలవి, నానాదైవత్యములు. స్పర్శలు (క,చ,ట,త,ప - వర్గలందలి 25 అక్షరములు) కృష్ణ వర్ణములు. అన్తస్థలు (యవరల అక్షరములు) కపిల వర్ణములు.

ఊష్మలు (శ, ష, స, హ అక్షరములు) అరుణ వర్ణములు (లేత ఎరుపు)

యమవర్ణములు : నీలవర్ణములు - అనుస్వారము - పసుపు రంగు. విసర్గ (ః) - తెలుపు రంగు, జిహ్వామూలీయము - ఎరుపు రంగు. ఉపధ్మానీయము - పీత (పసుపు) వర్ణము. నాసిక్యము - లేత ఆకుపచ్చ (హరిత) రంగుగలది. అనునాసికము - అతినీలవర్ణము. రంగ-బూడిద (శబల) రంగు గలది.

ఈ॥ కంఠ్యా అగ్నేయా అకారాదయః ।
జిహ్వామూలీయా నైఋత్యాః కకారాదయః। తాలవ్యాః సౌమ్యాశ్చకారాదయః
మూర్ధన్యా వాయవ్యాష్టకారాదయ :। దన్త్యా రౌద్రాస్తకారాదయః ।
ఓష్ఠ్యా ఆశ్వినః పకారాదయః । శేషా వైశ్యదేవా యకారాదయః ॥

సుగుణ : అకారాది కంఠ్యవర్ణములు "అగ్ని" దేవతాకములు. కకారాది జిహ్వామూలీయములకు దేవత నిర్ఋతి. చకారాది తాలవ్యములకు దేవత సోముడు(చంద్రుడు). టకారాది మూర్ధన్యములకు దేవత వాయువు. తకారాది దన్త్యములకు దేవత రుద్రుడు. పకారాది ఓష్ఠ్యవర్ణములకు దేవతలు - అశ్వనీ దేవతలు. మిగిలిన యకారాదివర్ణములకు విశ్వేదేవతలు అధిపతులు.

గమనిక : అక్షరములకు ఈ విధమగు దేవతాధిపత్యకల్పనలు ప్రాచీన ఆర్షగ్రంథములలో లేవుట, ఆయా దేవతల విశేష లక్షణము ఈ వర్ణోచ్చారణ ప్రయత్నములలో సూచించుటకే ఈ దేవతా వర్ణకల్పనలు. అని ఒక భావన.

ఈ అక్షరములన్నియు మంత్రపూతములు. మంత్రతుల్యములు. ఏ దేవత యొక్క అనుగ్రహమును కోరుకొందురో, వారా దేవతాకములైన అక్షరములలో ఏదో ఒకదానిని గ్రహించి, మంత్రము వలె అనేక పర్యాయములు జపము చేయుచు, సిద్ధిపొందినచో, ఆయా దేవతానుగ్రహము సిద్ధించును. కనుకనె ఆ దేవతాప్రకల్పనమును ఋషులు చేసిరని మరియొక భావన.

ఛాందోగ్యోపనిషత్తుయందు వర్ణదేవతానిరూపణము కలదు. కాని అది వేరు విధముగనున్నది.

"సర్వేస్వరా ఇంద్రస్యాత్మానః।
సర్వే ఊష్మాణః ప్రజాపతే రాత్మానః ।
సర్వేస్పర్శాః మృత్యోరాత్మానః ॥ (ఛాందోగ్యం 2-22)

ఈవిధంగా అక్షర సమామ్నాయము గురించి, కొంతవరకు ఉపోద్ఘాతముగ (వచనములో) చెప్పి ఇపుడు మిగిలిన శాస్త్రమును చెప్పుచున్నారు.

1. స్వరాస్తు బ్రాహ్మణా జ్ఞేయా వర్గాణాం ప్రథమాశ్చయే ।
ద్వితీయాశ్చ తృతీయాశ్చ చతుర్థాశ్చాపి భూమిపాః ॥

సుగుణ : స్వరములు (అచ్చులు) బ్రాహ్మణజాతీయములు. వర్గల యొక్క ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థాక్షరములు (20 అక్షరములు) క్షత్రియ జాతికి చెందినవి. (క, ఖ, గ, ఘ, చ, ఛ, జ, ఝ, ట, ఠ, డ, ఢ, త, థ, ద, ధ)

2. వర్గాణాం పఞ్చమా వైశ్యా అన్తస్థాశ్చ తథైవ చ ।
ఊష్మాణశ్చ హకారశ్చ శూద్రాఏవ ప్రకీర్తితాః ॥

సుగుణ : వర్గ పంచమాక్షరములు (ఙఞణనమ) మరియు అన్తస్థలు (యరలవ)ఇవి వైశ్య జాతీయకములు. ఊష్మ వర్ణములు (శషసహ) ఇవియు, మిగిలిన వర్ణ రాశియంతయు శూద్రజాతీయకములు.

3. శుక్లవర్ణాని నామాని, అఖ్యాతా రోహితా మతాః ।
కపిలాస్తూపసర్గాశ్చ కృష్ణాశ్చైవ నిపాతకా : ॥

సుగుణ : నామవాచక పదములు శుక్లవర్ణములు (తెల్లనివి). క్రియా వాచకపదములు రోహిత (ఎరుపు) వర్ణములు. ఉపసర్గ పదములు కపిలవర్ణములు. (నలుపు వర్ణములో కొద్దిగ ఎరుపు ఛాయ కల్గినవి).

నిపాతపదములు కృష్ణ (నలుపు) వర్ణములు. ఇచట వర్ణము అనగ రంగు అని అర్థము.

4. భారద్వాజమాఖ్యాతం భార్గవం నామ భాష్యతే ।
వసిష్ఠా ఉపసర్గాశ్చ నిపాతా కాశ్యపా స్మృతా : ॥

సుగుణ : ఆఖ్యాతము - క్రియాపదము భరద్వాజ గోత్రికము. భరద్వాజమ నగమనస్సు. (మనోవై భరద్వాజః - శతపథ 8-1-1-9). క్రియ మానసికముగ తెలియదగినదె కాని పంచేన్ద్రియములతో గ్రహింపబడదు. కనుక అఖ్యాతము భరద్వాజమని చెప్పబడును.

నామవాచకం భార్గవగోత్రికము. భృగు భర్జనే ప్రకాశనే. నామపదముచే సత్త (ద్రవ్యము) చెప్పబడును. దానిని హస్తాదులతో గ్రహించుటకవకాశము గలదు. కనుక ప్రకాశశీలియగు ద్రవ్యవాచకమగు నామపదము భార్గవ గోత్రికము.

ఉపసర్గలు నామవాచకపదములతోను, ఇవి నామవాచకము ప్రక్కనున్నను, క్రియాపదము ప్రక్కనున్నను, అవి వానిని చూచుచుండునెగాని, వానియందు

విశేషార్థకల్పన చేయవు. పశ్యతీతికశ్యపః (కశ్యపః పశ్యకః), కేవలం వీక్షించునట్టి ఇవి కశ్యపగోత్రికములు.

5. **సర్వం తు సౌమ్యమాఖ్యాతం నామ వాయవ్యమిష్యతే ।**
ఆగ్నేయస్తూపసర్గః స్యాన్నిపాతో వారుణః స్మృతః ॥

సుగుణ : అఖ్యాతపదములు (క్రియాపదములు) సోమదేవతాకములు. చంద్రుడు మనస్సుకు సంతోషము కూర్చునట్లు క్రియాపదము వాక్యార్థసమాప్తిని చేకూర్చి పాఠకులకు, శ్రోతలకు ఆనందము కూర్చును. కనుక క్రియా పదములకు చంద్రుడు అధి దేవత.

నామవాచకపదములకు వాయువు అధిదేవత. వాయువు సర్వత్రా వ్యాపించునట్లు, నామవాచకము సర్వక్రియావాచకములతోను, సర్వ విభక్తి లింగ వచనములతో కలసి అనేకముగా వ్యాపించును. కనుక నామపదములకు వాయువు అధిదేవత.

ఉపసర్గలు అగ్నిదేవతాకములు. అగ్ని-తేజస్సు, వెలుగు అత్యధికమగు వెలుతురు నందు వస్తువులు, అంతవరకు కనిపించని విశేషములతో కూడ కనిపించును. అట్లే ఉపసర్గలు నామాఖ్యాతలందు బాహ్యార్థమునెగాక, అంతరార్థము లేదా విశేషార్థములను బయటపెట్టును. హరతి - విహరతి.

కనుక ఉపసర్గలకు జ్యోతిరూపుడగు 'అగ్ని' అధిదేవత. ఇక

నిపాతలకు వరుణుడు అధిపతి. జలములు తమ ప్రవాహములో వస్తువులను దగ్గరకు చేర్చునట్లు, ఈ నిపాతలు కూడా రెండు పదములను దగ్గరకు చేర్చును.

రామఃగచ్ఛతి లక్షణః చ॥ పఠతిచ పశ్యతిచ

కనుక నిపాతలు వరుణదేవతాకములు.

6. **ఆదిత్యో మునిభిః ప్రోక్తః సర్వాక్షరగణస్యచ ।**

సుగుణ : సమస్త అక్షర సమామ్నాయమునకు, చతుర్విధ పదజాతమునకు కూడ ఆదిత్యుడు (సూర్యుడు) అధిదేవతయని మహర్షులు చెప్పుచున్నారు.

సూర్యుడు సమస్త జీవరాశియందు చైతన్యమును కలిగించి కార్యోన్ముఖులుగ ఎట్లు చేయుచుండెనో, అట్లే ఈ వర్ణసమామ్నాయము, పదజాతములు కూడా

మానవునకు జ్ఞానము కలిగించి, చైతన్యవంతులుగా చేయుచున్నవి. కనుక సర్వాక్షర పదగణసముదాయమునకు ఆదిత్యుడే అధిదేవతయని ఋషివాక్యము.

స్వరా విసర్జనీయాశ్చ యామాః పుల్లిఙ్గకాః స్మృతాః ॥

7 **ప్రథమాశ్చ తథాన్తస్థాః స్త్రీ లింగాః పరికీర్తితాః ।**
శేషాక్షరాణి షణ్డాని ప్రాహుర్లింగ వివేచకాః ॥

సుగుణ : ఇపుడు అక్షరముల లింగమును చెప్పుచున్నారు. అకారాది అచ్చులు, విసర్గ, యమ వర్ణములు - ఇవి పుంలింగములు.

వర్గ ప్రథమాక్షరములు, అన్తస్థవర్ణములు స్త్రీలింగములు, మిగిలిన అక్షరములన్నియు - నపుంసకలింగమునకు చెందును. అనగ వర్గలందలి ద్వితీయ, తృతీయ, చతుర్థ పంచమాక్షరములు, అట్లే ఊష్మవర్ణములు (శ, ష, స, హ) అను నాసిక్యములు, రంగ, అనుస్వారము మొదలగు మిగిలిన వర్ణరాశియంతయు నపుసంకమె.

ఈ విధముగ వర్ణముల యొక్కయు, పదజాతచతుష్టయము యొక్కయు దేవతలు, ఋషులు, గోత్రములు లింగములు అన్నింటిని వివరించి ఇకనిపుడు "సంధికార్యము" గురించి సంగ్రహముగ వివరించుచున్నారు.

అథ సంధయః। సన్ధిశ్చతుర్విధో భవతి ।
లోపాగమవికారాః ప్రకృతి భావశ్చ ॥

సుగుణ : ఇకనిపుడు సంధికార్యములను వివరించుచున్నారు. సంధులు నాలుగు విధములు. 1. లోపసంధి 2. అగమ సంధి 3. వికార సంధి 4. ప్రకృతి భావ సంధి.

అ॥ తత్ర లోపో యథా

అయక్ష్మాః మా - అయక్ష్మా మా । (శు.య. 1-1).

శతతేజాః వాయుః - శతతేజా వ్వాయుః। (శు.య 1-24).

తిగ్మతేజాః ద్విషతః - తిగ్మతేజా ద్విషతః (శు.య. 1-24). ఇతి

సుగుణ : ఇపుడు లోపసంధి గురించి చెప్పుచున్నారు. అయక్ష్మాః మా-అయక్ష్మా మా. ఇచట సంధిలో విసర్గ(ః) లోపించినది. శతతేజాఃవ్వాయుః, తిగ్మతేజాః ద్విషతః అనువీటియందును జా తర్వాత నున్న విసర్గలోపించినది. (ఇంకను విస్తృతమగు వివరణ కావలసినచో వ్యాకరణ శాస్త్రము చూడుడు).

అ॥ అగమోయథా

ప్రత్యఙ్ + సోమః - ప్రత్యఙ్+క్+సోమః । (శు.య. 10-31),

ప్రాఙ్ + సోమః - ప్రాఙ్ క్ సోమః (శు.య. 19-3)

అస్మాన్ + సీతే - అస్మాన్త్ + సీతే (శు.య. 18-61)

త్రీన్ సముద్రాన్ - త్రీన్త్ సముద్రాన్ ॥ (శు.య. 13-31)

సుగుణ : ఆగమసంధిః ఆగమమనగ ఒకవర్ణము అధికముగ వచ్చిచేరుట. ఇచ్చిన ఉదాహరణలను పరిశీలించినచో వర్ణాధిక్యము (కకార, తకారములు) స్పష్టముగా గోచరించును.

ఇ ॥ వికారో యథా

అ ఇదమ్ - ఏదమ్ (శు.య. 4-1)

అ ఇమ - ఏమ (శు.య. 33-60), అ ఇష్టయః-

ఏష్టయః (శు.య. 18-81), ప్ర ఇషితః - ప్రేషితః ॥ (శు.య. 21-51) ఇతి.

సుగుణ : వికారమగన మార్పు. ఈసంధిలో రెండక్షరములు కలసి ఒక నూతనాక్షరముగ మారును. ఇదియెవికార సంధి. ఏదమ్, ఏమ, ఏష్టయః, ప్రేషితః ఇవన్నియు గుణసంధిలో వికారము చెందిన రూపములు. ఇంకను విశేష వివరములు వ్యాకరణ శాస్త్రమున చూడనగును. (యణాదేశము, వృద్ధి, ఏచో అయవాయావాదేశము మొదలగునవి ఈ వికారసంధికి ఉదాహరణలుగా చూపవచ్చును.)

ఈ ॥ ప్రకృతిభావో యథా

అశుః శిశా'నః - అ'శుః శిశా'నః (శు.య. 17-33)

యుఞ్జానః ప్రథమమ్ - యుఞ్జానః ప్రథమమ్ ॥ (శు.య. 11-1)

అది'తిః షోడశా'క్షరేణ - అదితిఃషోడ'శాక్షరేణ (శు.య. 9-34)

ఇన్ద్రాగ్నీ ఆగతమ్ - ఇన్ద్రాగ్నీ ఆగతమ్ (శు.య. 7-11).

నమో అస్తు - నమో అస్తు (శు.య. 16-64) ఇతి॥

సుగుణ : ప్రకృతి భావమన, రెండు పదములు పదపాఠమున ఎట్లుండెనో సంహితాపాఠమున కూడ ఎట్టి మార్పులు లేకుండ యథాపూర్వము వలె నుండుట. పై ఉదాహరణలను పరిశీలించినచో ఈ విషయము స్పష్టము కాగలదు. అయితే ఎక్కడ సంధి జరుగును, ఎచట ప్రకృతి భావముండునోయని వివరముగ వైదిక

ప్రాతిశాఖ్యలు, వ్యాకరణ శాస్త్రముల నుండి తెలియనగును. ఈ శిక్షా గ్రంథము ముఖ్యముగ శుక్లయజుర్వేదీయుల కాణ్వశాఖకు చెందిన విశేషములను మాత్రము చెప్పుచున్నది.

అవతారిక : ఇకనిపుడు వివృత్తి గురించి వివరించుచున్నారు.

8. **ఆకాశస్థా యథా విద్యుత్ స్ఫురితా మణిసూత్రవత్ ।**
ఏష భేదో వివృత్తీనాం యథా బాలేషు కర్తరీ ॥

సుగుణ : ఇపుడు వివృత్తికాలమెంత యుండవలెనో చెప్పుచున్నారు. ఆకాశముపై మెరుపుతీగె ఎంతకాలముండునో అంతకాలముతో (అంత వ్యవధానముతో) మాత్రమే 'వివృత్తిని' చూపవలెను.

అట్లే కత్తెరతో చిక్, చిక్ మని కత్తిరించుచుండగ, ఒకసారి 'చిక్' మను శబ్దము ఎంతకాలముండునో, అంతకాలము మాత్రమే వివృత్తి చూపవలెను.

'వివృత్తి' యనగ ఏమిటో ఈ దిగువశ్లోకమున చెప్పుచున్నారు.

9. **ద్వయోస్తు స్వరయోర్మధ్యే సన్ధిర్యత్ర న దృశ్యతే ।**
వివృత్తిస్తత్ర విజ్ఞేయా యా ఈశే తు నిదర్శనమ్ ॥

సుగుణ : సంహితలో, పూర్వపదాన్తమందలి అచ్చుతో ఉత్తరపదాదియందుండెడి అచ్చునకు సంధికార్యము జరగనిచో దానిని 'వివృత్తి' అని అందురు. అప్పుడు ఉచ్చారణలో ఆ రెండు పదములకు మధ్యకొంత వ్యవధానము (విరామము) ఉండును కద. ఆ విరామకాలమును వివృత్తికాలము అని అందురు. ఆ కాలమెంత యుండవలెనో పూర్వశ్లోకము (8)న చెప్పబడినది. అది మెరుపు మెరిసినంత కాలము. ఇకనిపుడు ఉదాహరణ : యః ఈశే - య ఈశే (శు.య. 23/3) ఇచట అకార ఇకారముల మధ్య సంధి జరుగుటకవకాశమున్నను, అట్లు సంధి జరుగలేదు. దీనినే వివృత్తియందురు. ఎట్టి స్థలములందు వివృత్తి జరుగును అనే విషయమును తత్తచ్ఛాఖీయ ప్రాతిశాఖ్యాది వ్యాకరణ గ్రంథముల నుండి తెలియనగును.

అవతారిక : ఇపుడు 'వివృత్తి'యందలి భేదములు, వాని లక్షణములను వివరించుచున్నారు.

10. పిపీలికా పాకవతీ తథా వత్సానుసారిణీ ।
వత్సానుసృజితా చైవ చతస్రస్తా వివృత్తయః ॥

సుగుణ : పిపీలిక, పాకవతి, వత్సానుసారిణి, వత్సానుస్సజిత యని వివృత్తి నాలుగు విధములు.

11. పిపీలికాఽఽ ఉద్యన్తదీర్ఘా న్యాభ్యాఽసీ (దన్తరిక్షమ్)న్ని దర్శనమ్ ।
పాకవత్యుభయోర్హ్రస్వా విన ఇన్ద్రేతి నిదర్శనమ్ ॥

సుగుణ : రెండు దీర్ఘముల మధ్య వివృత్తిని పిపీలికా వివృత్తి అని అందురు. ఉదా : నాభ్యా ఆసీత్ (శు.య. 31-13) పూర్వపదాన్తమున, ఉత్తరపదాదియందు దీర్ఘస్వరములుండి, (అచ్చులు) సంధి జరుగనిచో అది పిపీలికా వివృత్తి అనబడును.

అట్లే రెండు హ్రస్వముల మధ్యనుండు వివృత్తిని పాకవతీ వివృత్తి అని అందురు.

ఉదాహరణ : విన ఇన్ద్ర (శు.య. 8-44)

12. వత్సాను సారిణీ చాదౌ తా అస్య దర్శనమ్ ।
అన్తే వత్సానుసృజితా తా న ఆవేధమశ్వినా" ॥

సుగుణ : పూర్వపదాన్తముదీర్ఘము, ఉత్తరపదాది హ్రస్వము కాగ ఏర్పడిన వివృత్తి "వత్సానుసారిణీ" అని పిలువబడును.

ఉదాహరణ : తా అస్య (శు.య. 12-55)

అట్లే హ్రస్వ దీర్ఘముల మధ్యనుండు వివృత్తిని "వత్సానుసృజితా" అని అందురు. ఉదా : న ఆవోఢం (శు.య. 20-83) కాబట్టి

పిపీలికా = రెండు దీర్ఘముల మధ్యనుండు వివృత్తి

పాకవతీ = రెండు హ్రస్వముల మధ్యనుండు వివృత్తి

వత్సానుసారిణీ = దీర్ఘము హ్రస్వముల మధ్యనుండు వివృత్తి

వత్సానుసృజితా = హ్రస్వము దీర్ఘముల మధ్యనుండు వివృత్తి

అవతారిక : ఇపుడు స్వరభక్తిని వివరించుచున్నారు. "స్వరభక్తి" అనగ ఏమియను విషయం 17వ శ్లోకమున చెప్పిరి. ఆ స్వరభక్తి

13. కరిణీ కుర్వీణీ చైవ హరిణీ హరితా తథా ।
తద్వద్ధంస పదానామ పంచైతాః స్వరభక్తయః ॥

14. కరిణీ రహయోర్యోగే కుర్వీణీ ల హకారయోః ।
హరిణీ రశయోర్యోగే హరితా ల శకారయోః ।

15. యా తు హంసపదా నామ సా తు రేఫ షకారయోః ।

సుగుణ : కరిణీ కుర్వీణీ హరిణీ హరితా మరియు హంసపదా అని స్వరభక్తి ఐదు విధములు

రేఫ హకార సంయోగమున వచ్చెడి స్వరభక్తి 'కరిణీ'

లకార హకార సంయోగమున వచ్చెడి స్వరభక్తి 'కుర్వీణీ'

రేఫ శకార సంయోగమున వచ్చెడి స్వరభక్తి 'హరిణీ'

లకార శకారసంయోగమున వచ్చెడి స్వరభక్తి 'హరితా'.

రేఫ షకారముల సంయోగమున వచ్చెడి స్వరభక్తి 'హంసపదా'.

దేవ బర్హి శ్చ కరిణీ, ఉపబల్హే తి కుర్వీణీ ॥

16. హరిణీ దర్శతమితి శత బల్శేతి హరితా ॥
వర్షో వర్షీయ సీత్యాహుస్తథా హంసపదేతి చ ॥

సుగుణ : ఇపుడు పైన చెప్పిన స్వరభక్తులకుదాహరణలను చెప్పుచున్నారు.

దేవబర్హి : (శు.య. 21-48) కరిణీ స్వరభక్తి (రేఫ హకారములు)

ఉపబల్హమసి (శు.య. 23-51) కుర్వీణీ స్వరభక్తి (లకార హకారములు)

దర్శతమ్ (శు.య. 11-37) హరిణీ స్వరభక్తి (రేఫ శకారములు)

శతబల్శో (శు.య. 21-100) హరితా స్వరభక్తి (లకార శకారములు)

వర్షః వర్షీయసీ (శు.య. 6/11) హంసపదా స్వరభక్తి (రేఫషకారములు)

17. రలాభ్యాం పర ఊష్మాణో యత్ర స్యుః స్వరితోదయాః ।
స్వరభక్తిరసౌ జ్ఞేయా పూర్వమాక్రమ్య పఠ్యతే ॥

సుగుణ : ఇంతవరకు స్వరభక్తి ఎన్ని విధములో చెప్పి, వానికుదాహరణలను చూపిరి. ఇపుడు స్వరభక్తి స్వరూపము చెప్పుచున్నారు.

రేఫగాని లకారముగాని స్వరాన్తమగు ఊష్మవర్ణముతో (శషసహ) సంయుక్త మగునపుడు, ఈ రేఫ/లకార ఊష్మలకు నడుమ హ్రస్వ అకార ధ్వనిని బోలు ధ్వని విన్పించును. దానినే స్వరభక్తియందురు. ఇది ఊష్మవర్ణములకు పూర్వమందెయుండును.

సందేహము : ఈ ఊష్మవర్ణములు స్వరయుక్తమైయుండవలెనా లేక వ్యంజన సంయుక్తమైనను స్వరభక్తివచ్చునా?

సమాధానము : ఊష్మవర్ణము ఇతర వ్యంజనములతో కలసియుండరాదు. అట్లు కలసియున్నచో 'ర్ష్య' ఇచట రేఫ షకారయకారము సంయుక్తమగు దానితో యున్నదిగద - అచట స్వరోదయము లేదు. అనగ స్వరభక్తి ఉండదు. ఈ విషయము స్వరభక్తికి ఇచ్చిన ఉదాహరణలను పరిశీలించినచో స్పష్టమగును. అచట సంయుక్తాక్షరమగు ఊష్మవర్ణమును ఉదహరించలేదు. కనుక 'వర్ష్యాయ' (శు.య. 16-38) యనుచోట స్వరితోదయములేదు. (స్వరభక్తి చెప్పరాదు).

18. స్వరభక్తిం ప్రయుంజానస్త్రీన్ దోషాన్ పరివర్జయేత్ ।
ఇకారం చాప్యుకారం చ గ్రస్తదోషం తథైవ చ ॥

సుగుణ : స్వరభక్తిని ఉచ్చరించుటలో రాగలదోషములను చెప్పి, వానిని పరిహరించవలెనని చెప్పుచున్నారు.

స్వరభక్తిని పలుకుటలో మూడువిధములగు దోషములకవకాశమున్నది. అకార ధ్వనికి బదులు ఇకార ధ్వనినో, ఉకార ధ్వనినో లేక అక్షరమును నొక్కి పలుకుటయో చేయుదురు.

ఈ మూడును దోషములె. కావున ఈ దోషములను విసర్జించి, కేవల అకార ధ్వనిని (చాల స్వల్పముగ) మాత్రమే పలుకవలెను.

19. ఏతల్లక్షణమాఖ్యాతం యాజ్ఞవల్క్యేన ధీమతా ।
సమ్యక్ పాఠస్య సిద్ధ్యర్థం శిష్యాణాం హితకామ్యయా ॥

సుగుణ : కారుణ్యశీలియు యోగేశ్వరులునగు యాజ్ఞవల్క్యమహర్షి, శిష్యుల హితమును కోరుచు, వారి వేదపఠనము శుద్ధమై, దోషరహితమై యుండుటకై పై విషయములన్నిటిని చెప్పిరి.

20. అర్ధమాత్రా స్వరం కిఞ్చిత్ పృథక్ న్యూనమివోచ్చరన్ ।
ఋకారే చ ౡకారే చ హృత్కంఠమనసాఽపి చ॥

సుగుణ : ఋకార, ౡకారములను ఉచ్చరించునపుడు అర్ధమాత్రాస్వరమును కొద్దిగ తగ్గించి వేరుచేసి, కంఠ హృదయ మనఃస్థానములు మూడింటి నుండి పలుకవలెను. ఇది శ్లోకార్థము.

అయితే వ్యాఖ్యాతలు కొందరు, హల్లుతో కూడిన ఈ ఋకార/ౡకారములను పలుకుటలో, ఋకారము కంటె భిన్నమగు స్వల్పమగు ఏకార ధ్వనిని పలుకవలెనని అర్థము చెప్పిరి. మరియు 'కృష్ణ' శబ్దమును 'క్రేష్ణ' ఇచట ఋకారముకాదు ఏకారము కాదు. ఈ రెండింటికి మధ్యగనుండు ఒక ధ్వని విశేషమును పలుకుదురు. అట్లే క్లుప్త అనుదానిని 'క్లేప్త' అని పలుకుదురు అని నిదర్శనము చూపి, దానికి శిక్షాంతర వాక్యమును ("ఋకారః ఖలు సర్వత్ర హ్యేకారసదృశో భవేత్॥ ల-మా శి28) ప్రమాణముగ చూపుచున్నారు. వారును ఏకార ధ్వని ఉచ్చారణయందేగాని లేఖనమునందు కాదని స్పష్టముచేసిరి.

21. ఆద్యా మాత్రా తు కంఠస్య ఏకారౌకారయోర్భవేత్ ।
తాలవ్యస్య తథౌష్ఠ్యస్య ద్వితీయాచ యథా క్రమాత్ ॥

సుగుణ : ఇపుడు ఏకార, ఓకారములందలి భాగములను చెప్పుచున్నారు.

ఏకార, ఓకారములు దీర్ఘములు. అనగ ద్విమాత్రాకాలికములు. కాగా వీనియందలి ప్రథమమాత్ర కంఠ్యము అనగ అకారము. ఇక మిగిలిన మాత్రభాగము, ఏకార విషయమున తాలవ్యము. అనగ ఇకారము.

ఓకారమున ద్వితీయమాత్ర ఓష్ఠ్యము. అనగ ఉకారమని భావము.

ఏ=అ+ఇ-ఏకమాత్ర + ఏకమాత్ర = ద్విమాత్రాకాలికము

ఓ=అ+ఉ-ఏకమాత్ర + ఏకమాత్ర = ద్విమాత్రాకాలికము

అకార, ఇకార, ఉకారములు ఏకమాత్రికములైనను, ద్విమాత్రికములైనను, సంధికాగ ఫలితార్థముగ వచ్చు ఏకార ఓకారములు మాత్రము ద్విమాత్రికములే యగును.

ఐకార ఔకార విషయమున గూడ ఇట్లేయగును. మొదటి సగభాగము కంఠ్యము. అనగ అకారము. మిగిలిన సగభాగము ఐకార విషయమున ఇకారమగును. ఔకారమందలి ద్వితీయార్ధభాగము ఉకారమగును.

22. ఓంకారస్తు ప్లుతో జ్ఞేయః ప్లుతమగ్నా^{3} ద్వితీయకమ్ ।
లాజీ^{3} నితి తృతీయశ్చ శాచీ^{3} నితి చతుర్థకమ్ ॥

23. పంచమంతు వివేశా^{3} ధః స్విదాసీ^{3} దితి షష్ఠకమ్ ।
సప్తమంతు పరిస్విదా^{3} హ్యష్టమంనైవ విద్యతే ॥

<u>సుగుణ</u> : శుక్లయజుర్వేద మందు (కాణ్వసంహితయందు) ప్లుతములగు పదములు ఏడు మాత్రమే కలవు. ఇపుడు వానిని చెప్పుచున్నారు.

ఓంకారము ప్రథమపదము. 'అగ్నా^{3} ఇ'' అనునది రెండవ పదము (శు.య. 8-10). లాజీ^{3} ఇఙ్చాచీ (శు.య. 23-8) అనునది మూడవ ప్లుతము. నాల్గవ ప్లుతము 'శాచీ^{3} న్' (23-8) అనుపదము. "వివేశా^{3}" (శు.య. 23-49) అనునది ఐదవ పదము ప్లుతసంజ్ఞ కలిగిన ఆరవ పదము అథః స్విదాసీ^{3}త్ (శు.య. 33-74) ఇక ఏడవపదము "ఉపరి స్విదాసీత్" (శు.య. 33-74).

ఈ ఏడు పదములు కాక ప్లుతసంజ్ఞ కలిగినఎనిమిదవ పదము శుక్లయజుర్వేదమున లేదు.

ఇట్లే మరియొక విషయమును చెప్పుచున్నారు.

24. ఌకారస్యతు దీర్ఘత్వం నాస్తి వాజసనేయినః ।
నైతత్ స్వరితపూర్వాంగో నాపరాంగో కథంచన ।
న స్వరే న చ మాత్రాయాం కథం స్వారో విధీయతే ॥

<u>సుగుణ</u> : వాజసనేయ శాఖయందు (శుక్లయజుర్వేదము) దీర్ఘ ఌకారము లేదు. శుక్లయజుర్వేదమున హ్రస్వ ఌకారము మాత్రయే కలదు.

ఈ అక్షరమునకు పూర్వాంగమునగాని, పరాంగమున గాని ఎట్టి వ్యంజనము లేదు. మరియు దీనితో పదములు లేవు. కనుక దీనిపై ఎట్టిస్వరమును చెప్పు అవకాశము లేదు.

25. పరాంగస్య తు యత్పూర్వం పూర్వాంగస్యతు యత్పరం ।
ఉభయోరర్థ సంయోగే స్వారం కుర్యాద్విచక్షణః ॥

సుగుణ : ప్రాసంగికముగ, సంయుక్తాక్షరము, ద్విత్వాక్షరముల విషయమున అంగనిర్ణయమెట్లు చేయవలెనో, స్వరమును ఎచట చెప్పవలెనో చెప్పుచున్నారు. సాధారణముగ హల్లు+అచ్చు సంయోగమున అక్షరము ఏర్పడును. అందు అచ్చునకు పూర్వాంగము హల్లు అగును. ఉదాత్తాది స్వరములు అచ్చులపైనే యుండును. ఐనను స్వరము హల్లుపైనున్నట్లు భావింతురు. ఇకనిపుడు, సంయుక్తాక్షరము, ద్విత్వాక్షరముల విషయములలో ప్రథమ హల్లు తత్పూర్వమందున్న అచ్చునకు అంగమగును. రెండవ హల్లు తత్పరమందున్న అచ్చునకు అంగమగును.

ఉదా : అశ్వః - శకార, వకారముల సంయుక్తములో శకారము పూర్వమందున్న అకారమునకు అంగము. వకారము పరమందున్న అకారమునకు అంగము. ఇట్లే ద్విత్వమున కూడ॥

హవ్యః : ఇక మూడు హల్లుల సంయుక్తమందున తొలిహల్లు (వకారము) పూర్వమందున్న అచ్చునకు అంగము. మూడవ హల్లు (యకారము) తర్వాతనున్న అచ్చునకు అంగము.

ఇక రెండవ హల్లు (వకారము) కూడ పరమందున్న అచ్చునకు అంగమగును. కాగ మూడు హల్లులున్నదగ్గర మూడవ హల్లు తత్పరమందున్న అచ్చునకు అంగమే కనుక, మిగిలిన రెండింటిని రెండుగ విభజించి పూర్వపరస్వరములకు అంగములుగ నిర్ణయించి, వానిపైనే ఉదాత్తాదిస్వరములను చెప్పుచు, వానిని హస్తాది చాలనములతో ప్రదర్శించవలెను. ఇంకొక ఉదాహరణ : రుక్క్మ్ అః - రుక్ + క్మః రెండు కకారములలో ఒకటి ఉకారమునకంగము. రెండవది మకారముతో కలసి పరమందున్న అకారమునకు అంగమగును.

26. సంయోగేతు పరం స్వార్యం పరం సంయోగనాయకమ్ ।
సంయుక్తస్య తు వర్ణస్య న స్వార్యం పూర్వమక్షరమ్ ॥

సుగుణ : అచ్చుహల్లు సంయోగమున పరవర్ణము (అచ్చు) పైననె ఉదాత్తాది స్వరమును చెప్పవలెను. ఆ సంయోగమందు పరవర్ణమె (అచ్చు) ముఖ్యమైనది (సంయోగనాయకము) కద.

రెండు హల్లుల సంయుక్తమునందు పూర్వాక్షరముపై (హల్లు) స్వరము చెప్పరాదు. (అది అచ్చుతో కూడియుండలేదు).

27. అవగ్రహే పదచ్ఛేద ఉదాత్తే దృశ్యతే యది ।
స్వరాన్తం స్వరితం ప్రాహుః సన్ధౌ తు స్వార్యతే పరమ్ ॥

సుగుణ : సమాసపదమును అవగ్రహతో చూపునపుడు పూర్వపదాన్తమందు ఉదాత్తమున్నను, పదపాఠమున పదాన్త ముదాత్తమైనను, సంహితాపాఠములో ఆ ఉదాత్తము తర్వాత వచ్చునది స్వరితమెయగును. ఉదాత్తాదనుదాత్తస్యస్వరితమ్ (పాణిని 8-4-65), అట్లే ఉదాత్తాచ్చానుదాత్తం స్వరితమ్ (శు. ప్రా 4-135).

28. స్వరసన్ధివిధానేన నీచోచ్చత్వం విధీయతే ।
వ్యఞ్జనాద్వా స్వరాద్వాపి తత్సన్ధౌ స్వర ఉచ్యతే ॥

సుగుణ : ఉదాత్తానుదాత్తములగు అచ్చుల మధ్య సంధియగుచో, ఫలితాంశము ఉదాత్తమెయగును. ఇట్టిసంధి కేవల అచ్చులమధ్యను, వ్యంజనముతో కూడియున్న అచ్చునకు కేవల అచ్చుతోగాని జరుగును.

ఉదాహరణ : అ + ఇద॑మ్ - ఏద॑మ్ (కేవల అచ్చుల మధ్య) సంధి.

సు + ఆహ - స్వాహ॑ (ఇది హల్లుతో కూడిన అచ్చునకు శుద్ధ అచ్చుతో జరిగిన సంధి) ఆహలో "హ" అనుదాత్తమైనను, సంధికార్యము తర్వాత, అది ఉదాత్తవర్ణమును పూర్వమందుగల్గి, ఇది పరమందున్నది. కనుక ఇది స్వరితముగ మారెను. "స్వాహ॑"

29. దుర్బలస్య యథా రాష్ట్రం హరతే బలవాన్ నృపః ।
ఏవం వ్యఞ్జనమాసాద్య - అకారో హరతి స్వరమ్ ॥

సుగుణ : దుర్బలుని యొక్క ఐశ్వర్యమును, స్వేచ్ఛను బలవంతుడగు రాజు హరించి, అతనిపై అధిపత్యమును ప్రదర్శించినట్లుగ, అచ్చు 'హల్లును' ఆకర్షించి దాని వ్యక్తిత్వమును (అర్ధమాత్రాకాలము) హరించి, దానిపై తన స్వరమును ప్రదర్శించును. వినువారు ఆ స్వరము హల్లుపైనున్నదనుకొందురు.

30. స్వర ఉచ్చః స్వరో నీచః స్వరస్స్వరిత ఏవ చ ।
స్వరప్రధానం త్రైస్వర్యం వ్యఞ్జనం తేన సస్వరమ్ ॥

సుగుణ : అచ్చునకే ఉదాత్త, అనుదాత్త, స్వరితములనెడి మూడింటియందు ఏదియో యొక స్వరముండును.

హల్లు అచ్చును ఆశ్రయించి స్వరమునుగల్గియున్నట్లు భ్రమను కల్గించుచున్నది.

31. మణివద్వ్యంజనాన్యాహుః సూత్రవత్ స్వర ఇష్యతే ।
వ్యఞ్జనాన్యనువర్తన్తే యత్ర తిష్ఠతి సస్వరః ॥

సుగుణ : హల్లులు మణులవంటివి. అచ్చులు దారమువంటివి. సూత్రము (దారము)తో మణులనుకూర్చి హారములనల్లినట్లు, మానవుడు వ్యంజనములను అచ్చులతో కూర్చుకొని, పదములను, వాక్యములనేర్పరచుచున్నాడు.

హల్లు, అచ్చునాశ్రయించియే స్వరత్వము (ఉదాత్తాది) పొందును.

32. ఉదాత్తం నానువర్తేత నీచం న స్వరితం తథా ।
విస్వరం తం విజానీయాత్ దీర్ఘహ్రస్వ వివర్జితమ్ ॥

సుగుణ : ఉదాత్తాది స్వరములు లేని అక్షరమునకు, దీర్ఘ, హ్రస్వ, ప్లుతములు కూడ ఉండవు. అట్టి అక్షరమును 'విస్వరం' అనియందురు. అదియె వ్యంజనము (హల్లు). దీర్ఘత్వ హ్రస్వత్వ ప్లుతత్వములు, ఉదాత్తాది స్వరములు కూడ కేవలము అచ్చులకెయుండును. హల్లులకుండవు. క, చ మొదలగునవి హల్లు + అచ్చుల (క్ + అ, చ్+అ) సంయోగమని గుర్తించవలెను. క, చ ఇత్యాదులను (కకారాది-హకారాన్తమువరకుగల వర్ణములు) వ్యవహారంలో హల్లులని అంటున్నా, నిజమునకు అవి హల్లు + అచ్చు సంయోగముచే నేర్పడినవి.

33. హరివరుణవరేణ్యాశ్చ ధారాపురుషౌ తథా ।
విశ్వానరం విహాయైకం శేషారస్వరితా నరాః ॥

అవతారిక : ఇపుడు స్వరితమగు రేఫను గురించి చెప్పుచున్నారు.

సుగుణ : హరి, వరుణ, వరేణ్య, ధారా, పురుష వీనియందలి రేఫ (ర) స్వరితము. అట్లే 'విశ్వానర' అను పదములోని రేఫను మినహాయించి, ఇతరత్రా వచ్చు 'నర' శబ్దమందలి రేఫ ఎల్లప్పుడు స్వరితమె యగును.

యోజా న్వి న్ద్ర తే హరీ[1] (శు.య. 3-51)

వరు'ణస్య నాభిం... (శు. య. 31-42)

తత్సవితుర్వరే'ణ్యం... (శు. య. 3-35)

ఘృతస్య ధారా'... (శు. య. 17-93)

సహస్ర' శీర్షా పురు'షః (శు. య. 31-1)

లిప్యతే నరే' (శు. య. 40-2)

విశ్వేన్నర'ః (విశ్వా + ఇత్+నరః) (శు.య. 27-23)

34. ద్వౌ వరుణౌ వస్వరితౌ ఉదుత్తమం త్వ ꣳ వరుణౌ ॥
ధాకారే చోరుధారాయాం తథా ధారే చ దోహనే ॥

సుగుణ : ఉదుత్తమం వరుణ, త్వ ꣳవరుణ (శు.య. 12-12, 33-32) అను ఈ రెండు స్థలములలోని వరుణ శబ్దములోని వకారము స్వరితము.

అట్లే ఉరుధారం (శు.య. 8-42). అనుపదములోని 'ధా'యను అక్షరము స్వరితము. మరియు దోహనార్థకమగు (ఆవు, గేదె మొదలగువానిని పితుకగావచ్చు పాలధారలని అర్థము కలిగిన) ధారాశబ్దములోని 'ధా' అను అక్షరము ఎల్లపుడు స్వరితమె యగును. ఉదా : శతధా'రేణ సుప్వా (శు.య. 1-3)

ఉరుధారా' పయస్వతీ (శు.య. 8-42). ఇచట 'ధా' స్వరితము.

"ధారా" శబ్దమునకు కత్తి అంచు, జారు అను అర్థములు కూడా కలవు. కనుక ఈ అర్థములలోని 'ధారా' శబ్దములో 'ధా' స్వరితము కాదు.

ఉదా : సహస్రధారం (శు.య. 1-3). అనుచోట "ధా" స్వరితము కాదు. ఇచట "ధారా" శబ్దమునకు వేయి అంచులుగల్గిన ఆయుధము అని అర్థము.

35. ప్రథమా యత్ర దృశ్యన్తే సన్ధి స్థానేషు పూర్వతః ।
స్వవర్గీయేణ సంయుక్తా మోక్షం తత్ర న కారయేత్ ॥

సుగుణ : సంధిస్థానములందు పూర్వపదాన్తముగ వర్గ ప్రథమాక్షరమున్నచో, అది సంధిలో ద్విరుక్తమగును. అపుడు అధికముగవచ్చు అక్షరమును ఉచ్చరించవలెనె కాని, ప్రయత్నకరణమోక్షము (ఉచ్చరించకుండ వదిలిపెట్టుట) చేయరాదు.

ఈ విషయమునె ఈ దిగువ శ్లోకములలో వివరించుచున్నారు.

36. తకారాన్తేపదే పూర్వే చవర్గే పరతః స్థితే ।
మోక్షం తత్ర న కుర్వీత యచ్చశేపే నిదర్శనమ్ ॥

సుగుణ : తకారాన్త పదముకంటె చవర్గాది పదముపరమైనచో, ఆ తకారము చకారముగ మారును. అట్టి చకారమును పలుకుటలో ప్రయత్నకరణమోక్షము చేయరాదు.

యత్ చ శేపే - యచ్చ శేపే ॥ (శు.య. 6-17)

37. కకారాన్తే పదే పూర్వే సకారే పరతః స్థితే ।
ఖసవర్ణం విజానీయాత్ భిషక్కసీసే నిదర్శనమ్ ॥

సుగుణ : కకారాన్తపదము కంటె సకారాదిపదము పరమగుచో ఆ కకారమునకు సవర్ణీయ 'ఖ'కారము అగమముగ వచ్చును. తర్వాత ఖకారం కకారముగ మారును.

భిషక్ + సీసేన - భిషఖ్క సీసేన - భిషక్క్సీసేన (శు.య. 21-36)

38. టకారాన్తే పదేపూర్వే సకారే పరతః స్థితే ।
ఠ సవర్ణం విజానీయాత్ "సమ్రాట్ ట్సమ్భృతః" దర్శనమ్ ॥

సుగుణ : టకారాన్త పదము కంటె సకారాది పదము పరమందున్నచో, ఆ టకారము కంటే సవర్ణీయ ఠకారము పరమగును. ఆ ఠకారము టకారముగ మారును. దీనినుచ్చరించుటయందు ప్రయత్నకరణ మోక్షము చేయరాదు.

సమ్రాట్ + సంభృతః = సమ్రాట్ట్సంభృతః (శు.య. 39.5)

39. పకారాన్తే పదే పూర్వే సకారే పరతః స్థితే ।
ఫసవర్ణం విజానీయాద్ 'అప్ప్స్వగ్నే' ఇతి నిదర్శనమ్ ॥

సుగుణ : పకారాన్తపదము సకారాదిపదముతో సంయోగించునపుడు, ఆ పకారమునకు సవర్ణీయ ఫకారము పరమగును. ఆ ఫకారము పకారముగ మారగ, దానిని ఉచ్చరించుటలో ప్రయత్నకరణ మోక్షము చేయరాదు.

ఉదా : అప్+సు+అగ్నే - అప్ఫ్స్వగ్నే - అప్ప్స్వగ్నే (శు.య. 12.36)

(ఇది మాధ్యన్దిన శాఖయందు గ్రహింపబడదు.)

40. పకారాన్తే పదే పూర్వే శకారే పరతః స్థితే ।
ఫ సవర్ణం విజానీయాదనుష్టుప్ ప్శారదీతి చ ॥

సుగుణ : పకారాన్తపదము శకారాదిపదముతో సంయోగము చెందునపుడు ఆ పకారమునకు ఫకారమాగమముగ వచ్చును. అది పకారముగమారును.

అనుష్టుప్ శారదీ - అనుష్టుఫ్శారదీ - అనుష్టుప్శారదీ (శు.య. 13-57)

41. తకారాన్తే పదే పూర్వే సకారే పరతః స్థితే ।
థ సవర్ణం విజానీయాత్ "తత్సవితు'ర్నిదర్శనమ్ ॥

సుగుణ : తకారాన్తపదము సకారాదిపదముతో సంయోగముచెందగ, తకారము కంటె "థ"కారము ఆగమముగ వచ్చును. మరియు ఆ 'థ'కారము తకారముగ మారును.

తత్ + సవితుః - తథ్త్ సవితుః - తత్సవితుః (3-35)

42. నైతన్మాధ్యన్దినీయానాం సస్థానత్వాత్ తయోర్ద్వయోః ।
సస్థానేపి ద్వితీయం స్యాదాపస్తమ్బస్య యన్మతమ్ ॥

సుగుణ : ఇంతవరకు సస్థానీయ ద్వితీయవర్ణం ఆగమముగ వచ్చునని చెప్పిన దానిని (37వ శ్లోకం నుండి 41వ శ్లోకము వరకు ఈ ఐదు శ్లోకములలో చెప్పినదానికి) మాధ్యందినశాఖీయులు అంగీకరించరు. వారి అభిప్రాయం ప్రథమ ద్వితీయాక్షరములు రెండును సస్థానీయములె కనుక విశేషము లేదు. కనుక అంగీకరించనక్కరలేదు.

కాని అపస్తంబమహర్షి, సస్థానీయములెయైనను, ఆగమములు ద్వితీయ వర్ణములుగనె (ఖ, ఠ, థ, ఫ) యుండునని చెప్పుచున్నారు.

ఈ విధముగ మూడు మతములు చెప్పబడినది.

1. ద్వితీయాక్షరము ఆగమముగ వచ్చి ప్రథమముగ మారును.

2. ఇచట వర్ణాగమమే యుండదు (మాధ్యందినశాఖీయులు)

3. ఆగమముగ వచ్చు ద్వితీయాక్షరము అట్లేయుండును (అపస్తంబులు)

43. ఙకారాన్తే పదే పూర్వే సకారే పరతః స్థితే ।
కసవర్ణం విజానీయాత్ "ప్రాఙ్క్సోమ" ఇతి దర్శనమ్ ॥

సుగుణ : ఙకారాన్తపదముతో సకారాదిపదమునకు సంయోగమున్నచో ఙకారము తర్వాత సవర్గీయ కకారము వచ్చిచేరును.

ఉదాహరణ : ప్రాఙ్ + సోమః - ప్రాఙ్క్సోమ (శు.య. 19-3).

44. నకారాన్తే పదే పూర్వే సకారే పరతః స్థితే ।
తసవర్ణం విజానీయాత్ 'త్రీన్త్సముద్రాన్' ఇతి నిదర్శనమ్ ॥

సుగుణ : నకారాన్త పదముతో సకారాది పదమునకు సంయోగమున్నచో, నకారము తర్వాత సవర్గీయ తకారము వచ్చి చేరును. ఉదాహరణము - త్రీన్ + సముద్రాన్ = త్రీన్త్సముద్రాన్ + త్రీన్త్సముద్రాన్ (శు.య. 13-31).

45. నకారాన్తే పదే పూర్వే శ్మశ్రుభిః పరతః స్థితే ।
ఛకారం నప్రయుంజీత "ఞశ" సన్ధిసముచ్చరేత్ ॥

సుగుణ : నకారాన్త పదముకంటె "శ్మశ్రుభిః" అనుపదముపరము కాగ, సంధియందు నకార స్థానమున "ఞ" కారము వచ్చును. (చవర్గానునాసికవచ్చును) ఛకారాది ఇతర వర్ణములు ఆగమముగ రావు. ఉదా : ఆదిత్యాన్ + శ్మశ్రుభిః - ఆదిత్యాఞ్ శ్మశ్రుభిః (శు.య. 25-1)

మాధ్యందిన శాఖలో నకారము అనునాసికముగ మారును. ఞకారము రాదు. ఆదిత్యా ఀశ్మశ్రుభిః ।

46. నకారాన్తే పదే పూర్వే త్వం పదే పరతః స్థితే ।
సకారం న ప్రయుంజీత చికిత్వన్త్వమిదం యథా ॥

సుగుణ : నకారాన్త పదము కంటే "త్వం" అను పదము పరమగుచో, నకారము మారదు. ఇతర వర్ణములు ఆగమములుగ రావు. ఇచట నకారస్థానమున సకారము (శు.ప్రాతిశాఖ్య 3-132) వచ్చునవకాశము కలదు. కనుక ఈ ప్రత్యేక నియమము చెప్పబడెను. ఉదా : చికిత్వాన్ + త్వం - చికిత్వాన్త్వమ్ ॥ (శు.య. 29-25)

(శుక్ల ప్రాతిశాఖ్యసూత్రములు నుః, తథయోస్సమ్ - 3-133, 135)

47. మకారాన్తే పదే పూర్వే నవర్ణే పరతః స్థితే ।
మసవర్ణం విజానీయాత్ 'ఇమమ్మ' ఇతి దర్శనమ్ ॥

సుగుణ : మకారాన్త పదముకంటె పరమందు మకారాది పదము (సవర్ణము) ఉన్నచో, మకారములు మకారముగనె ఉండును. పదాన్తమకారము అనుస్వారముగ మారదు.

ఇమమ్ + మే = ఇమమ్మే

48. వర్ణేతు మాత్రికే పూర్వే హ్యనుస్వారో ద్విమాత్రికః ।
ద్విమాత్రికే మాత్రికః స్యాత్ సంయోగాద్యశ్చ యో భవేత్ ॥

సుగుణ : మాత్రాకాలిక వర్ణముపై (హ్రస్వాక్షరముపై) నున్న అనుస్వారము ద్విమాత్రాకాలికము. అనగ దీర్ఘానుస్వారము. అట్లే దీర్ఘాక్షరముపైనుండు అనుస్వారము ఏకమాత్రికము. అనగ హ్రస్వానుస్వారము అగును. సంయుక్తాక్షరముపై కూడా హ్రస్వానుస్వారమేయగును.

దీర్ఘానుస్వారమును ꣳ గుర్తుతో చూపుదురు.

హ్రస్వానుస్వారమును ꣴ గుర్తుతో చూపుదురు.

(శు.య. ప్రాతిశాఖ్య 4-148 సూత్రములు చూడుము)

మాఘ శꣳసో (శు.య. 1-1), సꣳహితా (శు.య. 3.22)

ఇపుడు హ్రస్వానుస్వారము.

రక్షాꣴసి (శు.య. 9-16), ఉపాꣴశో (శు.య. 9-38).

49. అనుస్వారస్యోపరిష్టాత్ సంయోగో యత్ర దృశ్యతే ।
హ్రస్వం తం విజానీయాత్ సꣳస్థామితి దర్శనమ్ ॥

సుగుణ : పూర్వపదాన్తమందలి అనుస్వారము తర్వాత సంయుక్తాక్షరమున్నచో, ఆ అనుస్వారమును హ్రస్వాక్షరంపైనున్న దీర్ఘ అనుస్వారముగనే భావించవలెను.

ఉదాహరణలు : సꣳస్థామ్ ॥ (శు.య. 19-29)

50. అనుస్వారో ద్విమాత్రః స్యాదృవర్ణవ్యఞ్జ నాదిగః ।
హ్రస్వాద్వా యది వా దీర్ఘాద్దేవానాꣳహృదయే యథా ॥

సుగుణ : ఋకారముతో కూడిన వ్యంజనమునకు పూర్వమందున్న అనుస్వారము హ్రస్వముపైనున్నను, దీర్ఘముపైనున్నను అది దీర్ఘానుస్వారమేయగును.

ఉదాహరణ : దేవానా ౢ హృదయే ॥ (శు.య. 16-46)

దీర్ఘముపైనుండు అనుస్వారము హ్రస్వానుస్వారమని పూర్వము చెప్పిన సామాన్య వాక్యమునకు ఇది అపవాదము.

51. అనుస్వారస్తు యో దీర్ఘాదక్షరాద్యో భవేత్పురః ।
స తు హ్రస్వ ఇతి జ్ఞేయో మన్త్రేష్వేవ విభాషయా ॥

సుగుణ : దీర్ఘాక్షరము కంటె పరమగు (అనగ దీర్ఘాక్షరము పైనున్న) అనుస్వారము హ్రస్వానుస్వారమెయగును. ఈ నియమము మంత్రపాఠమున మాత్రమె వర్తించును. ఇతరములగు బ్రాహ్మణారణ్యకోపనిషత్తులందు విభాష - అనగ దీర్ఘముగ గాని హ్రస్వముగ గాని చెప్పవచ్చును.

అవతారిక : ఇకనిపుడు ఊష్మ(విసర్గ) సంహితా పాఠమున ఎన్ని విధముల మార్పులనొందునో చెప్పుచున్నారు.

52. ఓభావశ్చ వివృత్తిశ్చ శషసా రేఫ ఏవ చ ।
జిహ్వామూలముపధ్మా చ గతిరష్టవిధోష్మణః ॥

సుగుణ : పదపాఠమందలి విసర్గ సంహితాపాఠమున ఎనిమిది విధములగు మార్పులను చెందును. ఆయా సన్నివేశముననుసరించి ఒక్కొరకమగు మార్పు వచ్చును. అవి 1. ఓభావము (ఓకారముగ మారుట) 2. వివృత్తి (లోపించుట) 3. శకారముగ, 4. షకారముగ 5. సకారముగ 6. రేఫగ, 7. జిహ్వామూలీయముగ (ᳵక) 8. ఉపధ్మానీయముగ ᳵప) మారును.

53. యద్యోభావప్రసన్ధానముకారాది పరం పదమ్ ।
స్వరాన్తం తాదృశం విద్యాద్యదన్యద్వ్యక్తమూష్మణః ॥

సుగుణ : అకారాన్తపదముకంటె ఉకారాది పదము పరముగ నున్నచో, సంధికార్యము జరుగగ, (అ+ఉ) ఓకారము వచ్చును. కాని ఇట్టి ఓకారమును ఓభావముగా గుర్తించరాదు. విసర్గ ఓకారముగ మారినచో, అట్టి ఓకారమునె ఓభావముగ గుర్తించవలెను. ఉదాహరణ : కుక్కుటః + అసి

కుక్కుట + ఉ + అసి, ఆద్గుణః అను సూత్రముచే కుక్కుటో + అసియగును. తరువాత ఏఙః పదాన్తాదతి అను సూత్రముచే అకారమునకు పూర్వరూపమురాగ, కుక్కుటోసి అని అగును. కాగ ఇచటి ఓకారము ఓభావమునొందిన విసర్గయగును.

అట్లే దేవః వః - దేవ+ఉ+వః (హశిచ 6-1-14)

దేవో వః అనియగును. ఈవిధముగ విసర్గ ఓకారముగ మారినది. ఇట్టి ఓకారమునే ఓ భావము అందురు.

<u>అవతారిక</u> : విసర్గ ఎనిమిది విధములగు మార్పులను చెందునని చెప్పిరి కదా. ఇపుడు ఒక్కొక్క మార్పునందలి ఊష్మ (విసర్గ) ఒక్కొక్క ప్రత్యేకమగు పేరును కలిగి యున్నది. వానిని వివరించు చున్నారు.

54. ఓభావమాగతా యోష్మా తాం తు కేలిం వినిర్దిశేత్ ।
వివృత్తి ప్రత్యయా చోష్మా విజ్ఞేయా వికటాననా ॥

<u>సుగుణ</u> : ఓ భావము నొందెడి ఊష్మను (విసర్గ) "కేలి" అని అందురు. దీనిని పలుకుట ఆటలాడుకున్నంత సుఖముగ నుండును. కనుక దీనిని 'కేలి' అని అందురు.

వివృత్తి (లోపము) నొందిన ఊష్మను "వికటాననా" అని అందురు. ఇచట పదద్వయము నుచ్చరించుటలో కొద్దిగ క్లేశమున్నందున, దీనిని "వికటాననా" అని అందురు.

55. లీఢా ఽ తిలీఢా విద్యుచ్చ శషసేషు ప్రకీర్తితాః ।
జిహ్వామూలే చరేఫే చ విజ్ఞేయా 'వికటా' 'శతా' ॥

<u>సుగుణ</u> : శకారముగ మారిన ఊష్మకు (విసర్గకు) "లీఢ" అని పేరు. షకారముగ మారిన ఊష్మకు (విసర్గకు) 'అతిలీఢా' అని పేరు. సకారముగ మారిన ఊష్మకు (విసర్గకు) "విద్యుత్" అని పేరు. రేఫగ మారిన ఊష్మకు (విసర్గకు) "శతా" అని పేరు.

56. ఉపధ్మానీయ సహితా పుష్పిణీం తాం వినిర్దిశేత్ ।
అన్యత్ర యా భవేదూష్మా సులభాం తాం వినిర్దిశేత్ ॥

సుగుణ : ఉపధ్మానీయముగ మారిన ఊష్మను "పుష్పిణి" అని అందురు. ఎట్టి మార్పును చెందని ఊష్మను 'సులభా' అని అందురు.

అవతారిక : ఇపుడు మకార యకారముల గురించి చెప్పుచున్నారు.

57. పాదాద్యం చ పదాద్యం చ తథా ఽ వగ్రహ కాలికమ్ ।
సుస్పష్టం 'వం' విజానీయాత్ తత్తత్కాల నిబంధనమ్॥

సుగుణ : కాణ్వసంహితయందు కొన్ని స్థలములలో 'వ' కారము ద్విరుక్తి చేయబడి పలుకబడును. ఆ విషయములనె చెప్పుచున్నారు.

పాదాదియందున్నట్టియు, అట్లే పదాదియందున్నట్టి వకారమును ద్విరుక్తముగ పలుకవలెను. ఆ ద్విత్వవకారోచ్చారణకాలము 'అవగ్రహ' కాలము అనగ అర్ధమాత్రాకాలికము. ఉచ్చారణలో రెండు వకారములను స్పష్టముగ పలుకవలెను.

ఉదా : పాదాదియందున్న వకారము.

వసోః పవిత్రమసి .... (శు.య. 1-3). ఇచట పాదాదియందున్న వకారమును 'వ్వ' సోః అని పలుకవలెను.

పదాదియందున్న వకారము

దేవీ రాపః శుద్ధా వోఢ్వ..... (శు.య.6-13).

ఇచట "వోఢ్వ" లోని వకారమును 'వ్వో'ఢ్వ అని వకారమును ద్విరుక్తముగ పలుకవలెను.

ఇట్టి ద్విత్వోచ్చారణలో ఓష్ఠములను గుండ్రముగ దగ్గరకు చేర్చి పలుకవలెను. ఉచ్చారణయందు రెండు వకారములకు వ్యవధానము అర్ధమాత్రాకాలికము.

వకారమును "సుస్పష్టముగ" పలుకవలెను. అనగ 'వ్వ'గ పలుకవలెనని భావము. అట్లే

యకారమును "సుస్పష్టముగ" పలుకవలెనన్నచో, ఆ యకారమును "జ"కారముగ పలుకవలెనని గ్రహించవలెను.

58. పాదాదౌ చ పదాదౌ చ సంయోగావగ్రహేషు యః ।
"జ" శబ్ద ఇతి విజ్ఞేయో యోఽన్యః స య ఇతి స్మృతః ॥

సుగుణ : పాదాదియందుండు 'య'కారమును, పదాదియందుండు 'య' కారమును, సంయోగమందలి 'య'కారమును అవగ్రహయందలి యకారమును 'జ' కారముగ పలుకవలెను. ఇతర స్థలములందలి యకారమును 'య' కారముగనె పలుకవలెను.

ఉదా : పాదాదియందు - యజ్ఞేన (శు.య. 31-16) జజ్ఞేన ।

సంయోగమున - సూర్యః (శు.య. 3-9) సూర్జః ।

అవగ్రహయందు - సామాన్యగ్నిః - సామాన్జ్ఞ గ్నిః ॥

ఇతర స్థలములందు - జనయన్త - ఇచట యకారమును యకారముగనె పలుకవలెను.

59. వకారస్త్రివిధః ప్రోక్తో గురుర్లఘుర్లఘూతరః ।
ఆదౌగురు ర్లఘుర్మధ్యే పదాన్తే చ లఘూతరః ॥

సుగుణ : వకారము "గురు", "లఘు", "లఘుతర"ములని ఉచ్చారణలో మూడు విధములు.

పదాదియందలి వకారము గురువుగ (ద్విత్వముతో) పలుకవలెను. పదమధ్యమందలి వకారమును లఘువుగ పలుకవలెను. పదాన్తమందలి వకారమును లఘుతరముగ పలుకవలెను.

ఉదాహరణ : వాయవస్థ..... (శు.య. 1-1)

ఇచట "వా" ద్విత్వము చేయబడి "వ్వా" అని గురువుగ పలుకవలెను. పదమధ్యమందలి "వ" అనుదానిని లఘువగ (వ-గనె) పలుకవలెను. శివలీలా

సంధికార్యములచే నిష్పన్నమగు పదాన్త వకారమును లఘుతరముగ పలుకవలెను. అను + ఆచరణ - అన్వాచరణ. ఇచట వకారము లఘుతరముగ పలుకబడును.

60. సన్ధిజౌ చ పదాన్తీయావుపసర్గపరౌ లఘూ ।
అథ యా స న శబ్దేభ్యో విభాషాఽఽమ్రేడితేఽఽయవౌ ॥

సుగుణ : సంధికార్యములచే (గుణ,యణాదేశములు) వచ్చెడి వకార, యకారములు పదాన్తమందున్నను, అట్లే ఉపసర్గకంటే పరమందున్నను, వానిని 'లఘుతరములు'గ పలుకవలెను.

మరియు 'యా, స, న' అను పదములకంటే పరమందున్నట్టియు, ఆమ్రేడిత పూర్వమందున్నట్టి యకార, వకారముల విషయమున 'విభాషా' అనగ లఘువుగ, లేక లఘుతరముగ, ఎట్లైనను పలుకవచ్చును.

ఉదాహరణ : తన వాయవ్యృతస్పృతే....... (శు.య. 27-34).

ఇచట వాయో ఋతస్పృతే - సంధి జరుగగ వాయవ్ ఋతస్పృతే అని ఉండును. పదాన్తమందలి వకారము 'వ్' ఋకారపూర్వమందున్న దానిని లఘుతరముగ పలుకవలెను.

61. పఞ్చమాదుత్తరో యో వో యది నైకపదే భవేత్ సంహితాయాం లఘుః పోఽథ పదకాలే గురుర్భవేత్ ॥

<u>సుగుణ :</u> పదాన్తమందలి వర్గపంచమాక్షరము కంటే ఉత్తర పదాదియందున్న వకార, యకారములను సంహితలో లఘువుగను, పదపాఠమందు మాత్రము గురువుగను (వకారమును ద్విత్వముచేసి, యకారమును జకారముగను) పలుకవలెను.

రేవాన్యో...... (శు.య. 3-19) ఇది సంమితాపాఠము. పదపాఠములో రేవాన్ ꠰జో꠰ అని యకార స్థానే జకారము.

ఈ విధముగ సంహితలో లఘువుగ నుండెడి యకార వకారములు, పదపాఠమున గురువుగ (జకార వ్వకారములుగ) పలుకవలెను.

62. హకారరేఫ సంయుక్త ఋవర్ణోదయ ఏవ వా। సుస్పష్టం తం విజానీయాత్ యకారో నాన్యయుగ్యది॥

<u>సుగుణ :</u> హకారముతోకాని, రేఫతోగాని కలసియున్న యకారముకంటే ఋకారము పరమందున్నచో, ఆ యకారమును సుస్పష్టముగ (జకారముగ) పలుకవలెను.

ఆ యకారము హకార, రేఫలకంటె భిన్నమగు వర్ణములతో సంయోగము చెందియున్నచో అచట యకారముగనె పలుకవలెను.

63. ఉపసర్గపరో యస్తు పదాదిరపి దృశ్యతే । ఈషత్స్పృష్టో యథా 'వియత్' పదచ్ఛేదే పరోభవేత్ ॥

సుగుణ : ఉపసర్గను పూర్వమందు కలిగియున్న పదాది యకారమును ఈషత్ స్పష్టముగా (అనగ యకారముగనె) పలుకవలెను.

ఉదాహరణ : వియత్ (శు.య. 12-34)

పదపాఠమున వి।యత్। అని ఉండును గనుక, యత్‌లోని పదాదియకారము జకారముగ పలుకబడును. (యత్ అనుపదము సంహితయందు మాత్రమే 'వి' అను ఉపసర్గతో (వియత్) కూడియుండును. పదపాఠమున అవిభిన్న పదములు.

శ్లోకార్థమింతయె. కాని కొన్ని విశేషవివరణలను భాష్యకారులు చెప్పుచున్నారు.

పాదాన్తమందు ఉపసర్గయుండి, ఉత్తరపాదాది యకారమున్నచో ఆ యకారమును జకారముగ పలుకవలెను. ఉదా : స్తుతో యా॑సి వశ..... అను।యోజా న్విన్ద్ర తే హరీ ॥ (శు.య. 3-52), ఇచట "అను" పాదాన్తమందలి ఉపసర్గ. యోజా అనునది ఉత్తరపాదాదియందున్నది. కనుక 'యో' అనుదానిని 'జో' అని పలుకవలెను. ఇట్లే మరియొక యుదాహరణ. ఋషీణాంచ స్తుతీరుప। యజ్ఞం చ మానుషాణాం (8-35). ఇచట "ఉప" పాదాన్తమందలి ఉపసర్గ, యజ్ఞం ఉత్తర పాదాదియందలి పదము కనుక 'యజ్ఞం' అను పదములోని 'య' కారమును జకారముగ పలుకవలెను.

కాగ శ్లోకమందు చెప్పిన విషయము, పాదమధ్యలోనున్న ఉపసర్గ విషయమునకే పరిమితము అని గ్రహించవలెను. ఇట్టి వికల్పమును వ్యవస్థిత విభాషా అని అందురు.

64. విభాషయా యకారశ్చ నిత్యమామ్రేడితేఽపి చ ।
యత్ర యత్రేతి మా యజ్ఞ తథా మేతి పదాదపి ॥

సుగుణ : ఒక పదమును రెండుసార్లు పలుకగ, అందుపూర్వ పదమును ఆమ్రేడితమందురు. అట్టి ఆమ్రేడితమందలి యకారమును నిత్యము 'య'కారముగనె పలుకవలెను.

మరియు 'మా' అను పదము తర్వాతనున్న యకారమును కూడ అట్లే పలుకవలెను.

యత్ర యత్ర మా యజ్ఞ - మొదటి యత్రలో యకారమును, యజ్ఞలోని యకారమును ఈషత్స్పృష్టముగ - యకారముగనె - పలుకవలెను.

65. అథాత ఉత్తరో యః స్యాత్ తథా నేతి పదాత్పరః ।
భవతీ త్యపి పూర్వైవ తథా చ సపదాదపి ॥

<u>సుగుణ</u> : 'అథ' అను పదము కంటె పరమందున్న యకారమును 'స'యను పదమునకు పరమందున్నదానిని, అట్లే "న" అను పదము తర్వాత నున్న యకారమును - వ్యవస్థిత విభాషననుసరించి, జకారముగనె పలుకవలెను.

ఉదాహరణలు : "న"కంటె పరమందు - మనో నయోషు (శుయ 7.27) 'స' కంటే పరమందు 'య' - స యన్తా (శు.య. 6.29)

ఇక "అథ" శబ్దముకంటే పరమందుండు య.వ. వీని ఉదాహరణలు తర్వాత శ్లోకమున ఇవ్వబడినవి.

66. అథా వయమాదిత్యాదావథో యే అస్య దృశ్యతే ।
న యత్పరో యథా చ స్యాత్ స పదే తదుదాహృతాః ॥

<u>సుగుణ</u> : "అథ" శబ్దము కంటే పరమగు "య"కారము శుక్ల యజుర్వేదమున లేదు.

అథ శబ్దము కంటే పరమగు వకారమునకు ఉదాహరణ. - అథా వయమాదిత్య (శు.య. 12-12). ఇచట "వ" కారమును సుస్పష్టముగ - అనగ ద్విరుక్తితో "వ్వ"గ పలుకవలెను.

'నయత్పరో'.....(శు.య. 20-82) యనుచోట 'న' కంటే పరమందున్న 'య'ను సుస్పష్టముగ (జ) పలుకవలెను.

ఇట్లే నీధాతుజన్యములగు నయన్తు, నయతి ఇత్యాదులందలి 'య'కారమును కూడా నిత్యము సుస్పష్టముగ - అనగ జకారముగ - పలుకవలెను -"నయన్తు నః" (శు.య. 37.7).

67. యదేవ లక్షణం యస్య వకారస్యాపి తద్భవేత్ ।
యత్ర యత్ర విశేషః స్యాదిదానీం స స కథ్యతే ॥

<u>సుగుణ</u> : యకారమునకెట్టి లక్షణములు చెప్పబడెనో, వకారమునకు కూడా అవియే లక్షణములు వర్తించును. కాని ఎక్కడ విశేషములుండునో వానిని అక్కడనే చెప్పెదము.

68. త్వదర్థ వాచినౌ వే, వాం, వా వై యది నిపాతజౌ ।
ఆదేశాశ్చ వికల్పార్థా ఈషస్పృష్టాస్తు తే స్మృతాః ॥

సుగుణ : సాధారణముగ పాదాదియందు, పదాదియందు ఉండు యకార, వకారము సుస్పష్టముగ (జ, వ్వ) పలుకబడును. కాని ఇపుడు చెప్పబోవు యకార వకారములను, ఈషత్ స్పృష్టములుగ (య,వగనే) పలుకవలెను.

యుష్మద్ శబ్దములోని ద్వితీయ, చతుర్థీ, షష్టి విభక్తుల బహువచన రూపమగు "వః" అను పదమును, అట్లే ఈ విభక్తుల ద్వివచన రూపమగు "వాం" అనుదానిని, నిపాతలగు "వా, వై" అనువానిని, సంధిజములగు యకార, వకారములను - వీనినన్నిటిని ఎల్లపుడు ఈషత్ స్పృష్టములుగనే (య,వ) పలుకవలెను. ఉదాహరణలు.

దేవో వః సవితా	(శు.య. 1-1)	(వః)
యా వాం కశా	(శు.య. 7-11)	(వాం)
వాతో వా	(శు.య. 9-7)	(వా)
వరుణనేత్రా వా మరున్నేత్రావా	(శు.య. 9-36)	(వా)
న వై ఏతన్మ్రియసే	(శు.య. 23-16)	(వై)

69. హకారం పఞ్చమైర్యుక్త మన్త స్థాభిశ్చ సంయుతమ్ ।
ఔరసం తం విజానీయాత్ కంఠ్యమాహు రసంయుతమ్ ॥

సుగుణ : వర్గపంచమాక్షరముతోకాని, అన్తస్థ వర్ణముతో కాని సంయుక్తమై యున్న "హ" కారము ఉరసిజము. అట్టి 'హ'కారము నుచ్చరించుటలో ఉరస్సునుండి ప్రయత్నము చేయవలెను.

ఉదా : బ్రహ్మణే బ్రాహ్మణమ్ .... (శు.య. 30-5). ఇచట హకారము ఉరసిజము.

వీనికంటే భిన్నమగు ఇతర హకారములు కంఠస్థానీయములు.

70. హకారో యత్ర పూర్వస్థో హ్యన్తస్థాద్యో భవేత్పరః ।
పదకాలే వియుజ్యేత సంహితాయాం స ఔరసః ॥

సుగుణ : అంతస్థవర్ణముతో సంయుక్తమగు హకారము, సంయోగమందు పూర్వవర్ణమగుచో, ఆ 'హ'కారము సంహితాపాఠమున ఔరసము. పదపాఠమున అది కంఠ్యమేయగును.

సి ౹ హ్యసి (శు.య. 5-10) హ - ఉరసిజము

సి ౹ హి। అసి। పదపాఠమున హ - కంఠ్యము

హ్లాదితే ఇచట హకార లకార సంయోగము

హ్వర్షిత్ ఇచట హకార వకార సంయోగము

దుదుహ్రే ఇచట హకార రేఫల సంయోగము

ఈ అన్ని స్థలములలోను హకారము ఉరసిజము.

వర్ణోచ్చారణ విధి

<u>అవతారిక</u> : వేద విద్యార్థి లేక వేదపండితుని కంఠస్వరము, ఉచ్చారణలు ఎట్లుండవలెనో, ఉచ్చారణయందలి విధినియమములను చెప్పుచున్నారు.

71. మేఘ దున్దుభినిర్ఘోషో జ్ఞాయతే పయసో హ్రదాత్ ।
ఏవం నాదః ప్రయోక్తవ్యః సింహస్య రుదితం యథా ॥

<u>సుగుణ</u> : వేదమంత్రములను పఠించువాని కంఠధ్వని మేఘధ్వనివలె సుస్పష్టముగను, చెరువులోని నీటిని బిందెతో ముంచి తీయునపుడు వినిపించు ధ్వనివలె మధురముగను, సింహగర్జనవలె గంభీరముగను ఉండవలెను.

72. మాసే భాద్రపదే మేఘాః శబ్దం కుర్వన్తి యాదృశమ్ ।
ఏవం గహ్వర మాసాద్య "శుక్రం దుదుహ్రే" దర్శనమ్ ॥

<u>సుగుణ</u> : భాద్రపద మాసమందలి మేఘములు చేయు శబ్దములవలె హృదయగహ్వరం నుండి వర్ణములను పలుకవలెను.

ఉదాహరణలు :

శుక్రం దుదుహ్రే (శు.య. 3-16)

గేహ్యాయ (శు.య. 16-44)

హ్లాదికే (ఋక్ 10-16-14)

హ్వర్షిత్ (శు.య. 1-2)

73. శాఖాయాం వానరా యద్వన్నిపతన్త్యుత్పతన్తి చ ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యా ఇహైహైషాం నిదర్శనమ్ ॥

సుగుణ : చెట్ల కొమ్మల నుండి వానరములు క్రిందకు, మీదకు గెంతునట్లు, మంత్రోచ్చారణయందు ఉదాత్తానుదాత్త స్వరితస్వరములతో వర్ణములు స్పష్టముగ పలుకవలెను.

ఉదా : ఇహైహైషామ్................(శు.య. 10-32).

74. కుక్కుటః కామలుబ్ధో యః కకారద్వయముచ్చరేత్ ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః కుక్కుటోసీతి దర్శనమ్ ॥

సుగుణ : కామాతురయగు "కోడి" కొక్కొ అనుచు కకార ద్వయమును పలుకునట్లుగ, అక్షరోచ్చారణము అత్మీయముగ ఉండవలెను.

ఉదా: కుక్కుటో౽ సి ... (శు.య. 1-16)

75. యథా పుత్రవతీస్నేహాచ్చుమ్బతే నిజమౌరసమ్ ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః "యుఞ్జాన" ఇతి దర్శనమ్ ॥

సుగుణ : పుత్రవతియగు స్త్రీ తన బిడ్డను, తనపెదవులను గుండ్రముగ దగ్గరకు చేర్చి ముద్దుపెట్టుకొనునట్లు, వర్ణోచ్చారణమంత స్పష్టముగ ఉండవలెను.

ఉదా : యుఞ్జానః (శు.య. 11-1)

పంచమాక్షరమగు ఞాతో సవర్గీయ జకారమును చేర్చి పలుకుటలో పెదిమలను దగ్గరగ చేర్చి స్పష్టముగ పలుకవలెను.

76. వడవా చ హయం దృష్ట్వా యోనిం వికురుతే యథా ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః "సదున్దుభే" నిదర్శనమ్ ॥

సుగుణ : కామాతురయగు ఆడగుఱ్ఱము, మగ గుఱ్ఱమును చూడగనే తన యోని భాగమును విస్తరింపచేయునట్లు, అయా వర్ణములను పలుకుటలో వక్త ఉచ్చారణావయవములను సంకోచ, వికసనములు చేయుచు శ్రావ్యముగ మంత్ర పఠనము చేయవలెను.

ఉదా: స దున్దుభే (శు.య.29-56)

77. దుర్దురోదరదేశౌ తు ప్రఫుల్లేతే పునర్యథా ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః అపాంఫేనే నిదర్శనమ్ ॥

సుగుణ : మండూకము (కప్ప) గాలిని పీల్చి ఉదరము పూరించి వదులునట్లు, అక్షరములను పలుకునపుడు సక్రమముగ గాలిని పీల్చి వదలుచు, మంత్రమును పఠించవలెను.

ఉదా : అపాంఫేనే ... (శు.య. 19-71)

78. యథా భారభరా క్రాన్తా నిశ్వసన్తి నరా భువి ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః అద్భ్యః సమ్భృత ఇత్యపి ॥

సుగుణ : లోకమందు, బరువులను మోసి దింపుకొను వ్యక్తులు ఉచ్ఛ్వాస నిశ్వాసములను ఎట్లు వదులుచుందురో అట్లే ఆయా పదములందలి వర్ణములను పలుకవలెను.

ఉదాహరణ : అద్భ్యఃసమ్భృతః .... (శు.య. 31-17)

79. యథా కామాతురా నారీ శబ్దం కుర్యాద్దినే దినే ।
తచ్ఛబ్దం కురుతే ప్రాజ్ఞః సిం ల్హహ్యాసి నిదర్శనమ్ ॥

సుగుణ : కామాతురయగు స్త్రీ ఉస్సురుస్సురని ధ్వనిచేయునట్లు, హకారాది వర్ణములను అప్రయత్నపూర్వకముగ ఉచ్చరించవలెను.

ఉదాహరణ : సిం ల్హహ్యాసి.............. (శు.య. 5-12)

80. పక్షౌ వితత్య ఖే గృధ్రో భ్రాన్త్వా సంకుచ్య తిష్ఠతి ।
ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః వార్ధ్రీనసో నిదర్శనమ్ ॥

సుగుణ : గ్రద్ధ రెక్కలను విప్పి, ఆకాశమున తిరిగి, చెట్టుపై దిగి, మరల ఎగురుటకు రెక్కలు మడిచి, అవయవములను దగ్గరగ తీసుకొని సిద్ధముగ నున్నట్లే, వర్ణములను ఉచ్చరించుటలో మన అవయవములను సన్నద్ధము చేసికొని, (అక్షరములను) మంత్రములను పఠించవలెను.

ఉదాహరణ : వార్ధ్రీనసః ..... (శు.య. 24-39)

81. రఙ్గేచైవ సముత్పన్నే నో గ్రసేత్ పూర్వమక్షరమ్ ।
స్వరం దీర్ఘం ప్రయుఞ్జీతపశ్చాన్నాసిక్యముచ్చరేత్ ॥

సుగుణ : రంగవర్ణోచ్చారణ చేయవలసి వచ్చినపుడు పూర్వ వర్ణమును లోపింపచేయరాదు. ఉపధయగు అచ్చును దీర్ఘముగ పలికి, తరువాత అనునాసికత్వమును పలుకవలెను.

82. యథా సౌరాష్ట్రికా నారీ అరా ఽ ఇత్యభిభాషతే ।
ఏవం రఙ్గః ప్రయోక్తవ్యః జకార పరివర్జితః ॥

సుగుణ : పూర్వశ్లోకమునకిచట ఉదాహరణ చెప్పుచున్నారు.

సౌరాష్ట్ర దేశపు స్త్రీ 'అరా ఽ' అని ఎట్లు పలుకునో ఆ విధముగనె, జకారము మినహా, మిగిలిన పంచమాక్షరములను, ముఖ్యముగ మకార, నకారములకు అనునాసికత్వమును చెప్పవలెను.

83. ద్విమాత్రికో మాత్రికో వాపి నాసికామూలం సమాశ్రితః ।
అన్తే ప్రయుజ్యతే రఙ్గః పఞ్చమైః సర్వనాసికః ॥

సుగుణ : ఏకమాత్రిక, ద్విమాత్రికమగు అచ్చుపై వచ్చెడి అనుస్వారను (మకారమును/నకారమును) నాసికామూలమునుంచి పలుకవలెను. రంగవర్ణమగు వర్గ పంచమాక్షరమును పూర్తిగా ముక్కుతో (నాసికతో) పలుకవలెను.

ఉదా : ద్విమాత్రికకు శత్రూ ఽ॥రప..... (కు.య. 7-37)

ఏకమాత్రికకు - యామైరయ ఽ శ్చన్ద్రమసి ॥ (కు.య. 2-28)

84. అనన్తరం మకారస్య యో రఙ్గస్తత్ర రజ్యతే ।
సర్వానునాసికం విద్యాదేషా మన్యోపధానికా ॥

సుగుణ : పదాన్తమందలి మకారము తర్వాత వచ్చెడి రఙ్గోచ్చారణమును సర్వానునాసికముగా చెప్పవలెను. ఇట్టి రఙ్గవర్ణమును 'ఉపధానికా' అనియందురు.

85. యరలవాః శషసహా అష్టైతే చోపధానినః ।
వర్గాన్తే రజ్యతే యస్తు సర్వైః సర్వానునాసికః ॥

సుగుణ : యరలవ (అన్తస్థవర్ణములు), శషసహ (ఊష్మవర్ణములు) ఈ ఎనిమిది అక్షరములను "ఉపధానీ" అని అందురు.

ఉపధకు అనునాసిక్యమును కలిగించు వర్ణము "ఉపధానీ" అనబడును.

ఈ ఎనిమిది అక్షరములు వర్గపంచమాక్షరముతో సంయుక్తమైనచో, అచట సర్వానునాసికోచ్చారణము వచ్చును. దీనిని 'ఉపధానికా' అని అందురు.

ఉదా : స ళ్శివేన[1]..... (శు.య. 2-24), యజ్ఞపతి ళ్సుధాతు (శు.య. 1-12), శత ళ్హిమా (శు.య. 3-18), అక్తా ళ్గృహవిషా (శు.య. 2-22), హవ్య ళ్రక్ష (శు.య. 1-4),

పదాన్త మకారముకంటే పదాది య,ల,వ, పరమగునపుడు వీనికి ద్విత్వము, పూర్వస్వరమునకు అనునాసిక్యమువచ్చును.

త ళ్ల్లోకమ్ (శు.య. 20-25), స ళ్వ్వపాయ (శు.య. 1-28)

నకారముతో రంగమును పలుకునపుడు అర్ధానుస్వారానునాసికతతో పలుకవలెను.

ఉదా : అహీ ళ్ శ్చ (శు.య. 16-5),

అన్యా ళ్ స్త (శు.య. 17-11)

ఈ విధముగ రంగ, ఉపధానికలను గుర్తించి పదాన్తమందలి అనునాసిక్యతను పలుకవలెను.

86. నస్త ఉత్పద్యతే రఙ్గః కాంస్యేన సమనిస్వనః ।
మృదుశ్చైవ ద్విమాత్రః స్యాద్ వృష్ణిమా ళ్ ॥ఇవ దర్శనమ్॥

సుగుణ : రంగ, అనునాసిక్యములు నాసికాగ్రభాగమున ఉత్పన్నమగును. ఉచ్చారణ ధ్వని కంచుమ్రోగినట్లు స్పష్టముగను, మృదువుగను, ద్విమాత్రికమునై, యుండును.

ఉదాహరణ : వృష్ణిమా ళ్ఇవ॥ (శు.య. 7-40).

87. యాదృశీ రత్నవర్ణాభా జపాయాః కుసుమే యథా ।
తాదృశం రఞ్జయేద్వర్ణం ప్రాన్తే నాసిక్యమాచరేత్ ॥

సుగుణ : జపాకుసుమము రక్తకాంతులీనునట్లు, ఉపధా స్వరముయొక్క కొసభాగమునుండి అర్ధమాత్రాకాలికమగు అనునాసికత్వముతో రఙ్గవర్ణోచ్చారణము చేయవలెను.

ఉదాహరణ : మాళ్ళస్పచన్యా.....(శు.య. 25-36)

88. లాక్షారక్తం యథా తోయం నకారాన్త పదం తథా ।
సర్వం రఙ్గం విజానీయాచ్ఛత్రూనితి నిదర్శనమ్ ॥

సుగుణ : లక్కఎరువుగల్గిన జలములవలె, నకారాన్తపదము కూడ సర్వానునాసికోచ్చారణ కలిగిన రంగ వర్ణమగును.

ఉదా : జహి శత్రూ ళ్ళ ॥రప........................ (శు.య. 7-34).

(శత్రూన్, పరిధీన్, క్రతూన్, వనస్పతీన్ -వీనికంటె అచ్చుపరమగుచో నకారము రేఫగ మారును. ఉపధకు అనునాసిక్యం వచ్చును. (శు.య. ప్రా 3-142).

89. లుప్తే నకారే యత్స్వారం రఙ్గన్తి శౌనకాదయః ।
ఏవం రఙ్గం విజానీయా న్నాభ్యాఽఽసీన్నిదర్శనమ్ ॥

సుగుణ : శౌనకాది ఋషుల మతమున, పదాన్తనకారము లోపించినను, తత్పూర్వమందున్న స్వరమునకు సర్వానునాసిక్యము వచ్చి, రఙ్గవర్ణముగ ఉచ్చరించబడును.

ఉదా : నాభ్యా ఆసీదన్త .... (శు.య. 31-13) ఈ మంత్రము నందలి "లోకా ళ్ళ॥ అకల్పయన్".

90. పఞ్చరఙ్గాః ప్రవర్తన్తే ఘాత, నిర్ఘాత వజ్రిణః ।
అహిణః ప్రహిణో జ్ఞేయ అ ఇ ఉ ఋ ఓ దర్శనమ్ ॥

సుగుణ : పదాన్తరంగ వర్ణముకంటే పరమందుండు స్వరము అకార, ఇకార, ఉకార, ఋకార, ఓకారములనాధారముగ, క్రమముగ రంగవర్ణమునకు ఘాత, నిర్ఘాత, వజ్రి, అహిణ, ప్రహిణయని ఐదుపేర్లను చెప్పిరి.

రంగవర్ణముకంటె ఉత్తరపదాదియందు —

అకారమున్నచో అది "ఘాత". ఉదా : దేవా ళ్ళుఅసాదః (శు.య. 22-17)

ఇకారమున్నచో అది "నిర్ఘాత". ఉదా : దేవా ళ్ళుఇదేషిః (శు.య. 23-16)

ఉకారమున్నచో అది "వజ్ర". ఉదా : దేవా ళ్ళుఉపాగాః (శు.య. 5-3)

ఋకారమున్నచో అది "అహిణ". ఉదా : దేవా ళ్ళుఋతుభిః (శు.య. 18-33)

ఓకారమున్నచో అది "ప్రహిణ". ఉదా : అమిత్రా ళ్ళుఓపతాత్ (శు.య. 13-12)

91. **యథా వ్యాఘ్రీ హరేత్పుత్రాన్ దంష్ట్రాభిర్నచ పీడయేత్ ।**
భీతా పతన భేదాభ్యాం తద్వద్వర్ణా న్ప్రయోజయేత్ ॥

సుగుణ : ఆడపులి తన పిల్లలను ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు మార్చునపుడు, వానిని నోటితో కరచుకొని తీసుకొని వెళ్ళును. అట్లు పట్టుకొనునపుడు ఆ పిల్లలు నోటినుంచి జారి క్రిందపడరాదు. అట్లని నోటిలోని పిల్లలకు పళ్ళుగుచ్చుకొని బాధ కలుగరాదు. ఆ విధముగ పులి తన పిల్లలను చాలా జాగ్రత్తగా పట్టుకొనును.

ఆ విధముగనె మంత్ర పఠనము చేయునపుడు అక్షరములను అతిగ తేల్చి పలుకరాదు. అట్లని, మిక్కిలిగ నొక్కి నొక్కి (ఒత్తి ఒత్తి) పలుకరాదు.

ఉచ్చారణమెల్లప్పుడు స్పష్టముగ, సుఖకరముగ శ్రావ్యమై యుండవలెను.

92. **మధురం చ న చావ్యక్తం వ్యక్తం చాపి న పీడితమ్ ।**
సనాథస్యేవ దేశస్య న వర్ణాః సఙ్కరం గతాః ॥

సుగుణ : రాజు తన పాలనయందు వర్ణ సాంకర్యము లేకుండునట్లు అన్ని కులముల వారిని, వారి వారి హద్దులలో నుంచి పాలించునట్లు, వక్తయు లఘూచ్చారణ, పీడనాదులతో వర్ణ (అక్షర) సాంకర్యము లేకుండ, అన్ని అక్షరములను ఆయాస్థానములనుండి, యథోచితమగు కరణప్రయత్నాదులతో, మృదుమధుర గంభీర స్వరముతో శ్రవణపేయమగునట్లు పలుకవలెను.

పదాధికార - ప్రకరణము

అవతారిక : ఈ క్రింద పది శ్లోకములలో, పదోచ్చారణ యందలి విశేషములను వివరించుచున్నారు.

93. యథా సుమత్తనాగేన్ద్రః పదాత్పదం నిధాపయేత్ ।
ఏవం పదం పదాద్యన్తం దర్శనీయం పృథక్ పృథక్ ॥

సుగుణ : మదించిన ఏనుగు నడుచునపుడు పాదములను (పదములను) నిలకడగా హుందాగా ముందునకెట్లు వేయునో అట్లే వక్త ప్రతిపదమును స్పష్టముగ, నిలకడగ, తొట్రుబాటు లేకుండ, పదమునకు పదమునకు మధ్య ఏకమాత్రా కాలవిరామముతో ధైర్యముగ, ఆత్మవిశ్వాసముతో పలుకవలెను.

అవతారిక : ఇపుడు అధమ పాఠకుల (వేదపఠనమునకు అనర్హులగువారియొక్క) లక్షణములను వివరించుచున్నారు.

94. గీతీ శీఘ్రీ శిరఃకంపీ యథా లిఖిత పాఠకః ।
అనర్థ జ్ఞోఽల్పకణ్ఠశ్చ షడేతే పాఠకాధమాః ॥

సుగుణ : ఈ క్రింది లక్షణములు గల్గినవారు పాఠకాధములు.

1. గీతీ : పదములలోని అక్షరములను సంగీత పద్ధతిలో సాగదీసి పలుకువాడు.

2. శీఘ్రీ : పదమునకు పదమునకు మధ్యనుండవలసిన కాలవ్యవధానము కన్న తక్కువ కాలములో తొందరగా దృతవృత్తిలో మాట్లాడువాడు.

3. శిరఃకంపీ : పదములను పలుకుచు మాటిమాటికి తలను పంకించువాడు.

4. లిఖిత పాఠకః : అనగ విషయము కంఠస్థముగ లేకుండ మాటిమాటికి పుస్తకమును చూచి పాఠము చెప్పువాడు.

5. అనర్థజ్ఞః : తను అభ్యసించు విషయము యొక్క అర్థము తెలియనివాడు, అనగ తను చెప్పు విషయముపై సంపూర్ణమైన అవగాహన, స్వాతంత్ర్యము లేనివాడు.

6. అల్పకంఠః : సుస్పష్టముగ పలుకుటకు యోగ్యమగు కంఠములేనివాడు. అనగ కీచుగొంతుకయో, బొంగుర గొంతుకయో కలిగి వినువారికి అసహ్యము కలుగునట్లు మాట్లాడువాడు.

పైయారు లక్షణములలో ఏ ఒక్కటియున్నను, ఆ వ్యక్తి 'అధమ పాఠకుడు' అని చెప్పబడును.

అవతారిక : ఇపుడు ఉత్తమ పాఠక లక్షణములను చెప్పుచున్నారు.

**95. మాధుర్యమక్షరవ్యక్తిః పదచ్ఛేదస్తు సుస్వరః ।
ధైర్యం లయసమర్థం చ షడేతే పాఠకే గుణాః ॥**

<u>సుగుణ</u> : ఈ చెప్పబోవు ఆరు లక్షణములు గల పాఠకుడు ఉత్తమ పాఠకుడగును.

1. పాఠకునకు శ్రావ్యమగు కంఠముండవలెను.

2. అక్షరములను స్పష్టముగ పలుకగల శక్తియుండవలెను.

3. మధురమగు కంఠస్వరమును కలిగియుండవలెను.

4. ధైర్యముతో అనగ తొట్రుబాటు, తడబాటులేని ఉచ్చారణ కలిగి యుండవలెను.

5. దీర్ఘ సమాసపదములను చక్కగ విడమర్చి, బోధపడునట్లు పలుకగల ప్రజ్ఞ యుండవలెను.

6. ఉచ్చారణ లయబద్ధమై, ఉదాత్తానుదాత్తస్వరితాది స్వరములను సక్రమముగ గుర్తించి పలుకగల నేర్పరియై యుండవలెను.

పైన చెప్పిన ఈ ఆరు లక్షణములుగల పాఠకుడు ఉత్తమ పాఠకుడనబడును.

అవతారిక : వేదాధ్యాయి (పండితుడు) నుండి ఎవరు ఏమికోరుకుందురో చెప్పుచున్నారు.

**96. ఆచార్యాః సమమిచ్ఛన్తి పదచ్ఛేదం తు పణ్డితాః ।
స్త్రియో మధురమిచ్ఛన్తి విక్రుష్టమితరే జనాః ॥**

<u>సుగుణ</u> : వేదసంహితాధ్యయనము చేసిన శిష్యుని నుండి ఆచార్యుడు (గురువు) సమము (సమత్వమును) కోరుకొనును.

పండితులు, మంత్రమునకు పదపాఠము, అర్థజ్ఞానమును మాత్రమే కోరుకొందురు.

స్త్రీలు మధురము శ్రావ్యమగు పలుకుబడిని కోరుకొందురు.

మిగిలినవారు మంత్రోచ్చారణము (అది ఎట్లున్నను సరే) మాత్రము కోరుకొందురు.

సమత్వము : మంత్రపాఠము, పద, క్రమపాఠములు, ప్రతిపదార్థం పదవ్యుత్పత్తి, ఉదాత్తాది స్వరజ్ఞానము, సంపూర్ణ వ్యాకరణ జ్ఞానము - వీనినన్నిటిని కలిగియుండుటను సమత్వమందురు.

పదచ్ఛేదము : మంత్రపాఠమునకు పదచ్ఛేదము చెప్పి, ప్రతిపదార్థము చెప్పగల పరిమిత జ్ఞానమున్నచాలును. వ్యాకరణాది విశేష విషయజ్ఞానమక్కరలేకుండుట.

97. ఆవర్తతే పదం యచ్చ ద్విస్త్రి రామ్రేడితం హి తత్‌।
యథా చ ధామ్నే ధామ్నే చ యజుషే యజుషేఽ పి చ ॥

<u>సుగుణ :</u> మంత్రమునందు ఒకే పదము రెండు లేక మూడు పర్యాయములు ఆవృత్తమైనచో (వరుసగ చెప్పబడినచో) అందలి పూర్వపదమును ఆమ్రేడితమందురు.

ఉదా : ధామ్నేధామ్నే, యజుషే యజుషే (శు.య. 1-30)

ప్ర ప్ర వయమమృతే (శు.య. 27-42)

హవిష్కృదేహి హవిష్కృదేహి (శు.య. 1-15)

వీనిలో ముందున్న ధామ్నే, యజుషే, ప్ర, "హవిష్కృదేహి" అనునవి ఆమ్రేడితములనబడును.

98. హీయతే వర్ధతే వాపి పదం యచ్చ కృశోదరమ్ ।
ఉపచారస్సవిజ్ఞేయః ఉభే సుశ్చన్ద్ర దర్శనమ్ ॥

<u>సుగుణ :</u> రెండు పదములు కలసినపుడు (సంధి లేక సమాసములందు) అచట వర్ణాధిక్యముగాని, వర్ణలోపముగాని, వర్ణన్యూనతగాని కల్గినచో దానిని "ఉపచార" మందురు.

ఉదాహరణ : సు + చన్ద్ర - సుశ్చన్ద్ర ఇచట శకారాధిక్యము (శు.య. 15-43)

విశ్వతీ + ఇవ - విశ్వతీవ ఇచట ఇకార లోపము

వృష్టిమాన్ + ఇవ - వృష్టిమా ఀ ॥ఇవ (శు.య. 7-40)

ఇచట పూర్వపదాన్తనకారలోపము, ఉపధాస్వరమున కానునాసిక్యము. రంగ వర్ణోచ్చారణము.

ఈ విధమగు మార్పులన్నిటికి "ఉపచారము" అని సాంకేతిక వ్యవహారము.

99. ప్రథమే న షకారేణ సకారేణైవ సంయుతమ్ ।
ఏతత్ స్వరం సమాసాద్య అగ్నిష్వాత్తా నిదర్శనమ్ ॥

సుగుణ : పదపాఠమందలి సకారము సంహితలో షకారముగ మారుటను చెప్పుచున్నారు.

ప్రథమే = పదపాఠమందలి తొలివర్ణము. పదపాఠమందు తొలియక్షరము సకారమైనను, ఆ సకారము తత్పూర్వ పదాన్తమందలి అచ్చునిమిత్తముగ సంహితాపాఠములో షకారముగ మారును.

ఉదా :: అగ్నిః స్వాత్తాః। - అగ్నిష్వాత్తాః (శు.య. 19-58)

(భావిభ్యః సష సమానపదే - (శు.య. ప్రా 3-53)

100. ప్రథమే న తకారేణ థకారేణైవ సంయుతమ్ ।
ఏతత్స్వరం సమాసాద్య అధిష్ఠానం నిదర్శనమ్ ॥

సుగుణ : పదపాఠమందు పదాదియందున్న 'థ'కారము, సంహితలో తత్పూర్వపదాన్తమందలి స్వరము నిమిత్తముగ ఠకారముగ మారును.

అధి స్థానమ్ - అధిష్ఠానమ్ ॥

ఇచట సకారథకారములు షకార ఠకారముగ మారినవి.

101. ప్రథమే న ణకారేణ నకారేణైవ సంయుతమ్ ।
ఏతదక్షరం సమాసాద్య త్రిణవేతి దర్శనమ్ ॥

సుగుణ : పదపాఠమందు పదాదియందున్న 'న'కారము, సంహితలో తత్పూర్వ పదాన్తమందలి స్వరము నిమిత్తముగ (అచ్చుకారణముగ) ణకారముగ మారును.

ఉదా :: త్రి నవ - త్రిణవత్రయు (శు.య. 10-14)

(ఋషరేభ్యో నకారో ణకారః సమానపదే. శు.య.ప్రా 3-84)

102. ప్రథమే నైవ రఙ్గేణ నకారేణ చ సంయుతమ్ ।
ఏతద్రక్షితమాసాద్య వృష్టిమా ఀ ॥ఇవ దర్శనమ్॥

<u>సుగుణ :</u> పదపాఠమందలి పదాన్త నకారమునకు 'రంగ' సంజ్ఞ లేదు. కాని సంహితలో ఈ పదముకంటె పరమగు పదాదియందు అచ్చునిమిత్తముగ, నకారలోపము అర్ధానుస్వార, ఉపధాస్వరమునకు అనునాసిక్యమువచ్చి, ఉపధాస్వరముపై "రంగ" సంజ్ఞ వచ్చును.

ఉదాహరణ : వృష్టిమాన్ ఇవ - వృష్టిమా ఀ ॥ ఇవ (శు.య. 7-40)

(అకారోపధో యకారమ్ (శు.య. ప్రా 3-143)

అనునాసిక ముపధా ప్రాగన్తస్థాయాః (శు.య.ప్రా 3-131)

యవయోః స్వరమధ్యేలోపః (శు.య. ప్రా 4-125)

అథ ప్రకీర్ణాని

అథ సప్తవిధాః సంయోగపిణ్డాః। అయఃపిణ్డో ఊర్ణా పిణ్డో జ్వాలాపిణ్డో, దారుపిణ్డో మృత్పిణ్డో వాయుపిణ్డో వజ్రపిణ్డ శ్చేతి ॥

ప్రస్తావన : కకారాది హకారాన్తము వరకుగల వర్ణరాశిని హల్లులనుచున్నాము. ఇందులో, అనునాసికలు, అన్తస్థలు, ఊష్మలు, ఇవికాక మిగిలినవి అని ప్రధానముగ నాలుగు విధములు. ఇవిగాక పూర్ణానుస్వారము, జిహ్వామూలీయము, ఉపధ్మానీయము ఇవి కూడ హల్లులుగనె వ్యవహరింపబడును. ఈసప్త విధములగు హల్లులు వానిలో అవి సంయోగము చెందుచు, అచ్చును ఆశ్రయించుకొని యుండును. ఈ విధమగు సంయోగమును పారిభాషికముగ 'పిండ'మందురు. అట్లే ద్విరుక్తమై ఏర్పడ్డ వర్ణముల రెండింటిని "యమ వర్ణములని అందురు. (యమ=యుగళము). ఇట్టి సంయోగములచే నేర్పడిన పిండములకు ప్రత్యేకమగు పేర్లు కలవు. అవి ఏడురకములు. వానిని వివరించుచున్నారు.

1. అయఃపిణ్డము 2. దారు పిణ్డము 3. ఊర్ణా పిణ్డము 4. జ్వాలాపిణ్డము 5. మృత్పిణ్డము 6. వాయుపిణ్డము 7. వజ్రపిణ్డము.

ఇకనిపుడు వీని లక్షణములను చెప్పుచున్నారు.

103. యమాన్విద్యాదయః పిణ్డాన్ సాన్తస్థాన్ దారుపిణ్డకాన్ ।
అన్తస్థయమవర్ణం తమూర్ణపిణ్డం వినిర్దిశేత్ ॥

సుగుణ : ఒక హల్వర్ణము ద్విరుక్తమై వేరొక హల్లు, అచ్చుతో కూడియున్న సంయుక్త సముదాయమును అయఃపిండమందురు.

ఉదాహరణ : రుక్‌క్మః (క్‌క్‌మ సంయోగము)/(శు.య. 12-1)

అన్తస్థవర్ణముతో వేరొక హల్వర్ణము కూడియున్నచో ఆ సంయుక్త సముదాయమును 'దారుపిండ'మందురు.

ఉదాహరణ : బిల్మినే (లకారమకార సంయోగము) (శు.య. 16-35)

యమ, అన్తస్థవర్ణములకంటె భిన్నమగు హల్లులు, తమలో తము సంయోగము చెందగ ఏర్పడు సముదాయము "ఊర్ణపిండ"మందురు.

ఉదాహరణ : పాశై స్త్మన్యా (సకార తకార మకార సంయోగం) (శు.య. 20-45)

104. అన్తస్థయమ సంయోగే విశేషో నోపలభ్యతే ।
అశరీరం యమం విద్యాదన్తస్థం పిణ్డనాయకమ్ ॥

సుగుణ : అన్తస్థయమవర్ణముల సంయోగమున ప్రత్యేక విశేషములు లేవు. అనగ అట్టి సంయోగమునకు ప్రత్యేకమగు పేరుపెట్టు నవకాశములేదు. దానిని అయః పిండముగనో, దారుపిణ్డముగనో భావించదగును.

ఉదా : సమ్యక్... (దారుపిణ్డము) సమ్మ్యక్ (అయఃపిణ్డము)

105. జ్వాలాపిణ్డాన్సనాసిక్యాన్ సానుస్వారాంస్తు మృణ్మయాన్ ।
సోపధ్మానాన్వాయుపిణ్డాన్ జిహ్వామూలే తు వజ్రిణః ॥

సుగుణ : నాసిక్యవర్ణములకు (ఙ ఞ మ ణ న) ఇతర వ్యంజన సంయోగమున్నచో, దానిని 'జ్వాలాపిణ్డ'మందురు.

ఉదా : బ్రహ్మ, వహ్ని, కృష్ణ.

పూర్ణానుస్వారమునకు ఇతర వ్యంజనములతో నుండు సంయోగమును 'మృత్పిణ్డ' మందురు.

యామైరయ ౹ శ్చక్ర, లోకా ౹ అకల్పయన్ ఇవి ఉదాహరణలు.

ఉపధ్మానీయముతో ఇతర వ్యఞ్జనములయొక్క సంయోగమును 'వాయు' పిణ్ణమందురు.

ఉదాహరణ : యాఫఃలినీః (ఃఫ) - ద్వ్యాప్సితా (శు.య. 2-11)

జిహ్వామూలీయముతో కూడియున్న వ్యంజన సముదాయమును 'వజ్ర పిణ్డ'మందురు.

ఉదాహరణ : దివఃకకుత్ (శు.య. 3-12).

స్పష్టముగ తెలియుటకు మరికొన్ని ఉదాహరణలు.

అయఃపిణ్డము : అగ్గ్ని (శు.య. 23-17). తన చ్చ్మిః (శు.య.1-4) ఫలిక్క్రీః, యక్క్నా (శు.య. 39-8)

దారుపిణ్డము : అశ్శ్వః (శు.య. 24-1), సూర్య్యః (శు.య. 3-9) బిల్ల్మినే (శు.య. 16-35), విశ్వజనస్య (శు.య. 5-28), వీర్ర్యమ్ (శు.య. 19-9)

ఊర్ణాపిణ్డము : అశ్మ్మన్ (శు.య. 17-1); కృష్ణ్ణః (శు.య. 2-1) అమాష్మ్మిన్ (శు.య. 17-2); అస్మ్మిన్ (శు.య. 3-1); కుక్క్కుటః (శు.య. 1-16)

జ్వాలాపిణ్డము : బ్రహ్మ (శు.య. 13-3), వహ్నితమమ్ (శు.య. 1-8). గృహ్ణామి (శు.య. 9-2)

మృత్ పిణ్డము : తాల్హసవితుః (శు.య. 17-74), స ౹ స్థామ్ (శు.య 19-29) లోకా ౹ అకల్పయన్ (శు.య. 31-13)

వాయు పిణ్డము : యాఃఫలినీః (శు.య. 12-29)

వజ్ర పిణ్డము : ఋక్ష్మామయోః (శు.య. 4-9), ఇష్క్కృతి (శు.య. 12-83) దివఃకకుత్ (శు.య. 3-12), మొదలగునవి.

అవతారిక : ఈ విధముగ సప్తవిధ సంయోగ పిణ్డములను వివరించి, ఇకనిపుడు వర్ణ సమామ్నాయ విశేషములను చెప్పుచున్నారు.

ఏతే కకారాదయో మకారావసానాః కృష్ణాః
పఞ్చవింశతిః స్పర్శాః వ్యాఖ్యాతాః శనైశ్చరదేవత్యాః ॥
చత్వారో౨_న్తస్థా యరలవాః కపిలవర్ణాః అగ్నిదేవత్యాః ।
చత్వార ఊష్మాణః శషసహా అరుణవర్ణాః ఆదిత్యదేవత్యాః ॥
ఏవం త్రయస్త్రింశద్ వ్యఞ్జనానీతి ॥

సుగుణ : కకారాదిగ మకారాన్తమువరకు గల ఇరువది ఐదు హల్లులను 'స్పర్శ' వర్ణములందురు. ఇవి కృష్ణవర్ణములు. వీనికి శని అధిదేవత.

యరలవ - అను ఈ నాలుగు 'అన్తస్థలు' అని అనబడును. ఇవి కపిల వర్ణములు. ఆదిత్య దేవతాకములు.

శషసహ - అను ఈ నాలుగు 'ఊష్మల'నబడును. ఇవి అరుణ వర్ణములు. ఆదిత్య దేవతాకములు.

అవతారిక : ఈ విధముగ ముప్పదిమూడు హల్లులగురించి వివరించిరి. ఇకనిపుడు వర్ణోచ్చారణకు వలయుస్థాన, కరణ, ప్రయత్నములలో ముందుగ కరణము గురించి వివరించుచున్నారు.

చతుర్విధం కరణం స్పృష్టమస్పృష్టం సంవృతం వివృతం చేతి ॥
స్పృష్టాః స్పర్శాః । అస్పృష్టా అన్యే । సంవృతా ఘోషాః
వివృతా అఘోషాః।
వింశతిఃఘోషాస్తే గజడదబా ఘ ఝ ఢ ధ భా
ఙ ఞ ణ న మ యరలవా హకారశ్చేతి ॥
త్రయోదశా ఘోషాస్తే కచటతప ఖఛఠథఫ శషసాశ్చేతి ॥

సుగుణ : కరణము 1) స్పృష్టము 2) అస్పృష్టము 3) సంవృతము 4) వివృతము అని నాలుగు విధములు. అందు

అ) స్పర్శవర్ణములు స్పృష్టములు

ఆ) మిగిలినవి అస్పృష్టములు

ఇ) ఘోషవర్ణములు సంవృతములు

ఈ) అఘోషవర్ణములు వివృతములు

ఉ) ఘోషవర్ణములు - ఇవి ఇరువది. అవి గ జ డ ద బ ఘ ఝ ఢ ధ భ (వర్గ తృతీయ చతుర్థ వర్ణములు - 10) ఙ ఞ ణ న మ (అనునాసికలు 5), యరలవ (అన్తస్థలు), హకారము

(ఊ) అఘోషవర్ణములు - ఇవి పదమూడు.

కచటతప, ఖఛఠథఫ (వర్గ ప్రథమ, ద్వితీయ వర్ణములు 10)

శ ష స (ఊష్మలు 3)

అవతారిక : ఇకనిపుడు ముఖగోళమందలి వర్ణోచ్చారణ స్థానముల గురించి చెప్పుచున్నారు. సాధారణముగా వర్ణ సమామ్నాయమును పదిభాగములుగా చెప్పిరి. ఇపుడు వానిని వివరించుచున్నారు.

1. దశధా వర్ణాభవన్తి । ఔరస కణ్ఠ్యమూర్ధన్య దన్త్యోష్ఠ్య
తాలవ్య దన్తమూలీయ జిహ్వామూలీయ యమానుస్వారాశ్చేతి ॥
తత్ర ద్వావౌరసౌ హ్వ ఇతి హ్మఇతి ॥ (1)
త్రయః కణ్ఠ్యా అ ఆ ఆ^3 ఇత్యవర్ణ హకారవిసర్జనీయా ఇతి ॥2॥
మూర్ధన్యాః షట్ టఠడఢణషా ఇతి ॥ (3)
నవ తాలవ్యాః । ఇఈ ఈ^3 - ఇతీవర్ణః చఛజఝఞయశా ఏకారశ్చేతి ॥ (4)
అష్టౌ దన్త్యాః ఌ ౡ ౡ^3 ఇతిఌ వర్ణః తథదధన లకార సకార ఇతి ॥5॥
నవ ఓష్ఠ్యాః - ఉ ఊ ఊ^3 ఇత్యువర్ణ పఫబభమ వకారోపధ్మానీయ ఓకారశ్చేతి ॥6॥
ఏకో దన్తమూలీయో రేఫః ॥7॥
సప్తజిహ్వామూలీయాః ఋ ౠ ౠ^3 ఇతి ఋవర్ణ ≍క క ఖ గ ఘ ఙ ఇతి ॥ (8)
చత్వారోయమాః క౼ ఖ౼ గ౼ ఘ౼ ఇతి ॥9॥
అనుస్వారః (10)

<u>సుగుణ</u> : వర్ణరాశిని ఉచ్చారణ స్థానములననుసరించి పది విభాగములుగా చేసిరి. అవి 1. ఔరసములు 2. కణ్ఠ్యములు 3. మూర్ధన్యములు 4. తాలవ్యములు 5. దన్త్యములు 6. ఓష్ఠ్యములు 7. దన్తమూలీయము 8. జిహ్వామూలీయము 9. యమలు 10. అనుస్వారము.

ఇకనిపుడు వానిని వివరించుచున్నాము.

1. ఔరసములు : హకారము రెండు రకములు. 1. ఉరస్థానీయము మరియు (2) కంఠ్యము. ఇపుడు ఉరసిజమగు హకారమును చెప్పుచున్నారు. (1) అన్తస్థలతో కూడిన హకారము. హ్లాదిః । ప్రాదః। జిహ్వా॥ ఇచట హకారము ఉరసిజము. అట్లే

వర్గపఞ్చమాక్షరములతో కూడిన హకారము వహ్నిః । బ్రహ్మా॥ అహ్నాము ఇచట కూడా హకారము ఔరసమే.

2. కంఠ్యములు : అకారము, అ ఆ ఆ^3, హకారము, విసర్గ (ః). ॥

అన్తస్థవర్ణములతోను, వర్గపంచమాక్షరములతోను సంయోగము కాని హకారము.

3. మూర్ధన్యములు : ట ఠ డ ఢ ణ ష - ఇవి ఆరు అక్షరములు.

4. తాలవ్యములు : ఇ (ఇఈఈ^3) చ ఛ జ ఝ ఞ

య, శ, ఏకారము - ఇవి తొమ్మిది అక్షరములు

5. దన్త్యములు : ఌ (ఌ ౡ ౡ^3)త థ ద ధ న ల స ఇవి ఎనిమిది అక్షరములు.

6. ఓష్ఠ్యములు : ఉకారము (ఉ ఊ ఊ) ప ఫ బ భ మ వ ఓ ఉపధ్మానీయము ఇవి తొమ్మిది అక్షరములు.

7. దన్తమూలీయము : ఇది ఒక్క అక్షరము. రేఫ (ర)

8. జిహ్వామూలీయములు : ఇవి ఏడు అక్షరములు. ఋకారము (ఋ, ౠ, ౠ^3) జిహ్వామూలీయము ⨯క కఖగఘఙ ॥

9. యమవర్ణములు : కు ఖు గు ఘు ॥ ఇవి నాలుగు

10. అనుస్వారము. ఇది ఒకటి (ం).

ఈ విధముగ పదిరకములుగ విభజించబడిన వర్ణసమామ్నాయమును వివరించి, ఇక నిపుడు యమ వర్ణవిశేషములను చెప్పుచున్నారు.

106. రుక్క్మేతి ప్రథమో జ్ఞేయః సక్థ్నా ఇత్యపరో భవేత్ ।
విద్ద్మాతే తు తృతీయశ్చ జమ్భ్యదద్ధ్మశ్చతుర్థకః ॥

సుగుణ : ఏ వర్గ పంచమాక్షరముతోనైనను, అపంచమమగు ఇతర స్పర్శసంయోగము చెందగ, ఆ స్పర్శ వర్ణం ద్విరుక్తమగును. అట్లు అధికముగ వచ్చిన అక్షరమును 'యమ' వర్ణమందురు.

ఆ యమ వర్ణము వర్గ ప్రథమాక్షరమగుచో, అయమను 'ప్రథమయమ' అందురు. అది వర్గద్వితీయాక్షరమగుచో, అది 'ద్వితీయయమ' యగును. ఇట్లే తృతీయ, చతుర్థయములను తెలియవలెను.

ఈవిధముగ 'యమ' వర్ణములు నాలుగు రకములు.

ఉదాహరణ : రుక్క్మః ఇచట కకారము మకారముతో సంయోగము చెందగ (రుక్ + మ - రుక్క్మః) మరియొక కకారము (యమ వర్ణము) ఉత్పన్నమయ్యెను. కకారము వర్గ ప్రథమాక్షరము కనుక, ఈ యమ వర్ణము ప్రథమ యమ అనబడును.

ఇట్లే సక్థ్థ్నా ఇచట థకారము వర్గ ద్వితీయాక్షరముకనుక 'థ' ద్వితీయ యమ.

ఇట్లే 'విద్ద్మా' ఇచట 'ద' కారము వర్గ తృతీయాక్షరము, కనుక 'ద' కారము తృతీయ యమ.

మరియు "దధ్ధ్మః' ఇచట 'ధ' కారము వర్గ చతుర్థాక్షరము కనుక 'ధ' కారము చతుర్థయమ వర్ణమగును.

అవతారిక : యమాక్షరముల యొక్క అంగత్వము చెప్పుచున్నారు.

107. అపఞ్చమైస్త్వైకపదే సంయుక్తం పఞ్చమాక్షరమ్ ॥

ఉత్పద్యతే యమస్తత్ర సోఽఙ్గం పూర్వాక్షరస్య హి ॥

సుగుణ : సమానపదమందు వర్గపంచామాక్షరముతో అపంచమాక్షరము సంయోగము చెందగ 'యమ' వర్ణము ఉత్పన్నమగును. అయమ వర్ణము తత్పూర్వమందలి స్వరమునకు (అచ్చునకు) అంగమగును. పరస్వరమునకు అంగము కాదు. ఉదా :: రుక్క్మః॥ ఇందలి మొదటికకారము (యమ) "రు" యందలి ఉకారమునకు అంగమగును. రెండవ కకారము (మతో కూడియున్నది) మకారముపైనున్న అకారమునకు అంగమగును.

108. పఞ్చమాః శషసైర్యుక్తా అన్తస్థైర్వాపి సంయుతాః ।
యమాస్తత్ర నివర్తన్తే శ్మశానాదివ బాంధవాః ॥

సుగుణ : వర్గపఞ్చమాక్షరముతో, సమానపదమున, అన్తస్థలు (యరలవ), ఊష్మ (శషసహ) వర్ణములు సంయోగము చెందినను, అచట యమవర్ణము ఉత్పన్నము కాదు.

అనగ, యరలవ, శషసహ వర్ణములకు, వర్గ పంచామక్షరములతో సంయోగమున్నను వానికి ద్విరుక్తి (యమ వర్ణజననము) లేదు.

(ఊష్మభాః పంచమేషు యమాపత్తిర్దోషః (శు.య.ప్రా 4-162)

109. చతుర్థశ్చ తృతీయేన ద్వితీయం ప్రథమేన చ ॥
ఆద్యం మధ్యం తథాన్త్యంచ స్వరూపేణాభిపీడితమ్ ॥

సుగుణ : ఏక పదమందు, సంయోగములో చతుర్థవర్ణమునకు ద్విత్వము వచ్చినచో, ఆ అధికముగ వచ్చిన (యమ) వర్ణము ఆ వర్గ తృతీయ వర్ణముగ మారును. అట్లే అధికముగ వచ్చిన ద్వితీయ వర్ణము ఆ వర్గ ప్రథమాక్షరముగ మారును. (ప్రథమైః ద్వితీయా, తృతీయైశ్చతుర్థాః శు.య. ప్రా 4-110)

ప్రథమ, తృతీయాక్షరములు మారవు.

ఉదాహరణలు : సమ్యక్స్రవన్తి - సమ్యక్క్స్రవన్తి (శు.య. 13-38)

విఖ్యాయ - విఖ్ఖ్యాయ - విక్ఖ్యాయ (శు.య. 11-20)

అగ్నిః - అగ్గ్నిః (శు.య. 3-9)

అజిఘ్రః - అజిఘ్ఘ్రః - అజి గ్ఘ్రః (శు.య. 8-42)

110. ప్రథమాశ్చ తృతీయాః స్యుః పరే ఘోషవతి స్థితే ।
పఞ్చమా పఞ్చమే పారే ద్వితీయాః శషసేషుచ ॥

సుగుణ : పూర్వపదాన్తమందలి వర్గ ప్రథమాక్షరముకంటె ఘోషవర్ణము పరమందున్నచో, ఆ ప్రథమాక్షరము తృతీయ వర్ణముగ మారును.

అట్లే పంచామాక్షరము పరమందున్నచో ఆ ప్రథమాక్షరము ఆ వర్గ పంచమాక్షరముగ మారును.

ఆ ప్రథమాక్షరముకన్న శషస - వర్ణములు పరమగుచో ఆ ప్రథమాక్షరము ద్వితీయాక్షరముగ మారును.

ఉదాహరణలు :

యత్+గ్రామే - యద్ గ్రామే (ప్రథమ తృతీయగ మారెను)

ఉత్+ఏనమ్ - ఉదేనమ్ (ప్రథమ తృతీయగ మారెను)

అనుష్టుప్ + శారదీ - అనుష్టుఫ్శారదీ (ప్రథమ ద్వితీయగ మారెను)

వాక్ + మయః - వాఙ్మయః (ప్రథమ సవర్గీయ పంచమంగ మారెను)

(మాధ్యన్దినశాఖయందు శషసలు పరమందున్నచో పూర్వమందున్న ప్రథమాక్షరము అట్లే ఉండును. ద్వితీయ వర్ణముగ మారదు. కాని ద్విరుక్తమగును. (జిత్ ప్రథమమ్ శు.య. ప్రా 4-121)

॥అథాధ్యేతృధర్మాః

అవతారిక : ఇకనిపుడు విద్యార్థి ధర్మములను ప్రవర్తనానియమములను చెప్పుచున్నారు.

111. ఉపాంశు త్వరితం చైవ యోఽధీతే విత్రసన్నివ ।
అపరూప సహస్రాణాం సన్దేహే[1] స ప్రవర్తతే ॥

సుగుణ : విద్యార్థి లోగొంతుకతో (పైకి వినిపించకుండ) చదువుకొనరాదు. స్ఫుటముగా, స్పష్టముగ వినబడునట్లు పైకి చదువవలెను. అట్లే ఎవరో వెంటతరముతున్నట్లు భయపడినట్లు అతి త్వరితముగ చదువరాదు. అట్లు చదువుటయందు అనేక దోషములుండును. వర్ణోచ్చారణ స్పష్టముగ నుండదు. మరియు వినువారికి అనేక సందేహములు కలుగును. కాగ పాఠకుడు ఎల్లపుడు ప్రశాంతముగా సుస్పష్టముగా బోధపడునట్లు చదువవలెను. అట్లే వక్తయును సంభాషించవలెను.

1. సన్దేహేషు ప్రవర్తతే - అని పాఠాన్తరము

112. పఞ్చ విద్యాం న గృహ్ణన్తి చణ్డాస్తబ్ధాశ్చ యే నరాః ।
అలసా రోగిణశ్చైవ యేషాం చ విస్మృతం మనః ॥

సుగుణ : విద్యాభ్యాసమున కనర్హులగువారిని చెప్పుచున్నారు. 1. తీవ్రస్వభావము (కోపము) కలవాడు, 2. మందబుద్ధిగలవాడు (స్తబ్ధుడు), 3. అలసుడు (ఉత్సాహము లేనివాడు, బద్ధకస్థుడు), 4. నిత్యమనారోగ్యముతో బాధపడువాడు, 5. జ్ఞాపకశక్తిలేనివాడు - ఈ ఐదుగురు విద్యనభ్యసించుట కనర్హులు. అనగ వీరికి బోధించిన విద్య ఫలదాయకముకాదు, శక్తి, కాలము వృథాయగునని భావము.

113. అహేరివ గణాద్భీతః సమ్మానాన్నరకాదివ ।
రాక్షసీభ్య ఇవ స్త్రీభ్యః స విద్యామధిగచ్ఛతి ॥

సుగుణ : ఇపుడు ఎట్టి వ్యక్తి ఉత్తమము ఉన్నతమగు విద్య పొందగలుగునో చెప్పుచున్నారు.

1. పాము నుండి దూరముగా తొలగిపోవునట్లు స్నేహబృందము నుండి దూరముగా ఉండువాడు.

2. నరకమును ఎన్నడూ కోరుకొననట్లు, సన్మానములను వాంఛించక, విద్యయందేకాగ్ర దృష్టితో (శ్రద్ధతో) ఉండువాడు.

3. స్త్రీలను చూచి, ఆడరాక్షసులను చూచినట్లు వారిని తప్పించుకొని దూరముగ నుండువాడు -

ఇట్టి వ్యక్తి విద్యకు అర్హుడు. ఇట్టి వానికి ఉత్తమ విద్య స్వాధీనమగును. ఇట్టి వానికి బోధించిన విద్య సార్థకమగును.

114. న భోజన విలమ్బీ స్యాన్న చ నారీ నిబన్ధనః ।
సుదూరమపి విద్యార్థం వ్రజేద్గరుడ హంసవత్ ॥

సుగుణ : విద్యార్థి బోజనమును త్వరగ ముగించవలెను. ఎక్కువకాలము (ఆలస్యముగ) తినుచు కాలవ్యయము చేయరాదు. అట్లే స్త్రీల ఆకర్షణలకు లోబడరాదు.

గ్రద్ధలు, హంసలు ఆహారమునకై సుదూరము పోవునట్లు విద్యార్థి విద్యకొరకు ఎంత దూరమునకైనను వెళ్ళవలెను.

115. సుఖార్థీచేత్ త్యజేద్విద్యాం విద్యార్థీచేత్ త్యజేత్సుఖమ్ ।
సుఖినస్తు కుతో విద్యా విద్యార్థినః కుతస్సుఖమ్ ॥

సుగుణ : బాల్యము నుండియె (విద్యాభ్యాస కాలమున) సుఖముల నపేక్షించువాడు విద్యను వదులుకొనవలెను. అట్లే విద్యను కోరువాడు సర్వసుఖములను వదలవలెను.

సుఖమును కోరువానికి విద్యలేదు. విద్యను కోరువానికి సుఖము లేదు.

అనగ విద్యాభ్యాసకాలమున, సర్వసుఖములను త్యజించి జ్ఞాన సముపార్జన మొక్కటియే ఏకైక లక్ష్యముగ, విద్యార్థి శ్రమించవలెనని భావము.

116. గుణితా శతశో విద్యా సహస్రావర్తితా పునః ।
అగమిష్యతి జిహ్వాగ్రే స్థలాన్నిమ్నమివోదకమ్ ॥

సుగుణ : వందసార్లు పఠనము చేసి, వేయిమారులు సాధన చేయబడిన విద్య, ఎత్తు ప్రదేశము నుండి నీరు క్రిందకు ప్రవహించునట్లు, వక్త (విద్యార్థి) జిహ్వాగ్రము నుండి ఎల్లపుడు ప్రవహించును.

అనగ విషయమును ముందుగ అర్థము చేసికొనవలెను. తర్వాత దానిని చింతన చేయవలెను. తర్వాత దానిని పదే పదే మననము చేయుచుండవలెను. అట్టి విద్యార్థికి విద్య స్వాధీనమై యుండును.

117. శతేన గుణితా యాతి సహస్రేణ చ తిష్ఠతి ।
శతానాం చ సహస్రేణ ప్రేత్య చేహ చ తిష్ఠతి ॥

సుగుణ : వందమార్లు విషయమును సాధనచేయగ అది సిద్ధించును. కాని వేయి మారులు సాధనచేసినచో అది బుద్ధియందు స్థిరపడును. కాని వేయినూరుల మార్లు (అనేక పర్యాయములు) సాధన చేయబడిన విద్య జన్మాంతరమున కూడ వాసనా రూపమున సంక్రమించును.

118. జలమభ్యాసయోగేన శైలానాం కురుతే క్షయమ్ ।
కర్కశానాం మృదుస్పర్శం కిమభ్యాసాన్న సాధ్యతే ॥

సుగుణ : అతి కఠినములై ఎత్తుపల్లములతో బాధాకరముగనుండు గండశిలలను కూడ వానిపై నిత్యము ప్రవహించు జలములు, వానిని (ఆ రాళ్ళను) మృదువగునట్లు ఛేదించుచున్నవి కదా. ఆహా అభ్యాసముచే సాధింపబడనిది ఏదియు లేదు. నిత్యసాధన సర్వార్థదాయకము.

119. యథా పిపీలికాభిశ్చ క్రియతే పాంసు సఞ్చయమ్ ।
న చాత్ర బలసామర్థ్యముద్యమస్తత్ర కారణమ్ ॥

సుగుణ : చీమలు కొద్దికొద్దిగ మన్నును నిరంతరముగ తెచ్చి పెద్ద పెద్ద పుట్టలను నిర్మించుచున్నది. ఇచట పుట్ట నిర్మాణ మందు చీమల భుజశక్తి కారణం కాదు. కాని వాని నిరంతర సాధనయె కారణము.

అట్లే విద్యార్థికి తీక్ష్ణగ్రహణ ధారణ శక్తులు లేకున్నను, నిరంతర సాధనతో, బుద్ధి పదునుతేరి, ధారుణగ్రహణ శక్తులు సిద్ధించునని భావము.

120. అఞ్జనస్య క్షయం దృష్ట్వా వల్మీకస్యతు సంచయమ్ ।
అబన్ధ్యం దివసం కుర్యాద్ దానాఽధ్యయన కర్మసు ॥

సుగుణ : రోజురోజుకు కొంచెం కొంచెం కాటుక కళ్ళకు పెట్టుకున్నను, కొద్ది రోజులలో ఆ కాటుక భరిణె ఖాళీ యగుచున్నది. అట్లే చీమలు కొద్దికొద్దిగా మన్నును నిరంతరము తీసుకొని పెద్ద పెద్ద పుట్టలను చేయుచున్నవి. ఈ నిత్య సత్యములను గుర్తించి, మానవుడు ప్రతిదినము, అహర్నిశలయందు, కొద్దికొద్దిగనైనను విద్యనభ్యసించుచు, ఎంతో కొంత దానమును చేయుచున్నచో, అది కొన్నాళ్లలో మహాజ్ఞానరాశిగను, పుణ్యరాశిగను ప్రోగుపడును.

121. హయానామివ జాత్యానామర్ధరాత్రార్ధశాయినామ్ ।
న హి విద్యార్థినాం నిద్రా చిరం నేత్రేషు తిష్ఠతి ॥

సుగుణ : జాతిగుర్రములు రాత్రియంతయు నిద్దురపోవు. అవి సగం రాత్రివరకె నిద్రించును. అట్లే ఉత్తమ విద్యార్థియు రాత్రికాలమంతయు (సూర్యోదయము వరకు) నిద్రించరాదు. అతనికి రాత్రియంతయు నిద్రరాదు. తెల్లవారు ఝాముననే లేచి తాను చదువుకొనవలెనను తొందరలో నాతడుండును.

122. అన్నవ్యఞ్జనయోర్భాగౌ తృతీయముదకస్య చ ।
వాయోస్సఞ్చరణార్థాయ చతుర్థముపకల్పయేత్ ॥

<u>సుగుణ</u> : ఉత్తమ విద్యార్థి భోజనము చేయునపుడు, తన ఉదరమందు సగభాగమును మాత్రమే అన్నము, కూరలు మొదలగు వానితో నింపవలెను. మిగిలిన సగభాగములో సగమును జలములతో నింపవలెను. మిగిలిన నాల్గవ వంతు భాగమును వాయువు సంచరించుటకు గాను ఖాళీగా ఉంచవలెను.

123. యథా ఖనన్ ఖనిత్రేణ నరో వార్యధిగచ్ఛతి ।
తథా గురుగతాం విద్యాం శుశ్రూషురధిగచ్ఛతి ॥

<u>సుగుణ</u> : భూమియందలి జలములను గునపముతో త్రవ్వి పొందుచున్నట్లు, విద్యార్థి శుశ్రూషయనెడి గునపముతో గురువునందున్న విద్యను క్రమముగా పొందును. అనగ శుశ్రూషయొక్కటియె, విద్యను పొందుటకు మార్గము.

124. శుశ్రూషా రహితా విద్యా అపి మేధాగుణైర్యుతా ।
వన్ధ్యేవ యువతీ తస్య న విద్యా ఫలినీ భవేత్ ॥

<u>సుగుణ</u> : బిడ్డలు లేని స్త్రీ యొక్క యవ్వన సౌందర్యములు నిష్ఫలమైనట్లు, విద్యార్థి ఎంతటి మేధావియైనను, స్వయముగా చదివి నేర్చుకొనగల్గినను, శుశ్రూష చేసి గురుముఖతః సంపాదించని ఆ విద్య ఫలదాయకము కాదు.

125. గురుశుశ్రూషయా విద్యా పుష్కలేన ధనేన వా ।
అథవా విద్యయా విద్యా చతుర్థం నోపలభ్యతే ॥

<u>సుగుణ</u> : 'గురువును సేవించుట వలన'ను లేదా 'పుష్కలముగ ధనమును ఇచ్చుట ద్వారాను' లేదా తన విద్యను అవతలి వానికిచ్చి అతని వద్దనున్న విద్యను గ్రహించుట' యును ఈ మూడు మాత్రమే విద్యను పొందుమార్గములు. ఇవికాక, ఇతరమగు నాల్గవ పద్ధతి ఏదియును లేదు.

126. బహ్వీః జిహ్వా యథా గృహ్ణాత్యహ్నౌ వహ్నిస్తథైవ ।
బ్రహ్మరూపం విజానీయాత్ గురుమేవాత్మనః సదా ॥

<u>సుగుణ</u> : అగ్ని తన బహుజ్వాలలతో సమస్తమును గ్రహించునట్లు, గురువు తన జ్ఞానాగ్నితో సర్వమును గ్రహించగలడు. కనుక శిష్యుడు ఎల్లవేళలా తన గురువును బ్రహ్మస్వరూపముగనె తెలిసి సేవించవలెను.

127. యత్కించిద్వాఙ్మయంలోకే సర్వమత్ర ప్రతిష్ఠితమ్ ।
కరోతి తత్ప్రదానం యత్తస్మాద్బ్రహ్మమయో గురుః ॥

సుగుణ : సమస్త వాఙ్మయమందు ఏవిజ్ఞానము నిక్షిప్తమై యున్నదో అదియంతయు గురువునందు ప్రతిష్ఠితమై యున్నది. అట్టి బ్రహ్మ (వేద) జ్ఞానమునందించు గురువు సాక్షాత్తుగ బ్రహ్మయే యగును.

128. విధినాప్యవిధిజ్ఞానమవిధానాన్న లభ్యతే ।
అవిధానపరో నిత్యం ప్రాయశ్చిత్తీయతే తత: ॥

సుగుణ : ఎంతటి అదృష్టవంతుడైనను, శాస్త్రోక్తమార్గముననే సర్వమును సాధించుకొనవలెను. పొందవలెను. అట్లుకాక, ఇష్టము వచ్చినట్లు అశాస్త్రీయమార్గము ననురించువారు ఎల్లపుడు ప్రాయశ్చిత్తము చేసుకొనవలసియుండును.

ప్రస్తుతమున విద్యార్థి గురుముఖత:, శుశ్రూషచేసి, విద్యను పొందనిచో అతను అన్యథానేర్చిన విద్యయందు అనేక సందేహములతో, మాటిమాటికి తప్పులు దిద్దుకొనును.

కనుక విద్యనెల్లపుడు గురుముఖత: నేర్వవలెను.

129. యుక్తి యుక్తం వచో గ్రాహ్యం న గ్రాహ్యం గురుగౌరవాత్ ।
సర్వశాస్త్రరహస్యం తద్ యాజ్ఞవల్క్యేన భాషితమ్ ॥

సుగుణ : యుక్తి యుక్తములగు వాక్కులను మాత్రమే గురువు నుంచి గ్రహించవలెను. గురువు యందలి గౌరవ భావముతో యుక్తి రహితము, సత్యదూరము - ధర్మబాహ్యములగు ఉపదేశములను శిష్యుడు అంగీకరించి గ్రహించరాదు.

సర్వశాస్త్ర రహస్యమగు ఈ విషయము యాజ్ఞవల్క్యమహర్షిచే చెప్పబడినది.

అంగిరస బార్హస్పత్య భారద్వాజ, త్ర్యార్షేయ ప్రవరాన్విత, భారద్వాజ సగోత్రడును, కృష్ణ యజుర్వేద తైత్తిరీయ శాఖాధ్యాయియు, అపస్తంబ సూత్రుడును, వేదులోప నామక కృష్ణావధాని పౌత్రుడును కామేశ్వరీ కామేశ్వరుల పుత్రుడును, శాస్త్ర చూడామణి బిరుదాంచితుడును, ఆంధ్ర విశ్వవిద్యాలయ సంస్కృత విభాగ విశ్రాంతాధిపతియు వేదాచార్యుడనగు సుబ్రహ్మణ్యముచే యాజ్ఞవల్క్యశిక్షకు చేయబడిన సుగుణ నామకాంధ్ర వివరణమున ఉత్తరార్థము సమాప్తము.

గ్రంథము సర్వము సమాప్తము.

★★★

పదము	శ్లోక సంఖ్య	వివరణము
1. అతిలీఢా	2-55	షకారముగ మారిన విసర్గ (ఊష్మ)
2. అనుదాత్తము	1-1	వైదికస్వరములలో ఒకటి "నీచైరనుదాత్తః"
3. అణువు	1-11	సూర్యరశ్మిలోని దూళికణిక స్పందించు కాలము
4. అభినిహితము	1-79	పదాన్తములగు ఉదాత్తములగు ఏకారము ఓకారముకంటేనున్న అనుదాత్త అకారము పూర్వ రూప సంధికాగ ఏర్పడు స్వరము
5. అయఃపిణ్డము	2-103	ద్విరుక్తమగు హల్సముదాయము
6. అవగ్రహ	1-13	సమానపదమును పదపాఠమున విభజించి చూపుట, ఉచ్చారణ 1/2 మాత్ర కాలము వ్యవధానము
7. అహీణము	2-90	ఋకారమును పరమందుకల్గిన రఙ్గ వర్ణము
8. ఆమ్రేడితము	2-97	ఒక అక్షరమునుగాని, పదమునుగాని ద్విరుక్తము చేయగ, అందు మొదటిది.
9. ఉచ్చమ్	1-2	ఉదాత్తము ఉచ్చైరుదాత్తః ॥
10. ఉదాత్తము	1-1	వైదికస్వరములో ఒకటి. ఉచ్చైరుదాత్తః ॥
10.ఎ. ఉదాత్తమయము	1-87	ఏకశ్రుతి-ప్రచయము.
11. ఉపచారము	2-98	సంధిలో కలగు వర్ణవృద్ధి లేక లోపము
12. ఉపధానికా	2-84	పదాన్త మకారము అనునాసికగా మారగా ఏర్పడు రంగ వర్ణము
13. ఉపధానినః	2-85	పదాన్తమందలి 'మ' కార, 'న'కారములను అను నాసికగ మార్చు ఉత్తరపదాదియందలి యరలవ శషసహ (8) అక్షరములు.
14. ఊర్ణపిణ్డము	2-103	యమ, అన్తస్థవర్ణములకంటే భిన్నమగు ఇతర హల్లుల పరస్పర సంయోగముచే ఏర్పడు వర్ణసముదాయము.

1 - ఒకటవ భాగములోని శ్లోక సంఖ్య

2 - రెండవ భాగములోని శ్లోక సంఖ్య

15. ఊష్మ	1-71	విసర్గ.
16. ఋషభము	1-7	సామవేదస్వరములలో ఒకటి.
17. ఏకస్వరము	1-59	ప్రచయము, తానము, ఏకస్వరము, ఏకశ్రుతి, స్వరితము తర్వాతనున్న అనుదాత్తము పేర్లు.
18. కరిణీ	2-14	రేఫ హకార సంయోగమున వచ్చు స్వరభక్తి.
19. కుర్విణీ	2-14	లకారహకార సంయోగమున వచ్చు స్వరభక్తి.
20. కేలి	2-54	ఓభావమును పొందిన విసర్గ (ఊష్మ).
21. క్షైప్రము	1-80	జాత్యాది సప్తస్వరితములలో ఒకటి.
22. గాన్ధారము	1-7	సామవేదస్వరములలో ఒకటి.
23. గాయత్రము	1-5	గాయత్రీ ఛందస్సు.
24. ఘాత	2-90	అకారమును పరమందుగల్గిన రఙ్గవర్ణము.
25. జాత్యము	1-78	జాత్యాది సప్తస్వరితములలో నొకటి.
26. జ్వాలాపిణ్డము	2-105	వర్గపంచమాక్షరములతో ఇతర హల్లు సంయుక్తముకాగ ఏర్పడు వర్ణ సముదాయము
27. తాథాభావ్యము	1-85	జాత్యాదిసప్తస్వరితములలో నిదియొకటి.
28. తానము	1-59	ఏకస్వరము, ప్రచయము, పర్యాయపదములు.
29. తారా	1-71	పదాన్త ఉదాత్తముకంటే ఉన్న విసర్గ.
30. తైరోవిరామము	1-83	సప్తవిధస్వరితములలో ఇది ఒకటి.
31. తైరోవ్యంజనము	1-82	సప్తవిధ స్వరితములలో ఇది ఒకటి.
32. దారుపిణ్డము	2-103	అన్తస్థవర్ణములతో ఇతర హల్లుల సంయోగంచే ఏర్పడు వర్ణసముదాయము.
33. దీర్ఘము	1-16	ద్విమాత్రాకాలికోచ్చారణగల్గిన అచ్చు.
34. దృతవృత్తి	1-49	మిక్కిలి వేగముగ పలుకుట
35. ధైవతము	1-7	సామవేద స్వరములలో ఒకటి.
36. నిర్ఘాత	2-90	ఇకారమును పరమందు గల్గిన రఙ్గవర్ణము.
37. నిషాదము	1-7	సామవేదస్వరములలో ఇది ఒకటి
38. నిహితము	1-88	ఉదాత్తము కంటె పరమందున్న అనుదాత్తము స్వరితముగ మారి, మరల అనుదాత్తముగ మారిన అనుదాత్తము.

39. నీచము	1-3	అనుదాత్తము
40. పంచమమ్	1-7	సామవేదస్వరములలో ఇది ఒకటి
41. ప్రచయము	1-59, 89,90	ఏకస్వరము (ఏకశ్రుతి) ప్రచయము పర్యాయములు
42. ప్రచితా	1-71	పదాన్త స్వరితము కంటె పరమగు విసర్గ (ఊష్మ),
43. ప్రణవము	1-17	ఓంకారము. ఇది ప్లుతము
44. ప్రశ్లిష్టము	1-81	సప్తవిధ స్వరితములలో ఇది ఒకటి
45. ప్రహీణము	2-90	ఓకారమును పరమందుగల్గిన రఙ్గవర్ణము.
46. పాకవతీ	2-11	రెండు హ్రస్వములు మధ్యనున్న వివృత్తి
47. పాదవృత్తము	1-84	సప్తవిధ స్వరితములలో ఇది ఒకటి
48. ప్రాదేశము	1-52	కుడిచేతి మధ్యవేలు అగ్రభాగమునుండిచాచిన బొటనవ్రేలి అగ్రబాగమువరకు గల ప్రదేశము.
49. పితృతీర్థము	1-53	కుడిచేతి చూపుడు వ్రేలుకు క్రిందుగ, దగ్గరగ ఉన్న ప్రదేశము.
50. పిపీలికా	2-11	రెండు దీర్ఘములు నడుమనుండు వివృత్తి.
51. పుష్పిణీ	2-56	ఉపధ్మానీయముగ మారిన ఊష్మ (ః)
52. ప్లుతము	1-16	త్రిమాత్రికాకాలోచ్చారణము.
53. బలకా	1-71	పదాన్తాఽనుదాత్తము కంటె పరమగు ఊష్మ (ః)
54. మధ్యమా	1-7	సామవేదస్వరములలో ఒకటి.
55. మనుష్యతీర్థము	1-53	కుడిచేతి చిటికెనవేలు క్రింద దగ్గరగా ఉన్నభాగం
56. మాత్రా (కాలము)	1-10	చతురాణవపరిమిత కాలము.
57. మృత్పిండము	2-105	అనునాసికావర్ణముతో నంయుక్తమగు వర్ణసముదాయము.
58. రఙ్గవర్ణము	2-87,102	పదాన్తమందలి మకార, నకారములు లోపించి పూర్వస్వరమునకు అనునాసికత్వం అనుస్వారత్వము కలుగగ ఏర్పడు అక్షరము.
59. లీఢా	2-55	శకారముగ మారిన ఊష్మ (ః)
60. వజ్ర పిణ్డము	2-105	జిహ్వామూలీయముతో హల్వర్ణ సంయోగమున ఏర్పడు వర్ణసముదాయము.

61. వజ్రీ	2-90	ఉకారమును పరమందుగల్గిన రఙ్గవర్ణము.
62. వత్సానుసృజితా	2-12	హ్రస్వ- దీర్ఘముల మధ్యనుండు వివృత్తి.
63. వత్సానుసారిణీ	2-12	దీర్ఘ-హ్రస్వముల మధ్యనుండు వివృత్తి.
64. వ్యఞ్జనము	1-16	అర్ధమాత్రాకాలోచ్చారణగల్గిన వర్ణము. (కకారాది హకారపర్యన్త వర్ణరాశి)
65. వాయుపిణ్డము	2-105	ఉపధ్మానీయముతో హల్సంయోగమున ఏర్పడు వర్ణసముదాయము.
66. వ్యాహృతయః	1-22	భూః భువః స్వః అనునవి.
67. వికటా	2-55	జిహ్వామూలీయముగ మారిన ఊష్మ (:)
68. వికటాననా	2-54	వివృత్తి (లోపము) నొందిన ఊష్మ (:)
69. విద్యుత్	2-55	సకారముగమారిన ఊష్మ (:).
70. వివృత్తి	1-15,75,	రెండు పదముల మధ్య నుండెడి అక్షరము ఊష్మ (:) లోపించగ, అచట అచ్సంధి కవకాశ మున్నను, చేయబడని స్థితి
71. విస్వరము	2-33	హ్రస్వదీర్ఘప్లుతములకన్న భిన్నమగు ఉచ్చారణము.
72. శరా	2-55	రేఫగమారిన విసర్గ (ఊష్మ)
73. షడ్జమము	1-7	సామవేదస్వరములలో ఒకటి
74. స్వరభక్తి	2-17	రేఫ/లకారములతో ఊష్మవర్ణము (శషసహ) సంయుక్తమగునపుడు, ఆరెండింటి మధ్య అస్పష్టమగు అచ్చు (అకార) ధ్వని వినిపించును. అట్టిస్వరమును స్వరభక్తి యందురు.
75. స్వరితము	1-1	ఉదాత్తానుదాత్తముల సమాహారము.
76. సావిత్రి	1-22	గాయత్రి మంత్రము
77. స్వారము	1-89	స్వరితము
78. హరితా	2-14	లకారశకారముల సంయోగమున వినిపించు స్వరభక్తి
79. హరిణీ	2-14	రేఫ శకారముల నంయోగమున వినిపించు స్వరభక్తి

80. హస్తహీనః	1-39	వేదస్వరములను కుడిచేతితోకాని, వ్రేళ్ళతో కాని ప్రదర్శించుటకు అసమర్థుడు.
81. హ్రస్వము	1-16	ఏకమాత్రాకాలోచ్చారణ గల్గిన వర్ణము
82. హంసపదా	2-15	రేఫ షకార సంయోగమున వినిపించు స్వరభక్తి.

స్వరములు - విశేషములు

అ. వేదములందలి ప్రధాన స్వరములు మూడు (శ్లో॥ 1-1)

1. ఉదాత్తము 2. అనుదాత్తము 3. స్వరితము

ఆ. గాంధర్వ వేదమందలి స్వరములు ఏడు. (శ్లో॥ 1-7)

1.	నిషాదము	ఏనుగు ఘీంకారమును పోలియుండును.
2.	గాంధారము	ఆవు అంభారావమును పోలియుండును.
3.	ఋషభము	మేక అరుపును పోలియుండును.
4.	ధైవతము	గుఱ్ఱపు సంకిలింపును పోలియుండును.
5.	షడ్జము	మయూర క్రేంకార ధ్వనిని పోలియుండును.
6.	మధ్యమము	క్రౌంచపక్షి అరుపును పోలియుండును.
7.	పంచమము	కోకిలకూజతమును పోలియుండును.

ఇందులో 1,2, ఉదాత్తజములు 3,4 అనుదాత్తజములు. 5,6,7 స్వరితజములు

ఇ. జాత్యాది స్వరిత విశేషములు ఎనిమిది (శ్లో॥ 1-76 నుంచి 85)

1.	జాత్యస్వరితము	పూర్వార్థము	.శ్లోకము 78 చూడుము.
2.	అభినిహితము	పూర్వార్థము	శ్లోకము 79 చూడుము.
3.	క్షైప్రము	పూర్వార్థము	శ్లోకము 80 చూడుము.
4.	ప్రశ్లిష్టము	పూర్వార్థము	శ్లోకము 81 చూడుము.
5.	తైరోవ్యఞ్జనము	పూర్వార్థము	శ్లోకము 82 చూడుము.
6.	తైరోవిరామము	పూర్వార్థము	శ్లోకము 83 చూడుము.
7.	పాదవృత్తము	పూర్వార్థము	శ్లోకము 84 చూడుము.
8.	తాథాభావ్యము	పూర్వార్థము	శ్లోకము 85 చూడుము.

తాథాభావ్యస్వరితమును మాధ్యన్దిన శాఖీయులు అంగీకరించరు.

ప్రకీర్ణ విషయములు

ఎ. విసర్గ (ఊష్మ) విశేషములు

1. తారా పదాన్తమందున్న ఉదాత్తము కంటే పరమగు విసర్గ.

2. ఖలకా పదాన్తమందున్న అనుదాత్తము కంటే పరమగు విసర్గ.

3. ప్రచితా పదాన్తమందున్న స్వరితము కంటే పరమగు విసర్గ. (శ్లో. 1-71, 72)

పదపాఠమందలి విసర్గ సంహితలో ఎనిమిది విధములగు మార్పులు చెందును. వానికి ప్రత్యేకమగు పేర్లు కలవు. అవి ఏవనగా (శ్లో॥ 2-54, 55, 56).

1. కేలి — ఓ భావమును పొందిన ఊష్మ (:).
2. వికటూనవా — వివృత్తి నొందిన (లోపించిన) ఊష్మ (:).
3. లీఢా — శకారముగ మారిన ఊష్మ (:).
4. అతిలీఢా — షత్వము నొందిన ఊష్మ (:).
5. విద్యుత్ — సత్వము నొందిన ఊష్మ (:).
6. వికటా — జిహ్వామూలీయత్వము నొందిన ఊష్మ (:).
7. శరా — రేఫత్వము నొందిన ఊష్మ (:).
8. వుష్పిణీ — ఉపధ్మానీయతనొందిన ఊష్మ (:).
9. సులభా — ఎట్టి మార్పు చెందని ఊష్మ (:).

బి- రఙ్గ వర్ణము- ఐదు విధములు (శ్లో॥ 2-90)

రఙ్గ వర్ణము తన కంటే పరమందున్న స్వరము (అచ్చు) నాధారముగ వేరు వేరు పేర్లతో పిలువబడును. అవి ఏవియనిన

1. ఘాత — అకారమును పరమందుగల రఙ్గవర్ణము.
2. నిర్ఘాత — ఇకారమును పరమందుగల రఙ్గవర్ణము.
3. వజ్రి — ఉకారమును పరమందుగల్గిన రఙ్గవర్ణము.
4. అహిణ — ఋకారమును పరమందుగల్గిన రఙ్గవర్ణము.
5. ప్రహిణ — ఓకారమును పరమందుగల్గిన రఙ్గవర్ణము.

సి- వివృత్తి (శ్లో 2-10, 11, 12)

రెండు పదములలోని పదాన్త, పదాదియందలి వర్ణములలో ఒకటి లోపించగ మిగిలిన అక్షరములకు అచట సంధి జరుగకుండుటను సాధారణముగ వివృత్తి అని

అందురు. ఇది నాలుగు విధములు. అవి ఏమనగా

1. పిపీలికా	రెండు దీర్ఘముల మధ్యనుండు వివృత్తి
2. పాకవతీ	రెండుహ్రస్వముల మధ్యనుండు వివృత్తి
3. వత్సానుసారిణీ	దీర్ఘ-హ్రస్వముల మధ్యనుండు వివృత్తి
4. వత్సానుసృజితా	హ్రస్వ-దీర్ఘముల మధ్యనుండు వివృత్తి

డి - స్వరభక్తి (శ్లో 2-13, 14)

రేఫ / లకారముతో ఊష్మవర్ణము (శ ష స హ) సంయోగము చెందగ, ఉచ్చారణలో ఆ రెండింటి మధ్య అర్ధమాత్రాకాలికమగు అకారధ్వని వచ్చును. దానినె స్వరభక్తి అని అందురు. అది ఐదు విధములు. అవి ఏవియనిన

1. కరిణీ	రేఫ హకార సంయోగమున వినవచ్చు స్వరభక్తి
2. కుర్విణీ	లకారహకార సంయోగమున వినవచ్చు స్వరభక్తి
3. హరిణీ	రేఫశకార సంయోగమున వినవచ్చు స్వరభక్తి
4. హరితా	లకార శకార సంయోగమున వినవచ్చు స్వరభక్తి
5. హంసపదా	రేఫ షకార సంయోగమున వినవచ్చు స్వరభక్తి

ఇ-హల్సంయుక్తసముదాయములు - (శ్లో 2-103, 104, 105)

రెండు లేక ఎక్కువ హల్లులు సంయుక్తముకాగ, ఆ సముదాయమునకు "పిణ్డ"మని పేరు. అట్టివి సప్తవిధములు. అవి ఏవి యనిన

1. అయఃపిణ్డము	ఒకే హల్లు ద్విరుక్తముకాగ ఏర్పడు సముదాయము (2-103)
2. దారుపిణ్డము	అన్తస్థవర్ణములతో ఇతర హల్లులు సంయుక్తము కాగా ఏర్పడు సముదాయము (2-103)
3. ఊర్ణ పిణ్డము	యమ, అన్తస్థవర్ణములతో కాక, ఇతర హల్లులు (తమలో తాము పరస్పరము) సంయుక్తము కాగ ఏర్పడు సముదాయము (2-103)
4. జ్వాలాపిణ్డము	వర్గపఞ్చమాక్షరముతో ఇతర హల్లులు సంయుక్తము కాగ ఏర్పడు వర్ణసముదాయము. (2-105)
5. మృత్పిండము	అనునాసిక వర్ణముతో హల్వర్ణము సంయుక్తముకాగ ఏర్పడు వర్ణసముదాయము. (2-105)

6. వాయుపిణ్డము	ఉపధ్మానీయముతో హల్సంయోగమున ఏర్పడు వర్ణ సముదాయము (2-105)
7. వజ్రపిణ్డము	జిహ్వామూలీయముతో హల్సంయోగమున ఏర్పడు వర్ణ సముదాయము. (2-105)

స్వరములు

స్వరములు	దేవత	ఋషి	గోత్రము	జాతి	రంగు	ఛందస్సు
1. ఉదాత్తము	అగ్ని	భరద్వాజ	భారద్వాజ	బ్రాహ్మణ	తెలుపు	గాయత్రి
2. అనుదాత్తము	చంద్రుడు	గౌతముడు	గౌతమ	క్షత్రియ	ఎరుపు	త్రిష్టుప్
3. స్వరితము	సవిత	గార్గ్య	గార్గ్య	వైశ్య	నలుపు	జగతి

పదములు

పదము	దేవత	ఋషి	గోత్రము	వర్ణము
నామలు	వాయువు	భార్గవుడు	భార్గవస	శుక్ల
అఖ్యాతలు	సోముడు	భరద్వాజుడు	భారద్వాజస	రక్త
ఉపసర్గలు	అగ్ని	వసిష్ఠుడు	వసిష్ఠస	కపిల
నిపాతలు	వరుణుడు	కశ్యపుడు	కాశ్యపస	కృష్ణ

హల్వర్ణాదికము

కంఠ్యములు	అకారాదివర్ణములు	అగ్నిదేవతాకములు
జిహ్వామూలీయములు	కకారాదివర్ణములు	నిరృతిదేవతాకములు
తాలవ్యములు	చకారాదివర్ణములు	సోమదేవతాకములు
మూర్ధన్యములు	టకారాది వర్ణములు	వాయుదేవతాకములు
దన్త్యములు	తకారాది వర్ణములు	రుద్రదేవతాకములు
ఓష్ఠ్యములు	పకారాది వర్ణములు	అశ్వినీదేవతాకములు
మిగిలిన వర్ణములు	అన్తస్థ, ఊష్మ, యమ అనస్వార, అనునాసిక రఙ్గాది వర్ణములు	విశ్వేదేవతాకములు

శ్లోకానుక్రమణికా (అకారాది)

(1 - పూర్వార్ధము, 2 - ఉత్తరార్ధము)

-శుభమ్-

శాస్త్ర చూడామణి

ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యం గారి

వైదిక గ్రంథ రచనలు

ముద్రితములు:

1. సమామ్నాయము - నిరుక్త శాస్త్ర పరిచయము
2. శిక్షా ప్రాతిశాఖ్య సాహిత్యము
3. తైత్తిరీయ ప్రాతిశాఖ్య - సంస్కృతాంధ్రవ్యాఖ్యానములు.
4. శుక్ల యజుర్వేద కాత్యాయన ప్రాతిశాఖ్య - ఆంధ్రవ్యాఖ్యానము
5. అష్టకలహరి - సంకలనము
6. మహాసౌరము - తెనుగులో పదపాఠము, వాక్యాన్వయము, ప్రతి పదార్థ తాత్పర్య విశేషములతో.
7. దత్తాత్రేయ యోగశాస్త్రము - ఆంధ్ర. వివరణము
8. అథర్వవేదంలోని ఆణిముత్యాలు - ఆంధ్ర వివరణము
9. అఖ్యాతార్థ విచార : ఆంగ్లభాషలో పరిశోధన వ్యాసము (Thesis)
10. ఆదిత్యహృదయం - శ్రీ కృష్ణుడు అర్జుననికి ఉపదేశించినది.

అముద్రితములు:

1. ఋక్ ప్రాతిశాఖ్య - ఆంధ్ర వ్యాఖ్యానము
2. నిరుక్తము - లలితనామ కాంధ్రవాఖ్యా (3 అధ్యాయములు)
3. చరణవ్యూహము - ఆంధ్రవ్యాఖ్యా వివరణములు
4. మాండూకీ శిక్షా - ఆంధ్ర వ్యాఖ్యా (అథర్వవేదీయము)
5. కాళిదాస కృత రాక్షస కావ్యము - ప్రతి పదార్థ తాత్పర్య వివరణములు
6. నారయరాజీయమ్ - చారిత్రక సంస్కృత నాటకము
7. మకుట సూక్తమాలిక (మకుట సంప్రదాయము - వైదిక వారసత్త్వము)

వర్తమాన వ్యాసంగము:

1. శౌనకీయ చతురధ్యాయి - ఆంధ్ర వ్యాఖ్యానము (అథర్వ ప్రతిశాఖ్య)
2. A Critical ediition of "राघवीय व्यारव्या - पाणिनीय शिक्षा"

Address :

Dr. V. SUBRAHMANYAM

Professor and Head of the Dept. of Sanskrit (A.U.) (Retd.)

30-13-14, Madhava Street, Dabagardens,

Visakhapatnam - 530 020. Ph. : (0891) 2746499